మహిళ
గత వారం రోజుల్లో ఎన్నో మార్పులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 282 పేజీలు: 10+4 వెల: 8.00

ట్రంప్ హత్యకు ఐఆర్జీసీ కుట్ర! 5లో

నీట్ విద్యార్థినిపై టీచర్ల లైంగిక దాడి


చాగంటి కోటేశ్వరరావు


పట్టాభిరామ్


జివి రెడ్డి


తేజస్వి

## వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

**59 మందికి అందిన నామినేటెడ్ పదవులు**

**రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి, మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహ్మద్ షరీఫ్, నాటక అకాడెమీ చైర్మన్‌గా మళ్లీ గుమ్మడి గోపాలకృష్ణ, కాపు కార్పొరేషన్‌కు కొత్తపల్లి, వైశ్య కార్పొరేషన్‌కు పారేపల్లి**

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల రెండో జాబితా విడుదల చేసింది ప్రభుత్వం. మిత్ర పక్షాలైన జనసేన, బిజెపి నేతలతో కసరత్తు చేసిన అనంతరం సిఎం చంద్రబాబు ఆయా నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశారు. శనివారం సిఎం నామినేటెడ్ పోస్టుల లిస్టును విడుదల చేసారు. ఈ జాబితాలో 59మంది నేతలకు పదవులు దక్కాయి. నామినేటెడ్ పదవుల జాబితాలో బీసీలకు అగ్రతాంబూలం అందింది. అలాగే పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభించింది. గత ఎన్నికలలో సీట్లను త్యాగం చేసిన వారికీ ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది. టీడీపీ నుంచి పట్టాభి , ఉండవల్లి శ్రీదేవి, జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సుబ్బారాయుడు లకు కార్పొరేషన్ చైర్మన్ పదవులువరించాయి. దూండీ రాకేష్ ఆర్యవైశ్య కార్పొరేషన్‌గా నియమితులయ్యారు. అలాగే బీజేపీ నుంచి మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను కేటాయించింది. గండి బాబ్జి, గొట్టిముక్కల రఘురామరాజు, ఆనం వెంకట >>6

## ఇక సీ-ప్లేన్‌తో పర్యాటకం పరుగు

**విజయవాడ పున్నమిఘాట్ వద్ద సీ-ప్లేన్ ప్రారంభం సందర్భంగా సిఎం చంద్రబాబు**

**ఎపి బ్రాండ్‌కు పునర్వైభవం తెస్తాం**

**కొత్త ఆవిష్కరణలతోనే సంపద సృష్టి**

**యువత స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి: సిఎం**


శనివారం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి సీ-ప్లేన్‌లో ప్రయాణించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. తద్వారా పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పథకాల సుస్థిర అమలుకు వీలవుతుందన్నారు.. సీప్లేన్‌సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టేవరకు నిద్ర >>2


విజయవాడలో ఇలా బయల్దేరి..


శ్రీశైలంలో అలా దిగి..

## శ్రీశైలం అభివృద్ధికి మంత్రుల కమిటీ

**టిటిడి తరహాలో దేవస్థానం మెరుగుకు చర్యలు**

**నంద్యాల,నవంబర్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీశైలంను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు స్పష్టం చేసారు. శనివారంనాడు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పున్నమీ ఘాట్ నుంచి సి-ప్లేన్‌ను నూతనంగా ప్రారంభించి అక్కడి నుండి ముఖ్యమంత్రి, కేంద్ర విమానయనామంత్రి రామ్మోహన్ నాయుడుతో కలసి శ్రీశైలంకు రెండు గంటలకు చేరు కున్నారు. శ్రీశైలం పాతళంగంగ వద్ద బోటింగ్ పాయింటు వద్ద సి-ప్లేన్ విజవంతంగా ల్యాండు కావడం జరిగింది. శ్రీశైలం పాతళగంగలో సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం >>2

## ఇక 'వాట్సాప్ గవర్నెన్స్'

**ప్రజల సమగ్ర డేటా అనుసంధానం ద్వారా మెరుగైన సేవలు**

**అర్హులకే పథకాలు అందేలా ఆర్టీజిఎస్**

**పుట్టిన ప్రతిబిడ్డకు ఆధార్ ఇచ్చే ప్రక్రియ మొదలవ్వాలి: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ)పై సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లో జరుగుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయని, 128 విభాగాధిపతుల వద్ద 178 డాటా ఫీల్డుల నుంచి 500 టిబిల డాటా లభ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా సిఎం మాటాడుతూ ఆర్టీజీ అనేది ప్రభుత్వానికి రియల్ టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలని అన్నారు.

అన్ని విభాగాల్లోని డాటాను ఒక వేదికపైకి తీసుకొచ్చి అనుసంధానంచేసి, ప్రభుత్వపథకాలు, కార్యక్రమాలను డాటాద్వారా విశ్లేషించాల న్నారు. ఆర్టీజీఎస్ అనేది ప్రభుత్వానికి ఒక సదుపాయ సాధనంగా, అన్ని వేళలా సహాయకారిగా పనిచేయాలని సూచించారు. పౌరులు ఇప్పటికి కూడా తమకు కావాల్సిన ప్రాథమికమైన ధృవీకరణ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, నివాసం, ఆదాయం, విద్యార్హత లాంటి ధృవీకరణ పత్రాల కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఈ విధానం మారాలన్నారు. ఆ దిశగా పని చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షల మంది పౌరులకు సంబంధించి డాటా లేదని అధికారులు వివరించారు. ఈ డాటాను సత్వరం సేకరించి అనుసంధానించే చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్రంలోని అన్ని గృహాలను జిపిఎస్ ద్వారా అనుసంధానం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ఈ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు సిఎంకు ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వివరించారు. దీనికి సంబంధించిన పనులు వేగవంతంగా చేస్తున్నామని వివరించారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. డిజిటల్ సంతకం ఉన్న ధృవీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరంలేదనే నియమనిబంధనలు న్నప్పటికీ అధికారుల్లో చాలామందికి అవగాహన లేకపోవడంతో విద్యార్థులను, ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని అధికారులు సిఎం దృష్టికి తీసుకొచ్చారు.

రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ తప్పని సరిచేసేలా చూడాలని, దానికి అనుగుణంగా ఉన్న సదుపా యాలపై కసరత్తు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆధార్ లేకుండా ఉండకూడదని చెప్పారు. ఈ సమీక్షలో ఆర్టీజీ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు ఆర్టీజీఎస్ ద్వారా చేపడుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనుల ప్రగతి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## దుర్మార్గులను వదలొద్దు

**పోలీసులకు సూచించిన హోంమంత్రి అనిత**

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** నేర నియంత్రణపై అత్యంత బాధ్యయుతంగా పోలీసు వ్యవహరించాల్సి ఉందని ఏపీ హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. నమోదు చేసిన ప్రతి కేసు సాక్ష్యాధారాలు ఉండాలన్నారు. న్యాయ స్థానాల్లో ఆయా కేసులకు సంబంధించి చోటు చేసుకున్న అంశాలపై స్పష్టతతో వివరించే దిశలో కేసులు నమోదు ఉండాలన్నారు పోలీసు ప్రధాన కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళలు, చిన్నారుల భద్రత, గంజాయి నిర్మూలన, సోషల్ మీడియాలో అశ్లీల, అసభ్య పోస్టుల నియంత్రణపై డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ఇంటెలిజెన్స్ ఎడిజి లడ్డా, యాంటి నార్కోటిక్ చీఫ్ ఆకే రవికృష్ణ, లా అండ్ ఆర్డర్ ఐజీ శ్రీకాంత్, సిఐడి ఎడిజి >>2

## అక్రమ గ్రానైట్ తవ్వకాలపై కఠిన చర్యలు

**- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్**



**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ అనుమతులు లేకుండా అడ్డదిడ్డంగా గ్రావెల్ తవ్వకాలు జరిపితే తీవ్ర పరిణామాలుంటాయని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పంచాయతీరాజ్ ఆస్తులకు భంగం కలిగించినా, ఇబ్బందులు పెట్టినా సహించేది లేదని స్పష్టం చేసారు. ఎస్.జగన్నాథపురం గ్రామంలో అనుమతులకు విరుద్ధంగా సాగిన రెడ్ గ్రావెల్ తవ్వకాలపై విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు ఇవ్వడంతో అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడ్డాయి. బెకెమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థ 20.95 ఎకరాల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా 6 లక్షల క్యూబిక్ మీటర్ల రెడ్ గ్రావెల్ తవ్వకం సాగించినట్లు గుర్తించారు. ఇటీవల పవన్ కల్యాణ్ దీపం 2 పథకం ప్రారంభం కోసం ఐ.ఎస్.జగన్నాథపురంలో పర్యటించారు. అక్కడి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొండ సమీపంలో ఎర్ర కంకర తవ్వారు. భారీగా తవ్వకాలు సాగించినట్లు చూస్తుంటేనే కనిపించే పరిస్థితి ఉండటంతో ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ తవ్వకాలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి విచారణ నివేదిక చేరింది. ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలోని సర్వే నెంబర్ 425 లో 6.18 ఎకరాల్లో 74,875 క్యూబిక్ మీటర్లు తవ్వకొనేందుకు అనుమతి తీసుకొని ఎలాంటి తవ్వకాలు చేయలేదు. అదే సర్వే నెంబర్‌లో మరోచోట 1.48 ఎకరాల్లో 36,107 క్యూబిక్ మీటర్లకు అనుమతి తీసుకొని 33,637 క్యూబిక్ మీటర్లు తవ్వుకున్నారు. అదే సర్వే నెంబర్‌లో మరో చోట ఎలాంటి అనుమతులు లేకుండా 20.95 ఎకరాల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా 6,15,683 క్యూబిక్ మీటర్ల రెడ్ గ్రావెల్ తవ్వకం సాగించినట్లు తాజా విచారణలో గుర్తించారు. అనుమతిఉన్నచోట తవ్వకుండా మరోచోట తవ్వడం నిబంధనలకు విరుద్ధం. అలా తవ్విన రెడ్ గ్రావెల్‌ను అనుమతి ఉన్న ప్రదేశాల >>2

## అమరావతిలో 500 పడకలతో ఇఎస్ఐ ఆసుపత్రి

**విజయవాడ నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిరాజధాని అమరావతిలో 500 పడకల ఇఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రితోపాటు 150 పడకల సూపర్ స్పెషాలిటీ పడకలతో వైద్య కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అనుమతి తెలిపింది. ఉమ్మడి ఎపిలో ఏర్పాటు చేసిన ఇఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి విభజన అనంతరం తెలంగాణకు వెళ్లిపోయింది. ఆ తర్వాత రాష్ట్రంలో ఆ స్థాయి ఆసుపత్రిలేదు. దీంతో అమరావతిలో ఏర్పాటు చేయాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. హైదరాబాద్‌లో నిర్మించినట్లే అమరావతిలోనూ ఏర్పాటు చేయనున్నారు. ఆసుపత్రి వైద్య కళాశాల ఏర్పాటుకు సంబంధించి వివరణాత్మ నివేదికను సమర్పించేందుకు ఇఎస్ఐ కార్పొరేషన్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వ ఇఎస్ఐ కార్పొరేషన్‌కు సమర్పించనుంది. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం వైద్య కళాశాల ఏర్పాటుకు 25 ఎకరాలు ఇఎస్ఐసి నిబంధనల ప్రకారం 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 10 ఎకరాలు ఉండాలి. ఈ మేరకు భూములు కేటాయించనున్నారు. ఆసుపత్రి నిర్మాణం నిర్వహణను ఇఎస్ఐ కార్పొరేషన్‌కే అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వ్యయం చేయాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ రాష్ట్రమే నిర్వహించాలనుకుంటే ఒప్పందం వ్యయంలో 1/8 వంతు భరించాల్సి ఉంటుంది. అమరావతిని కలుపుతూ ఇప్పటికే జాతీయ రహదారులు రైలు మార్గాలు వస్తున్నాయి. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు హోటళ్లు, విద్యా సంస్థలు పరిశ్రమలు వస్తాయి. ఆయా సంస్థల్లో ఉపాధి పొందే చిరుద్యోగులు ఇఎస్ఐ పరిధిలోకి వస్తారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1455987 మంది ఇఎస్ఐ ఉద్యోగులు ఉంటే విజయవాడ, గుంటూరు నగరాల పరిధిలో 4 లక్షలకు పైగా ఉన్నారు. వీరి సంఖ్య ఇంకా పెరగనుంది.

వీరిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర స్థాయి ఆసుపత్రిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారు. గతంలో రాష్ట్రానికి మంజూరై ప్రారంభానికి నోచుకోని ఆసుపత్రులను వేగంగా పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఆ మేరకు చర్యలు చేపట్టింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో నిర్మించనున్న 30 పడకల ఆసు పత్రి పనులకు ఇటీవలే శంకుస్థాపన జరిగింది. గుంటూరు తిరుపతిలోని శ్రీసిటీలో 100 పడకల ఆసుపత్రులను మంజూరు చేసినా పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమిని ఇఎస్ఐ కార్పొరేషన్‌కు అప్పగించారు. పెనుకొండ కర్నూలుల్లో 30 పడకల చొప్పున ఆసుపత్రులను మంజూరు చేయగా రాష్ట్రం భూమి కేటాయించింది. కర్నూలులో భూమి కేటాయించి కార్పొరేషన్‌కు అప్పగించారు.

## తిరుమలకు వస్తున్న సిబిఐ టీమ్



**కల్తీ నెయ్యి ఉదంతంపై ఇక జోరుగా దర్యాప్తు**

**తిరుమలలోనే ఉండి విచారణ జరుపనున్న అధికారులు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సిబిఐ నేతృత్వంలోని "సిట్"బృందం ఏర్పాటైంది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీ రాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ నియమితులయ్యారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో దాదాపు నెలరోజుల తరువాత సిబిఐ నేతృత్వంలోని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం పూర్తిస్థాయిలో శనివారం ఏర్పాటైంది.

ఈ బృందంలోని అధికారులు రెండు రోజుల్లో తిరుమలకు చేరుకోనున్నారనేది సమాచారం. వారం రోజులపాటు ఈ బృందంలోని ప్రత్యేక అధికారులు తిరుమల,తిరుపతిలోనే ఉండి విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూల తయారీ, విక్రయాల వరకు చేపడతారనేది తెలుస్తోంది. రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వం, హయాంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు మొత్తం కలసి దేవుని లడ్డూప్రసాదాల తయారీకి నాణ్యతలేని పలురకాల కల్తీనెయ్యి వినియోగించారనే ప్రధాన ఆరోపణలు నెలన్నరరోజుల క్రిందట సంచలనం రేకెత్తించిన విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులతో బాటు టిటిడి అధికారులు, ఉద్యోగులను ఆశ్చర్యానికి గురిచేసింది.

కల్తీనెయ్యి వాడారనే దుమారం తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. రాష్ట్రంలోని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమిప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేవుని లడ్డూ కల్తీనెయ్యి దుమారంపై సంచలన ప్రకటన చేశారు. దీంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూలను అపవిత్రం చేశారని, కల్తీ నెయ్యిలో జంతువులకొవ్వు, పంది కొవ్వు, ఇతరత్రా ఆహారపదార్థాల నూనెలతో కలిపారనేది ప్రధాన ఆరోపణ. తదనంతరం టిటిడిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన టిటిడి ఇఒ శ్యామలరావు ఈ ఘటనపై సమగ్ర విచారణ, కల్తీనెయ్యి తనిఖీలు చేయించారు. గుజరాత్‌లోని ల్యాబ్‌లో జరిపిన పరిశీలనలో కల్తీనెయ్యి వాడారనేది నిర్ధారణకు వచ్చారు. ఈ నివేదికల ఆధారంగా >>2

**కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిజం** 5లో

## వర్రా రవీంద్రారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు

**పులివెందుల, నవంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ సోషియల్ మీడియా కన్వీనరుగా పనిచేసిన వర్రా రవీంద్రారెడ్డిపై పులివెందుల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. గత ప్రభుత్వంలో సోషియల్ మీడియాలో ప్రముఖ రాజకీయ నాయకులపైన, ప్రతిపక్ష పార్టీ ముఖ్య కార్యకర్తలపైన వర్రా రవీంద్రారెడ్డి అసభ్యకర పోస్టింగులు చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో రవీంద్రపై పలు కేసుల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం పులివెందుల అర్బన్ స్టేషన్‌లో సింహాద్రిపురం మండలం సింహాద్రిపురానికి చెందిన పుల్లప్పగారి గంగన్న కుమారుడు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవీంద్రారెడ్డిపై సిఐ జీవన్ గంగనాథ్‌బాబు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

సోషియల్ మీడియాలో హరిని మాదిగలు అంటూ కులాన్ని దూషిస్తూ పోస్టింగులు పెట్టారని, తద్వారా హరికి అవమానం జరిగినట్లు, కావున పోస్టింగులు పెట్టిన సంబంధిత రవీంద్రారెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా అసభ్యకరంగా దూషిస్తూ చేసిన పోస్టింగులపై మరికొన్ని ఫిర్యాదులు కూడా అందినట్లు, వాటిపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై డీఎస్పీ మురళినాయక్‌ను వివరణ కోరగా ఇంకా కేసు నమోదు విషయం నా దృష్టికి రాలేదని, త్వరలో విచారించి వివరాలు తెలియజేస్తానన్నారు.




శనివారం విజయవాడ పున్నమిఘాట్‌లో సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# పర్యాటకం పరుగు

>> పోకుండా పనిచేస్తామని పునరుద్ఘాటించారు. వీలైనంత తొందరగా అనుకున్న ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో సీప్లేన్ లాంచ్‌ను సిఎం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడారు.

**కేంద్రం సహకారంతో స్వయంకృషితో రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతాం:**

ఆంధ్రప్రదేశ్ అంటే నిన్నటి వరకు అవహేళనగా చూసేవారు. ఎక్కడచూసినా గుంతలే ఉంటాయి.. పట్టణాల్లో ఎక్కడచూసినా చెత్తే.. అంటూ హేళనచేసే పరిస్థితి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లి చక్కదిద్ది ఏపిని మళ్లీ నెం.1గా నిలిపే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలోని యువతకు, మేధావులకు తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 93 శాతం స్ట్రైకింగ్ రేటుతో గెలిపించారు. రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు అందరికీ ధన్యవాదాలు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది. కేంద్రం సహకారంతో, స్వయం కృషితో పనిచేసి రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాల్సిన అవసరముందని సిఎం పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీగారు కూడా సీప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. సీప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది సీప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీప్లేన్లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నా. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. మనకు ఏడు పోర్టులున్నాయి. ఇంకా అయిదారు పోర్టులు వస్తాయి. మనకు ఏడు విమానాశ్రయాలున్నాయి. ఇంకా అయిదారు వస్తాయి. సీప్లేన్ సహాయంతో ఎక్కడ కావాలంటే అక్కడ దిగొచ్చు. సముద్రంలో దిగొచ్చు.

**సీప్లేన్ ఓ కొత్త ప్రయోగం:**

సీప్లేన్ ఓ కొత్త ప్రయోగమని.. చాలా సంతోషమని.. ఇలాంటి ప్రయోగాలు దేశంలో, ప్రపంచంలో ఎక్కడ జరిగినా మొదట అమరావతిలోనే జరగాలి.. మొట్టమొదట మనమే దాన్ని ప్రారంభించాలనేది మా అభిమతం. భవిష్యత్తులో ఇలాంటి వినూత్న కార్యక్రమాలెన్నో చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, కష్టాలను అధిగమించి లక్ష్య సాధనకు పనిచేస్తామంటూ ముఖ్యమంత్రి తెలిపారు.భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడలో సీప్లేన్ లాంచింగ్ కార్యక్రమంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశైలం పాతాళ గంగలో సీ ప్లేన్ డెమోలాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎపిఏడీసీఎల్ సంస్థ పార్ట్నర్‌గా ఉన్నారు. శనివారం విజయ వాడ పున్నమిఘాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు సీ ప్లేన్ ప్రారంభించి కేంద్ర విమానయాన శాఖ మంత్రిరామ్మోహన్ నాయుడుతో కలిసి అందులో ప్రయాణించి శ్రీశైలానికి విచ్చేశారు. శ్రీశైలం పాతాళగంగలో సురక్షితంగా సీ ప్లేన్ ల్యాండ్ అయ్యింది. రాష్ట్ర మంత్రులు ఎన్ఎండీ ఫరూక్ , టీజీ జనార్దన్ రెడ్డి , కందుల దుర్గేష్ ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితా రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి ఘనంగా అత్మీయ స్వాగతం పలికారు.

# అభివృద్ధికి మంత్రుల కమిటీ

>> నిర్వహించడం జరిగింది.అనంతరం పాతళగంగ నుండి ఏపి టూరిజం తీగమార్గంన పైకి రావడం జరిగింది.అక్కడి నుండి శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనంనుకు రోడ్డు మార్గం కాన్వయ్‌లో వెళ్లడం జరిగింది.దర్శనానంతరం పర్యటకశాఖ తీగమార్గం వద్దకు చేరుకోని అక్కడ విలేఖర్లతో మాట్లడటం జరిగింది.ఇక్కడ ఈ రోజు అతిముఖ్యమైన కార్యక్రమం ప్రారంబించడం జరిగిందన్నారు. నల్లమల్ల కొండల్లో భ్రమరాంబదేవి,మల్లికార్జునస్వామి స్వయంబుగా కొలువైఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం,విశ్వాసం అన్నారు.శ్రీశైలక్షేత్రం ఓ దివ్యక్షేత్రం ఇక్కడ పర్యాటక రంగంను కూడా ప్రమోట్ చేయాడాని అనుకూలంగా ఉందని చెప్పారు.తుమ్మలబైలు టైగర్ సఫారిగా తయారు చేసుకోవాడానికి అవకాశం ఉందని అన్నారు. దేశంలోనే శ్రీశైలం డ్యాం ఒక పెద్ద డ్యాం పర్యటకులు ఎక్కువగా వస్తారు అన్నారు.ఒక ప్రక్క శ్రీశైలం రోఫ్‌వే దినిని నేనే ప్రారంబించాను.ఇప్పుడు నేనే చూసాను ఒక అద్భుతమైన అనుభూతి నాకు కూడ కలిగిందన్నారు.సి-ప్లేన్ ఎక్కిన తరువాత విజయవాడ నుండి శ్రీశైలంకు 40నిమిషాల్లో ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఈ రోజు నేను ప్రయాణం చేయడం ఓ క్రొత్త అనుభూతి అన్నారు.తిరుమల ఒక పవిత్రమైన దివ్యక్షేత్రం,శ్రీశైలం ఇంకోక పవిత్రమైన దివ్యక్షేత్రం ఇలాంటి వాతవరణం ఎక్కడ దొరకదని అన్నారు.2017వ సంవత్సరంలో ప్రసాదం స్కిం క్రింద 47 కోట్లును తీసుకురావడం జరిగిందని అప్పట్లోనే దినిని ఒక స్పిర్చువల్ సెంటర్‌గా,ఒక టూరిజం సెంటర్‌గా చేయాలని ముందుకుపోవడం జరిగిందని వివరించారు. శ్రీశైలం అబివృద్ధికి మంత్రులతో కమీటి ఏమ్మెల్యేల సలహాలు తీసుకోని అటవి,దేవదాయశాఖ,కలేక్టర్లు అందరు కూర్చోని దీనికి ఒక మాస్టర్‌ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని పేర్కన్నారు.దీనిని అబివృద్ది చేయాల్సిన అవసరం ఉంది త్వరలోనే నివేదికలు సమర్పిస్తారని అ నివేదికల అధారంగా చేసుకోని సుండిపెంటను కూడా నివాసయేగ్యంగా తయారుచేస్తు తిరుమల-తిరుపతి దేవస్థానం మాదిరిగా చేయలని అలోచన చేయడం జరుగుతుందన్నారు.

# దుర్మార్గులను వదలొద్దు

>> రవిశంకర్ సహా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎస్పీలతో సమావేశమైన హోంమంత్రి అనిత ఆడబిడ్డలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు(క్రైమ్ ఎగినేస్ట్ విమెన్) నేరాలకు సంబంధించి చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇటువంటి కేసుల్లో నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలన్నారు. వారిపై తగిన ఆధారాలు, నేరాలకు సంబంధించిన సమగ్ర నివేదికతో కేసు నమోదు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అడ్డదిడ్డంగా పోస్టులు పెట్టడం,వాటిని ఇతరులకు పంపించడం,వారు మరొకరకి పంపించడం నేరమనే విషయం ప్రతి ఒక్కరి తెలియాలన్నారు.బాధ్యతాయుతమైన వారిపైన పోస్టింగ్ ఫిర్యాదు చేయడానికి అవకాశం లేని రీతిలో పోస్టింగ్‌లు పెడుతున్నారనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. అతి చిన్న పిల్లలపై లైంగిక అత్యాచారాల అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. నేరస్తుల పట్ల వివక్ష చూపకండన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగానే గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగాయి. ఐదు నెలల్లో ఏదో జరిగిపోయిందంటూ అభాండాలు వేస్తున్నారు. అమరావతి మహిళా రైతుల గురించి నీచంగా మాట్లాడారు. దుర్గమ్మ గుడికివెళ్లకుండా ఎలా అడ్డుకున్నారో చూశాం.

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయా లంటే చేయండి మేం ఎదుర్కొంటాం. బాద్యతగా సమాధానం ఇస్తాం. అంతే కాని అసభ్యంగా పోస్టులు పెట్టేవారిని క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడమేంటి? మేమేదో వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నామంటూ మాట్లాడుతున్నారు. ఇలాంటి పిచ్చి పనులు చేసేవారికి బెయిల్ ఇప్పించేందుకు జగన్ వార్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏమిటో జగన్‌కు తెలుసా? సోషల్ మీడియా ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వైకాపా కార్యకర్తలను హెచ్చరిస్తున్నామన్నారు,నేరస్తులను మాత్రం వదిలిపెట్టడానికి వీలు లేదన్నారు.అదృశ్య కేసులలో గాలింపు చర్యలపై వేగం పెంచి ఎటువంటి అఘాయిత్యం జరగముందే పట్టుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు.ఇకపై చిన్నారులు, మహిళలకు సంబంధించిన సున్నితమైన కేసులలో ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ మూలాలున్న ప్రతి కేసుపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలని హోంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రత్యేక పోలీస్ చట్టాలను ప్రయోగించి ఇకపై సోషల్ మీడియాలో ఉన్మాదుల్లా వ్యవహరించే వారికి సందేశమిచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, హోంమంత్రిని ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో న్యాయం చేయాలని కోరే బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరిష్కరించాలన్నారు. అన్ని జిల్లాలలో సిసి కెమెరాలకు సంబంధించి డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా అన్ని ప్రాంతాలను సిసి కెమెరాల పరిధిలోకి తేవడానికి చర్యలు చేపట్టాలన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో వ్యవహరించనున్నట్లు డిజిపి ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై అఘా యిత్యాలు, అదృశ్యమైన కేసుల ఛేదన దిశగా మరింత శ్రద్ధ పెడతామన్నారు.




జమ్ములో ఇటీవలి ఉగ్రహింసకు నిరసనగా శనివారం గళమెత్తిన విద్యార్థులు

# భూముల మార్కెట్ విలువ పెంపునకు ప్రభుత్వ కసరత్తు

## గరిష్ట పెంపు 20 శాతం

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు మరో పిడుగు లాంటి వార్త ఇప్పటికే కరెంటు ఛార్జీలతో ఎడాపెడా బాదేస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కారు ఇప్పుడు మరో భారీ బాదుడుకు కొరఢా ఝులిపించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువను పెంచేందుకు రంగం సిద్ధం చేసింది. తద్వారా ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపేందుకు చకచక ఏర్పాట్లు చేస్తోంది. సాధారణ రివిజన్‌లో భాగంగా 20శాతమే పెరుగుదల ఉంటుందని చెప్తున్నా అది ఇంకా ఎక్కువ పెరిగే అవకాశం ఉంది. భూముల క్లాసిఫికేషన్‌ల ప్రకారం కాకుండా వాటిని మార్చి అందులో రెండు విలువలను జోడించడం ద్వారా దొడ్డి దారిన ఆదాయాన్ని పెంచుకునేందుకు కొత్త ఎత్తుగడ వేశారు. ఇందుకోసం లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకొస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో భూములను పలు రకాలుగా వర్గీకరించారు. వ్యవసాయ భూమి అయితే మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమి, ఇళ్ల స్థలాలు, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భూమి, ఇలా పలు రకాలుగా విభజించారు. డిసెంబర్ 1నుంచి కొత్త మార్కెట్ విలువలు అమలు కానున్నట్లు తెలిసింది. భూముల మార్కెట్ విలువ పెంపునకు అంతరంగం సిద్ధమైంది. ఏ ప్రాంతంలో ఎంత మేర పెంచాలనే దానిపై క్షేత్ర పరిశీలనతో పాటు సమీక్ష కూడా పూర్తయింది. ప్రభుత్వానికి తగినంత ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రజలపై పెద్దగా భారం పడకుండా ఈసారి విలువల పెంపు ఉండనున్నట్లు సమాచారం. అయినప్పటికి భాగా పెంచే ఆలోచనలో ఉన్నట్లు ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గత వైకాపా పాలకులు ఇష్టారాజ్యంగా భూముల విలువలు పెంచేశారు. ఎక్కడా నిబంధనలు పాటించలేదు. దీంతో క్రయవిక్రయదారులపై పెనుభారం పడింది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పెంపును గరిష్టంగా 20 శాతానికి పరిమితం చేసినట్లు సమాచారం. సాధారణంగా ఏటా ఆగష్టు 1 నుంచి పట్టణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి గ్రామాల్లో భూముల మార్కెట్ విలువ పెంచుతారు. ఈ ఏడాది ఆరంభంలో ఎన్నికల హడావుడి, కొత్త ప్రభుత్వ ఏర్పడ్డాక వర్షాలు, ఇతర ఆటంకాలు వల్ల ఇప్పటి వరకు ఈ ప్రక్రియ పట్టాలెక్కలేదు. పునర్విభజన తరువాత జిల్లా కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మార్కెట్ విలువలను వైకాపా పాలకులు భారీగా పెంచేశారు. ఇలాంటి ప్రాంతాల్లో మళ్లీ విలువ పెంచితే రిజిస్ట్రేషన్లు గణనీయంగా పడిపోతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కఠిన చర్యలు

>> నుంచి తవ్వినట్లు నమోదు చేసినట్లు గుర్తించారు. ఈ తప్పిదాలపై బెకెమ్ ఇన్ఫ్రా సంస్థకు నోటీసులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఇందుకు బాధ్యులైన రెవెన్యూ, గనుల శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్లు తెలియచేశారు. ఐ.ఎస్. జగన్నాథపురం తవ్వకాలు సాగించిన ప్రదేశంలో భారీగా పచ్చదనం దెబ్బ తిన్నట్లు, జీవ వైవిధ్యానికి విఘాతం వాటిల్లిన విషయం ఉప ముఖ్యమంత్రి దృష్టికి వచ్చింది. ఈ అంశంపైనా అటవీ శాఖ అధికారులను విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## THE GOVERNMENT OF BODOLAND
### Results of 09/11/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 451378
2nd Prize Rs.7000/- 38373
3rd Prize Rs.3500/-
02050 15373 16527 25380 37270
57096 59682 64297 66491 84694
4th Prize Rs.200/-
0411 0421 2045 2930 4208
5391 6647 8111 8464 8865
5th Prize Rs.100/-
0270 2364 2695 3099 4638
7211 8227 8529 8544 9921
6th Prize Rs.50/-
0140 2029 3209 5549 7290 8937
0391 2039 3474 5642 7336 8952
0426 2110 3740 5711 7454 9007
0774 2130 3742 5730 7497 9078
0787 2134 3812 5767 7517 9149
0815 2151 3857 6061 7604 9180
0892 2273 4010 6123 7638 9311
0945 2361 4138 6385 7841 9363
1131 2504 4518 6665 8079 9520
1151 2512 4758 6767 8121 9730
1338 2758 4937 6809 8163 9866
1538 2874 5256 6825 8195 9892
1606 2961 5304 6863 8310 9897
1652 2970 5324 7041 8694 9955
1804 3059 5382 7158 8729 9982
1847 3075 5385 7208 8802
1982 3178 5420 7229 8831

**SINGAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 062236
2nd Prize Rs.7000/- 50703
3rd Prize Rs.3500/-
06006 21338 40240 42248 48059
57089 64386 73257 79378 99983
4th Prize Rs.200/-
2251 2255 4719 4799 5115
5179 6312 6317 7360 7387
5th Prize Rs.100/-
0196 2031 4499 4606 5310
6994 7584 8807 9062 9508
6th Prize Rs.50/-
0094 1400 3085 4858 6675 8956
0126 1606 3440 4887 6783 8960
0256 1730 3929 5063 6822 9067
0304 1756 4150 5202 6902 9130
0534 1853 4347 5223 6910 9159
0556 2032 4367 5413 6920 9295
0661 2305 4417 5486 6976 9315
0666 2516 4445 5501 7169 9363
0722 2523 4465 5526 7171 9496
0727 2552 4510 5638 7206 9569
0821 2658 4524 5828 7560 9660
0995 2664 4559 6009 7566 9727
1185 2675 4626 6048 7649 9738
1252 2680 4690 6255 8089 9848
1312 2698 4704 6300 8115 9857
1345 2747 4746 6365 8363
1388 3051 4753 6412 8591

**DEAR SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 584627
2nd Prize Rs.7000/- 43845
3rd Prize Rs.3500/-
15426 55786 57870 62443 70024
81871 87071 90497 92621 95599
4th Prize Rs.200/-
0695 1160 2112 2469 2485
4077 4993 5666 7556 9424
5th Prize Rs.100/-
2463 2535 4186 4890 5144
6759 7217 7250 7508 8292
6th Prize Rs.50/-
0061 1420 3684 5217 6921 7938
0234 1493 3756 5328 6947 8104
0347 1522 3914 5435 7056 8504
0383 1628 3926 5530 7124 8506
0551 1755 3942 5759 7187 8538
0590 1802 4231 5902 7387 8760
0737 1811 4239 5920 7405 9001
0839 1820 4260 6023 7481 9039
0856 2238 4512 6033 7497 9304
0992 2383 4598 6196 7718 9406
1148 2423 4617 6318 7776 9513
1196 2972 4670 6442 7778 9545
1237 3140 4769 6545 7784 9588
1244 3183 4844 6683 7803 9937
1262 3450 4911 6755 7820 9948
1297 3531 5062 6765 7848
1365 3653 5096 6803 7857

**THANGAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 293949
2nd Prize Rs.7000/- 85467
3rd Prize Rs.3500/-
01962 03063 06156 28900 29396
37078 49937 54899 71006 98115
4th Prize Rs.200/-
0674 1252 1267 2100 5186
5779 7261 7589 9001 9816
5th Prize Rs.100/-
0127 1393 1703 2973 3111
3359 6672 6818 8573 9979
6th Prize Rs.50/-
0271 2139 3582 5259 7411 8703
0312 2381 3755 5327 7507 8827
0401 2406 3814 5419 7529 8828
0606 2408 3889 5433 7544 8999
0948 2492 3991 5571 7719 9138
0953 2515 4204 5606 7723 9175
1211 2531 4232 5724 7752 9190
1218 2807 4233 5876 7793 9276
1279 2987 4407 6038 8040 9282
1301 3144 4410 6047 8105 9301
1313 3212 4529 6049 8221 9377
1403 3235 4596 6335 8364 9398
1613 3266 4609 6783 8472 9424
1782 3287 4850 7176 8511 9627
1816 3328 4966 7177 8524 9825
1971 3480 5160 7319 8540
1991 3510 5237 7382 8616

**KUIL SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 014300
2nd Prize Rs.7000/- 38027
3rd Prize Rs.3500/-
04267 09342 25383 28178 54638
63555 74008 85443 89166 99620
4th Prize Rs.200/-
1192 1339 2054 2807 3441
3881 4456 6038 6442 7746
5th Prize Rs.100/-
1833 2049 2086 5055 5087
6977 7149 7972 9288 9691
6th Prize Rs.50/-
0052 1620 3367 5175 6735 8569
0092 1739 3447 5185 6804 8624
0184 1762 3477 5474 6907 8730
0267 1780 3702 5475 7407 8859
0403 1991 3906 5508 7461 8989
0538 2058 4084 5547 7494 9056
0687 2081 4186 5565 7714 9177
0716 2151 4351 5597 7859 9213
0801 2370 4378 5632 7862 9231
0997 2561 4507 5810 7967 9413
1046 2644 4583 5990 8100 9524
1073 2672 4667 5995 8172 9559
1113 2717 4709 6093 8271 9782
1157 2837 4723 6185 8275 9982
1313 2924 4823 6529 8300 9984
1352 2979 4921 6581 8314
1572 3251 4985 6647 8400

**ROSA SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 354189
2nd Prize Rs.7000/- 72494
3rd Prize Rs.3500/-
03585 16552 29360 43203 55009
55762 57807 58862 97652 98926
4th Prize Rs.200/-
0334 1510 1874 2243 4280
4471 5072 7156 7645 9672
5th Prize Rs.100/-
0907 1491 2053 2232 2326
2576 2730 4852 8269 9591
6th Prize Rs.50/-
0033 1319 3799 5168 7031 8490
0088 1458 3844 5339 7056 8587
0131 1572 3948 5469 7107 8608
0294 1577 3950 5642 7324 8967
0327 1834 4265 5894 7339 8992
0538 1927 4383 6048 7609 9111
0603 2030 4402 6063 7612 9243
0681 2086 4473 6077 7694 9261
0715 2447 4680 6094 7809 9305
0778 2694 4703 6196 7925 9423
0985 2721 4758 6298 8066 9446
1049 3121 4851 6376 8132 9601
1053 3465 4855 6436 8213 9761
1141 3550 4887 6695 8224 9904
1172 3609 4897 6706 8361 9993
1177 3685 4906 6844 8368
1244 3715 5087 6900 8477

**ABBLE SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 133871
2nd Prize Rs.7000/- 86920
3rd Prize Rs.3500/-
00903 35348 51223 60583 63009
63163 67159 78929 93451 99374
4th Prize Rs.200/-
0354 0672 2355 2948 3830
5811 7013 7490 8805 9034
5th Prize Rs.100/-
0500 1133 1637 2377 3331
3675 3737 4753 7510 9505
6th Prize Rs.50/-
0060 1060 3148 4781 6309 7761
0069 1536 3161 4884 6418 7847
0087 1578 3349 4895 6461 8435
0119 1617 3471 4970 6514 8621
0121 1661 3743 4976 6545 8650
0318 1900 3759 5054 6609 8748
0358 2115 3812 5091 6874 8802
0462 2187 3822 5326 6935 8926
0463 2319 3911 5407 7042 9050
0541 2547 3919 5664 7118 9066
0586 2586 3961 5886 7129 9094
0618 2648 4321 5958 7193 9118
0691 2748 4369 6134 7239 9170
0805 2952 4407 6155 7418 9574
0806 3070 4423 6180 7431 9798
0918 3122 4591 6298 7561
1020 3132 4736 6302 7636

**NALLANERAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 947318
2nd Prize Rs.7000/- 02952
3rd Prize Rs.3500/-
14361 34729 41763 49937 52421
61224 67450 80754 83020 94856
4th Prize Rs.200/-
1802 1841 3098 3128 3129
5797 6927 7967 8131 9214
5th Prize Rs.100/-
0406 1690 3647 6579 7420
7599 7977 9221 9494 9736
6th Prize Rs.50/-
0191 1390 2670 5194 7208 8923
0226 1522 2762 5211 7241 9290
0228 1526 3021 5218 7343 9307
0342 1542 3060 5403 7425 9354
0350 1603 3246 5524 7671 9358
0397 1795 3249 5539 7754 9382
0446 1815 3533 5642 7907 9471
0639 2054 3645 5673 7941 9489
0645 2097 3862 5690 8127 9529
0788 2103 4006 5781 8129 9641
0835 2108 4128 5867 8450 9685
1009 2120 4407 6080 8457 9846
1213 2136 4594 6226 8480 9856
1269 2423 4867 6444 8772 9927
1291 2436 4897 6497 8824 9947
1323 2448 4904 6797 8885
1379 2528 5016 7188 8908

**KUMARAN SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 273283
2nd Prize Rs.7000/- 24632
3rd Prize Rs.3500/-
05264 11413 24064 28939 47370
56444 63231 73987 81400 84233
4th Prize Rs.200/-
0387 2095 3409 3421 3760
4811 5626 6420 7684 9424
5th Prize Rs.100/-
0031 0522 5105 5311 6342
7234 7762 8793 8874 9552
6th Prize Rs.50/-
0009 1329 3010 4866 6862 7929
0124 1379 3097 5018 6883 8204
0141 1461 3149 5101 6884 8732
0158 1486 3176 5145 6893 8753
0173 1507 3184 5258 7009 8904
0244 1513 3185 5313 7215 9070
0445 1541 3254 5435 7218 9141
0468 1664 3500 5601 7301 9384
0575 1839 3618 5711 7316 9521
0576 1946 3875 5720 7496 9580
0660 2404 3986 5831 7528 9600
0704 2480 4130 6022 7599 9753
0852 2498 4236 6047 7614 9846
0946 2615 4564 6270 7657 9905
1110 2684 4644 6292 7662 9948
1199 2695 4789 6696 7759
1232 2924 4835 6697 7839

**VISHNU SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 467120
2nd Prize Rs.7000/- 95855
3rd Prize Rs.3500/-
25095 29960 31065 39532 43414
45693 51021 61870 62646 79318
4th Prize Rs.200/-
0140 0533 2226 5097 5832
6720 7407 8335 8913 9645
5th Prize Rs.100/-
0933 1212 3140 3656 4320
5944 6323 6748 7874 9390
6th Prize Rs.50/-
0137 1721 3591 5326 6842 8179
0315 1763 3802 5344 6918 8326
0613 1821 3920 5391 7018 8611
0617 1999 3958 5519 7056 8638
0666 2015 4020 5661 7065 8819
0726 2083 4023 5669 7178 9127
0859 2139 4169 5864 7195 9302
0992 2338 4221 5991 7230 9439
1015 2370 4235 6047 7314 9558
1035 2418 4317 6286 7568 9596
1068 2480 4452 6308 7680 9626
1519 2567 4463 6342 7718 9715
1530 2656 4883 6352 7843 9765
1571 2736 4912 6389 7903 9793
1622 2927 5018 6462 7927 9829
1682 2948 5078 6588 7928
1717 3242 5313 6710 7937

**SWARNALAXMI SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 386996
2nd Prize Rs.7000/- 73824
3rd Prize Rs.3500/-
16482 26480 32323 47956 55429
62348 67732 79093 84206 99334
4th Prize Rs.200/-
0099 1453 3324 3741 3958
4743 7518 7597 7747 7901
5th Prize Rs.100/-
0860 2177 2769 2833 4840
5040 6219 8453 9492 9878
6th Prize Rs.50/-
0203 1392 2551 4768 6469 8654
0329 1412 2687 4841 6543 8692
0464 1546 2718 4936 6598 8756
0524 1649 2752 4964 6726 8969
0597 1706 2794 5003 7087 8971
0618 1712 2982 5071 7157 8977
0657 1841 2987 5126 7483 9111
0701 1886 3221 5144 7485 9170
0704 1894 3339 5232 7514 9363
0771 1921 3584 5367 7636 9553
0928 1963 3610 5456 7786 9641
0956 2038 3692 5595 8045 9642
0982 2115 3745 5695 8091 9673
1129 2195 3925 5808 8222 9869
1163 2297 3951 6230 8272 9974
1182 2380 4550 6301 8390
1370 2427 4741 6395 8585

**LION SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 863452
2nd Prize Rs.7000/- 15372
3rd Prize Rs.3500/-
19936 24757 28716 35981 44476
56890 64302 71156 86745 91362
4th Prize Rs.200/-
1181 1896 2067 2269 3674
4149 5213 6001 8358 8508
5th Prize Rs.100/-
0420 1842 5561 7608 8108
8135 8165 8444 9266 9655
6th Prize Rs.50/-
0025 1327 2755 5150 6964 9206
0081 1386 3086 5215 7044 9225
0156 1553 3252 5238 7056 9262
0159 1696 3258 5260 7209 9377
0186 1744 3535 5502 7234 9383
0305 1803 3608 5521 7484 9445
0341 1930 3831 5539 7530 9480
0478 2057 3937 5641 7617 9492
0502 2123 4195 5670 8070 9506
0568 2232 4253 5798 8078 9594
0765 2263 4331 6271 8525 9630
0896 2330 4458 6332 8572 9774
0898 2339 4487 6410 8653 9820
0913 2345 4571 6531 8768 9850
1051 2378 4796 6541 8770 9905
1070 2639 4915 6551 8844
1188 2696 4930 6951 9130

# రాష్ట్రంలో మరో 34నెలల్లో సీ- ప్లేన్ సేవలు అందుబాటులోకి

## - కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో 34నెలల్లో సీ- ప్లేన్ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలానికి సీప్లేన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీప్లేన్ ప్రారంభ సభావేదికపై నుంచి ఆయన మాట్లాడుతూ సీ ప్లేన్ కార్యక్రమం షో ఆఫ్ ప్రోగ్రామ్ లా కాకుండా అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో సీ ప్లేన్ ప్రయాణంతీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ఓ సవాల్ గా తీసుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారూ సీ ప్లేన్ ప్రయాణం వినియోగించేలా ధరలు ఉంటాయని తెలిపారు. ఇందుకనుగుణంగా నిర్వాహకలకు తగు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.ఏపీలో 4 రూట్లలో సీ ప్లేన్ ప్రయాణం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వైబులిటీ గ్యాప్ ని ఫిల్ చేసేందుకు ఉడాన్, టూరిజంశాఖలతో సమన్వయ పరుచుకుంటున్నామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా సీ ప్లేన్ ధరలు ఉంటాయని స్పష్టంచేశారు. పర్యాటక రంగం కూడా గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. సిఎం చంద్రబాబుకూడా సీ ప్లేన్ పట్ల సానుకూలంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. సీ ప్లెయిన్స్ ఆపరేటింగ్‌కి కేవలం రెండు కిలోమీటర్లు వాటర్‌ఉంటే సరిపోతుందన్నారు. ఎయిర్‌పోర్ట్స్ లేని ప్రాంతంలో సీ ప్లేన్స్ బాగా ఉపయోగపడతాయన్నారు.

# ఒంగోలు రిమ్స్ వద్ద ఉద్రిక్తత

## నాల్గో తరగతి విద్యార్థినిపై ఉపాధ్యాయుడు లైంగిక దాడి

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒంగోలు రిమ్స్ వద్ద శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. లైంగిక దాడికి గురైన మైనర్ బాలికను పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య, వరికూటి అశోక్‌బాబులు రిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో వారిని రిమ్స్ ఆసుపత్రిలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ఆదిమూలపు సురేష్, వెంకయ్య, అశోక్‌బాబు అక్కడే నేలపై బైటాయించి కొద్ది సేపు నిరసన తెలిపారు. అనంతరం బాలిక తల్లిదండ్రులతో మాట్లాడేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. టంగుటూరు మండలం కారుమంచిలో నాల్గో తరగతి విద్యార్థినీపై స్కూల్ ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఇటీవల చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అనంతరం మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ విలేకర్లతో మాట్లాడుతూ టంగుటూరు మండలం కారుమంచి మైనర్ బాలికపై లైంగిక దాడి ఘటన చాలా దారుణం అన్నారు. రాష్ట్రంలో పిల్లలు, మహిళలకు రక్షణ లేదన్నారు.

# తిరుమలకు వస్తున్న సిబిఐ టీమ్

>> చర్యలకు రంగం సిద్ధం చేశారు. అదే సమయంలో గత సెప్టెంబర్‌నెలలోనే రాష్ట్రప్రభుత్వం తరపున ప్రత్యేక సిట్ నియమితులై ఐపిఎస్ అధికారులు మూడురోజులు తిరుమల,తిరుపతిలో తమదైన శైలిలో విచారణ చేపట్టారు. అప్పటికే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన ఏఆర్ డైరీపై ముందస్తుగా తిరుపతిలో పోలీసులు కేసు కూడా నమోదు చేయడం విశేషం. అప్పటికే గత టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు కొందరు, వైసిపి నేతలు నెయ్యికల్తీ జరగలేదని, అక్రమాలకు అవినీతికి పాల్పడలేదని సుప్రీంకోర్టుకు వెళ్ళారు. దాఖలు చేసిన పిటిషన్‌లో విచారణను ఆపాలని కోరారు. అయితే భక్తుల విశ్వాసంతో కూడుకున్న అంశం కాబట్టి సిబిఐ అధికారులతో బృందాన్ని ఏర్పాటుచేసి ,రాష్ట్రపోలీసులను టీమ్‌లో సభ్యులుగా ఇవ్వాలని ఆదేశాలు వెలువడించింది. దీంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో సిబిఐ నేతృత్వంలోని టీమ్ దర్యాప్తుకు సిదమైంది. గతంలోనే 3.50లక్షల వరకు లడ్డూలు తయారుచేసేవారు.

**సిబిఐ టీమ్ వస్తే కింకర్తవ్యం!**

కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూప్రసాదాల తయారీకి గత టిటిడి ధర్మకర్తలమండలిలోని పెద్దలు, టిటిడి ఉన్నతాధికారులు జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యివినియోగించారనే అభియోగాలను తేల్చడానికి సిబిఐ నేతృత్వంలోని సిట్ రెండురోజుల్లో తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. ఈ టీమ్‌లోని అధికారులు చేరిన తరువాత చేపట్టే దర్యాప్తుపై ఇప్పటికే టిటిడి అధికారులు, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళ విభాగంలో కీలకమైన పూర్వ అధికారులు ,ఉన్నతాధికారులను విచారణకు పిలుస్తారనే వాదనలు లేకపోలేదు. మరీ సిబిఐ సిట్ బృందం రాకకుముందే తిరుపతిలో,తిరుమలలో టిటిడి ఉద్యోగుల్లో మళ్లీ అలజడి రేకెత్తిస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 10-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
నవమి రా.9.01
ధనిష్ఠ ఉ.10.59
వర్జ్యం : సా.5.47-7.18
దు.సా.4.06-4.52
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**వృషభం :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ప్రతిభా పాటవాలకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం:** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరమైన కాలం. బంధువుల నుండి శుభవార్తలు అందుతాయి.

**తుల :** చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**వృశ్చికం:** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** మాటల చాతుర్యంతో చాలా వ్యవహారాలు చక్కదిద్దుతారు. విద్యా, సిరి సంపదలు పొందుతారు.

**మకరం:** మీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి ప్రశంసలు పొందుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం:** పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారికి అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మీనం :** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సన్నిహితుల నుండి సాయం అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సంక్రాంతి నాటికి రహదారులను గుంతల రహితంగా మార్చాలి

## - మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారుల నిలయంగా రాష్ట్రాన్ని మార్చాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అధికారులు మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని ఆర్ బీ శాఖ ఈ ఎన్ సీ కార్యాలయంలో మంత్రి ఆధ్వర్యంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి సకాలంలో పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే రోడ్ల మరమ్మతులకు సంబంధించి రోజువారి ప్రగతిని ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. రోడ్ల మరమ్మత్తుల పనులకు సంబంధించి ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, కాబట్టి అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి చేసిన పనులు నాణ్యతలో రాజీ పడకుండా చూడాలన్నారు. అలాగే మరమ్మత్తుల పనులు చేయడానికి ముందుకు రాని కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు పూడ్చిన గుంతలు వర్షాకాలం వచ్చేవరకు పాడై పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గత ప్రభుత్వం హయంలో రోడ్లపై శ్రద్ధపెట్టలేదని,కనీసం గుంటలు పూడ్చటానికి పిడికెడు మట్టి వేయలేదని ఆరోపించారు.రోడ్ల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఈ ఎన్ సీ నయిముల్లా, ఎస్ హెచ్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పున్నమి ఘాట్ వద్ద స్లీ ప్లేన్ కార్యక్రమంలో బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సీ ప్లేన్ సేవలు ప్రాంతీయ అనుబంధాలను మరింత పెంచుతాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. సీ ప్లేన్ కార్యకలాపాల కోసం 8ప్రాంతాలు ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. రహదారులు భవనాల శాఖకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తిరిగి ప్రోత్సహకం లభిస్తోందని తెలిపారు. ఆర్థిక వృద్ధి, పర్యాటకాభివృద్ధికి విమానాశ్రయాలు పెంచుతున్నామని వివరించారు. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణం ద్వారా ఎయిర్ కనెక్టివిటీ పెంచుతున్నామని చెప్పారు. కుప్పం, దగదర్తి, పుటపర్తిలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.



## రవాణా యువజన, క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన జూపర్ ఎల్ఇడి బి మీడియా ప్రతినిధులు

**విజయవాడ నవంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** జూపర్ ఎల్.ఈ.డి బీ మీడియా స్పోర్ట్స్ వారు హెల్త్ స్పోర్ట్స్ పై అమరావతిలో సంయుక్తంగా 10కె రన్ నిర్వహించనున్నారు. ఈ 10కె రన్ కార్యక్రమానికి రాష్ట్ర రవానా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద రెడ్డి సముఖత తెలియజేశారు.

కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రికి 10 కె రన్ నిర్వాహకులు క్యాంపు కార్యాలయంలో వివరించారు. క్రీడలపై భవిష్యత్తులో అనేక అవగాహన కార్యక్రమాలు అమరావతిలో చేస్తామని మంత్రి తెలిపారు. క్రీడా విభాగంలో ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఎంఎస్ఎంఇలు ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు

## యూబిఐ చీఫ్ జిఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా

**విజయవాడ, నవంబరు9, ప్రభాత వార్తప్రతినిధి:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్లు (ఎంఎస్ఎంఈ) దేశ ఆర్థిక వృద్ధి చోదకశక్తులని యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచాఅన్నారు. వీటి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిస్తున్నాయన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ ఎంఎస్ఎంఈ క్లస్టర్ అవుట్‌రీచ్ కార్యక్రమం కింద ఏపీ ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ భాస్కరరావు ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం శనివారం నగరంలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో బంగారు ఆభరణాల క్లస్టర్ వ్యవస్థాపకుల సమావేశం నిర్వహించారు. వ్యాపారులు, తయారీదారులతో పాటు ఆభరణాల వ్యాపారవేత్తలు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) కీలకోపన్యాసం చేస్తూ బ్యాంకుల అనుసంధానంతో వివిధ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. వివిధ బ్యాంకుల పథకాలతో పాటు ఎంఎస్ఎంఈ యూనిట్ల వృద్ధి, అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.సుధాకర్, బంగారు ఆభరణాల వర్తక సంఘం ప్రతినిధిగా శ్రీ విశ్వకర్మ గోల్డ్‌స్మిత్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డి.శ్రీనివాసరావు, యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్ హరీష్ బేతా, ఎన్‌టీఆర్ జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ దేశంలోని దాదాపు 195 కేంద్రాలకు చెందిన ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులతో వర్చువల్‌గా సంభాషించగా.. ఈ కార్యక్రమాన్ని సమావేశంలో పాల్గొన్న అతిథులు వీక్షించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా

## ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో

# రాష్ట్ర స్థాయి పద్యగాన పోటీలు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 6 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వయస్సు గల వారికి పద్య గాన పోటీలు నిర్వహించనున్నట్లు ఆ పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీ రెడ్డప్ప ధవేజీ లు తెలిపారు.ఈ పోటీలు ప్రహ్లాద విభాగంగా 6 నుండి 10 సం.లు వయస్సు కలవారు, మార్కండేయ విభాగంగా 11 నుండి 15 సం.లు వయస్సు కలవారు, వివేకానంద విభాగంగా 16 నుండి 20 సం.ల వయస్సు కలవారు మొత్తం మూడు విభాగాలుగా జరుగుతాయని అన్నారు..ఈ పోటీలో పాల్గొనేవారు ఒక పద్యాన్ని రాగయుక్తంగా పాడిన వీడియోని, పేరు, వయసు, తరగతి,ఊరు, ఫోన్ నెంబర్ చెప్పి..92472 72066 కు వాట్సాప్ ద్వారా నవంబర్ 20 వ తేదీ లోపుగా పంపవలసిందిగా కోరారు..ప్రాథమిక పరిశీలనలో ఒక్కొక్క విభాగంలో ఎంపికకాబడిన 30 మంది, అంటే మూడు విభాగాలలో 90 మంది పేర్లను నవంబర్ 30 వ తేదీన తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో అర్హత పొందిన 90 మంది, డిసెంబర్ 9 వ తేదీ, సోమవారం గుంటూరులోఖిఖి నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందని. ఆరోజు వేదికపై ఒక్కొక్కరు మూడు పద్యాలను విధిగా గానం చేయాలని తెలిపారు. ఒక్కొక్కరి 5 నిమిషాలు సమయం కేటాయించడం జరుగుతుందని . కావలసినవారు సంస్థ ఏర్పాటుచేసిన సహ వాయిద్యాలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఒక్కొక్క విభాగంలో ప్రథమ బహుమతిగా 3,116/లు, ద్వితీయ బహుమతిగా 2,116/లు,తృతీయ బహుమతిగా 1,116/ లు అందించడం జరుగుతుందని, ప్రోత్సాహక బహుమతులుగా ఒక్కొక్క విభాగంలో ముగ్గురికి 516/ అందించడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రంతో పాటు, జ్ఞాపికను కూడా అందించడం జరుగుతుందని. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందన పత్రం అందజేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమ ముఖ్య సమన్వయ కర్త గా డాక్టర్ ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, సహ సమన్వయకర్తలు గా డాక్టర్ కె.టి పద్మజ , కొత్తగూడెం రాజేష్ పుల్లా రామాంజనేయులు వ్యవహరిస్తారని తెలిపారు.ఇందుకు సంబంధించి సందేహాలుంటే శ్రీ చక్రావధానుల రెడ్డప్ప ధవేజి కార్యదర్శి 9703115588కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.

# విజయవాడలో 11న జాతీయ విద్యా దినోత్సవం

**విజయవాడ,నవంబరు 9,ప్రభాత వార్తప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం ఈనెల 11 వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం రోజున విజయవాడ ఏ-1 కన్వెషన్ సమావేశ ప్రాంగణంలో జరుగుతుందని పాఠశాల విద్యాసెక్రటరీ శ్రీ కొన శశిధర్.డైరెక్టర్ శ్రీ విజయ రామ రాజు తెలిపారు . దీనిలో పాఠశాల విద్య , ఇంటర్మీడియట్ విద్య, పాలిటెక్నిక్ కాలేజీ యూనివర్సిటీ డిగ్రీ కాలేజీ విద్య , ఇంజనీరింగ్ ఫార్మసీ కాలేజీ లలో ఉత్తమ ప్రతిభా కనపరచిన ఉత్తమ ఉపాధ్యాయులకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ గారు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందజేయడం జరుగుతుంది.

# డ్రోన్ సదస్సు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

## సీ ప్లేన్ ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలు అనుసంధానం

### విమాన, పర్యాటక రంగాలకు మరింత ప్రోత్సాహం:మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం. నవంబర్ 9. ప్రబాతవార్త.** అమరావతి వేదికగా నిర్వహించిన డ్రోన్ సదస్సు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదవడంతో మన రాష్ట్రం దేశంలోనే గుర్తింపు పొందిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. పలు నూతన ఆవిష్కరణలకు వేదికగా నేడు మన రాష్ట్రం నాంది పలుకుతుందన్నారు. విమాన, పర్యాటక రంగాలను మరింత ప్రోత్సహించే విధంగా పర్యాటకులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధితో పాటు ఉపాధి పెంచడం, నూతన విమానాశ్రయాలు నిర్మించడం, ఆధునికరించడం వంటి అనేక కార్యక్రమాలను తమ శాఖ తరుపున నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెరుగైన కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. విమాన, పర్యాటక రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి అందిస్తున్న తోడ్పటూ, చొరవతో రాష్ట్రంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంను 5 వేల కోట్ల పెట్టుబడితో ముఖ్యమైన ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారన్నారు.

పర్యాటకులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఆర్థికాభివృద్ధి, పర్యాటక రంగాన్ని పెంచడం, విమానాశ్రయాలు నిర్మించడం, ఆధునికరించడం తమ ప్రాజక్టులో ప్రధాన భాగం అన్నారు. రాష్ట్రంలో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం విమానాశ్రయాలతో పాటు దేశీయంగా రాజమండ్రి, కడప, కర్నూలు విమానాశ్రయాలు ద్వారా ప్రయాణికులకు సేవలందిస్తున్నామన్నారు. సీ ప్లేన్ ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలను అనుసంధానిస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు.

# దేశవ్యాప్తంగా 2.5లక్షల ఫిర్యాదులను పరిష్కరించిన రైల్వే


**గుంతకల్లు రైల్వే,నవంబరు 9,ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ భారతీయ రైల్వేలోని వివిధ విభాగాలకు సంబంధించి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న 2.5లక్షల ప్రజల ఫిర్యాదులను పరిష్కరించినట్లు రైల్వే అధికార వర్గాల ద్వారా తెలిసింది. వీటిలో ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయానికి(పిఎంఒ) సంబంధించి 69రెఫరెన్స్‌లలో 65సూచనలను, 139పార్లమెంటరీ హామీలలో 55హామీలను నెరవేర్చగా మిగిలిన వాటిని కూడా సానుకూలంగా పరిష్కరించేందుకు రైల్వే శాఖ కృషి చేస్తోంది.

అలాగే పార్లమెంటు సభ్యులకు సంబంధించిన 1065,ప్రజల/ప్రయాణికులకు సంబంధించిన 1427సలహా,సూచనలను రైల్వే శాఖ పరిష్కరించిందని వారు వివరించారు.

## సోషలిస్టు నాయకుడు, సమతా పార్టీ మాజీ అధ్యక్షుడు వాసిరెడ్డి కృష్ణారావు ఆరోగ్యం పరిస్థితి పై ఆరా తీసిన సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ నవంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** తీవ్ర అనారోగ్యంతో విజయవాడలోని ఆయుష్ ఆస్పత్రిలో కృష్ణారావుకు చికిత్స. ప్రస్తుతం కృష్ణారావు ఆరోగ్య పరిస్థితిపై అధికారుల ద్వారా తెలుసుకున్న సీఎం. అవసరమైన వైద్య సాయం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. వాసిరెడ్డి కృష్ణారావు కార్మిక, శ్రామిక ఉద్యమాల్లో పాల్గొన్న నేత. జార్జిపెర్నాండేజ్ వ్యవస్థాపించిన సమతా పార్టీకి ఆయన జాతీయ అధ్యక్షునిగా వ్యవహరించారు.

# భక్తి శ్రద్ధలతో కార్తికమాస పూజలు



అన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మచిత్రపటంఅందిస్తున్నదృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- ఈనెల 11 నుండి 15 వరకు భవానీ మండల దీక్షలు:** ఈనెల 11 నుండి 15వ తేదీ వరకు భవానీ మండల దీక్షలు జరుగుతాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. డిసెంబర్ 1 నుండి 5వ తేదీ వరకు అర్ధమండల దీక్షలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14వ తేదీ సత్యనారాయణపురం లోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం లో సాయంత్రం 65 గంటలకు కలశజ్యోతి ఉత్సవాలు ప్రారంభించి ఊరేగింపుగా శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటాయన్నారు. డిసెంబర్ 21 నుండి 25వ తేదీ వరకు దీక్ష విరమణలు, 25వ తేదీన ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు.

**- నిత్యాన్నదానానికి రు.5లక్షల విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.5లక్షల విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన తుమ్మల శ్రీనివాస్ సంపత్ శనివారం ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ఎండోమెంట్ మంత్రి పిఎస్ వివేక్ పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో విజయవాడకు చెందిన శ్రీ కూచిపూడి నృత్య అకాడమి నాట్యాచార్యులు రత్తయ్య శర్మ శిష్యులు కొండవీటి శ్రీదేవి 15మంది బృందంతో కలిసి వినాయక కౌతం, నటరాజ, కృష్ణశస్టం, గరుడ గమన, శ్రీ శివాష్టకం, వినరోభాగ్యము విష్ణుకథ, తరగం, దశావతారములు, బృందావన నిలయం, ఓం నమశివాయ, జటేశ్వరం, అఖిలాండేశ్వరి, అయిగిరి నందిని, కీర్తనలకు అనుగుణంగా నృత్యాన్ని ప్రదర్శించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా నవగ్రహహోమం



**తిరుమల,నవంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసంలో తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం శాస్త్రోక్తంగా నవగ్రహ హోమం జరిగింది. ఆలయంలో నెలరోజుల హోమమహోత్సవాల్లో ఉదయం నవగ్రమహోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతిహోమం, నవగ్రమ కలశాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## శ్రీభూసమేత మలయప్పకు విశేషస్నపనం



**తిరుమల, నవంబర్9 ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవణా నత్రాన శనివారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామికి పుష్పయాగానికి ముందు విశేష స్నపనతిరుమంజనం జరిపించారు. కల్యాణ మండపంలో జీయరు స్వాములు, వేదపండితుల వేదమంత్రోచ్చరణలు, సూక్తాలు పఠిస్తుండగా ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులకు విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్రచామర వ్యజన దర్పణాధి నైవేద్యంతోబాటు నీరు,చందనం, కొబ్బరి జలం, పాలు,పెరుగు, తేనె,సుగంధద్ర వ్యాలు కలగలిపిన స్నపనం నిర్వహించారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,ప్రధాన అర్చకుడు గోవిందరాజదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## సప్తవర్ణశోభితం శ్రీనివాసుడి పుష్పయాగం

### - పులకించిన సుగంధపుష్పాలు



**తిరుమల, నవంబర్9 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం రోజు దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సప్తవర్ణశోభిత పుష్పయాగమహోత్సవం జరిపించారు. సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి వేదమంత్రాల నడుమ వేదోక్తంగా పుష్పార్చన చేశారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్లు వైబవం మరింత ఇనుమడింపజేసింది. పుష్పాలకు అధిపతి అయిన పుల్లుడిని ఆవాహనం చేసుకుని 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన చేపట్టారు. మొత్తం 9టన్నుల పుష్పాలు ,పత్రాలను దాతలు అందించారు. అంతకుముందు స్వామివారిని, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.అంతకుముందు పుష్పాలను పవిత్రమైన బుట్టల్లో చేతబట్టుకుని టిటిడి ఆలయ అధికారులు, అర్చకులు, మహిళా భక్తులు, శ్రీవారిసేవకులు శ్రీవారిసేవాసదన్ ఉద్యానవనం నుండి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు.

## రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా ప్రభుత్వానికి స్వామివారి ఆశీస్సులుండాలి

### - మంత్రి పార్థసారధి



**తిరుమల,నవంబర్9ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో అన్ని విధాలా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించి, దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని వేడుకున్నట్లు రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖామంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రం బాగుండాలని, అన్ని విధాలా ముందుకు వెళ్ళాలని నిరతంరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నానన్నారు. ప్రజలకు అన్ని విధాలా మంచి జరగాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - శ్రీవారి సేవలో సినీనటుడు నిఖిల్



**తిరుమల,నవంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించి నట్లు సినీనటుడు నిఖిల్ తెలిపారు.

శనివారం శ్రీవారిని దర్శించుకోవడం ఆనం దంగా ఉందన్నారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఇక తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగులు పోలీసులకు కొత్త ఇబ్బందులకు తెచ్చిపెడుతున్నాయి. ప్రశాంతంగా వున్న సమాజంలో చిచ్చురేపుతున్నసోషల్ మీడియా పోస్టింగుల వివాదం ఈనాటిది కాకున్నా మారిన పరిస్థితుల్లో, అధునాతన టెక్నాలజి అందుబాటులో వచ్చిన తరువాత కూడా వీటిపైపోలీసులు నియంత్రణ సాధించ లేకపోవడం వెలితిగా చెప్పాలి. ఒకప్పుడు మత పరమైన అంశాల విషయంలో సాగిన సోషల్ మీడియా వార్ ప్రస్తుతం రాజకీయ పార్టీలు, గిట్టని నేతలపై ప్రత్యర్థి వర్గంవారు అసభ్యక రంగా హేయంగా పోస్టింగులు పెడుతుండడం సభ్యసమాజం సైతంసిగ్గుపడేలావుంది. 2020 లో ఆదిలాబాద్‌లోని భైంసాలో జరిగిన అల్లర్లు ఎంతటి విధ్వంసాన్ని సృష్టించాయో తెలిసిందే. ఒకవర్గాన్ని అల్లరిమూకలు టార్గెట్ చేసివారిళ్లపై దాడులు చేయగాకోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగింది. దీనికి సోషల్ మీడియాలో వచ్చిన పోస్టింగులు కారణంగా తేలింది. 2018 ఏప్రిల్ మే నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో రెండు నెలలపాటు వదంతుల పుకార్లు షికార్లు తెలిసిందే. ఈ పుకార్ల కారణంగా తెలంగాణ లో ముగ్గురు ఎపిలో ఇద్దరు అమాయకులు బలయ్యారు. ఇదే సమయంలో అనేకమంది జనంచేతిలో చావుదెబ్బలు తినిఆసుపత్రుల పాలయ్యారు. ఇలా దెబ్బలు తిన్నవారిలో పోలీసులుకూడా వుండడం విశేషం. పోలీసులు ఎంత శ్రమించినా రెండు నెలలపాటు వదంతులు స్వైరవిహారం చేశాయి. చివరకు దీనికి కూడా సోషల్ మీడియా కారణంకగా కారకులైన వారిని పోలీసులు అరెస్టు చేయడంతో పుకార్లకు తెరపడింది. ఇకతెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీల మధ్య కొనసాగుతున్న సోషల్ మీడియా వార్ పలుప్రాంతాలలో ఉద్రిక్తతలను పెంచుతోంది. సోషల్ మీడియా పై పోలీసులు నియంత్రణ వుంచగలిగితే అడ్డగోలు పోస్టింగులు పెట్టే వారి ఆగడాలను నివారించేందుకు వీలుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# పోలీసులకు సవాల్ విసురుతున్న సైబర్ నేరగాళ్లు

డి.మురళీధర్ అమర్‌నాథ్

నేడు ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ నేరాలకు సంబంధించినది. ఎక్కడో విదేశాల్లో వుంటూ భారత్ సహా పలు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలను టార్గెట్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు ఏటా లక్షల కోట్ల రూపాయలను లూటీ చేయసాగారు. ఒక్క భారత్‌లోనే ఏటా పది వేల కోట్ల రూపాయల వరకు సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచేస్తున్నారంటే వీరి చేతివాటం ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ప్రతీ ఏడాది భారత్‌లో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతుండడం అన్నివర్గాల వారిని ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఏడాది మొదటి నాలుగు నెలల కాలంలో ఏడు లక్షల 40 వేల 957 సైబర్ నేరాలు జరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతుండగా ఇదే సమయంలో లూటీ అయిన సొమ్ము 1750 కోట్ల రూపాయలుగా వుంది. గుడ్డిలో మెల్లా అన్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబర్ నేరగాళ్ల భరతం పట్టడంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఆశాదీపంగా వుంటోంది. ఇదే సమయంలో బాధితులకు కోట్లాది రూపాయలను అందజేస్తోంది. గణనీయంగా పెరగడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఉత్తర, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన స్థానిక సైబర్ నేరగాళ్లతో పాటు దుబాయ్‌తో పాటు గోల్డెన్ ట్రయాంగల్‌గా పేరొందిన వియాత్నం, మయన్నార్, కాంబోడియా దేశాలలో స్థావరాలు ఏర్పాటు చేసుకున్న బడా సైబర్ నేరగాళ్లు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల వారిని క్షణాల వ్యవధిలో మోసం చేస్తూ లక్షలాది రూపాయల నుంచి కోట్లాది రూపాయలను లూటీ చేస్తున్న వైనం భద్రతా వ్యవస్థను సైతం సవాల్ చేసేదిగా వుంది. సామాన్యుడి మొదలుకొని మధ్య తరగతి ప్రజల నుంచి సంపన్నుల వరకుసైబర్ నేరగాళ్లు ఎవరినీ వదలడం లేదంటేవారి బరితెగింపు ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఈ తరహా నేరాలకు పాల్పడేవారు పట్టుబడినా వారి వద్ద నయా పైసా లభించకపోగా, జైలుకు వెళ్లినా సులభంగా బెయిలుపై విడుదలవుతూ మళ్లీ మళ్లీ నేరాలు చేస్తుండడం గమనార్హం. సైబర్ నేరగాళ్ల ఆగడాలకు చెక్ పెట్టాలంటే కఠిన శిక్షలు ఒక్కటే పరిష్కారమని, ఇందుకోసం చట్టసవరణ చేయడమే పరిష్కారమని న్యాయ నిపుణులు అంటున్నారు. అమాయకులు, అత్యాశాపరులు వాస్తవాలు తెలుసుకోకుండా గుడ్డిగా దేనినిపడితే దానిని నమ్మినంత కాలం సైబర్ మోసగాళ్ల ఆగడాలు కొనసాగుతూనే వుంటాయి. హిందీలో ఓ నానుడి వుంది. జప్ తక్ బేవకూబ్ రహతా తప్ తక్ సమజ్‌దారి ఉస్‌కో లూట్ తే రహేంగే. అమాయకులు, అత్యాశాపరులు మోసపోతున్న ఘటనలకు ఈ నానుడి సరిగ్గా అతికినట్లు సరిపోతుంది. ఈ క్రమంలో బాధితులు



లక్షలాది రూపాయలు నష్టపోతూ లబోదిబోమంటూ పోలీసుల వద్దకు పరుగులు తీస్తున్నా ప్రయోజనం లేకుండాపోతోంది. అయాచితంగా వచ్చేదాని కోసం వెనుకాముందు ఆలోచించకుండా మోసగాళ్లు చెబుతున్నట్లుగా ఆడుతున్న కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు అప్పనంగా ఇచ్చేస్తూ నిండా మునుగుతున్నారు. ఒక ప్పుడు దక్షిణాది రాష్ట్రాలకే పరిమితమైన సైబర్ నేరాలు నేడు దేశంలోని అన్నిప్రాంతాలకు విస్తరించాయి. ఈ తరహా మోసాలపై పోలీసులు ప్రత్యేకంగా వాల్ పోస్టర్లు ఏర్పాటు చేసి మరీ ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రచారం చేస్తున్నా మోసపోతున్న వారి సంఖ్యతగ్గడం లేదంటే మోసగాళ్ల మాయాజాలం ఎంత పగడ్బందీగా వుందో ఊహించుకోవచ్చు. ఈ తరహా మోసాలు చేసేవారు ఒకప్పుడు నైజీరియా దేశస్తులు కాగా ఇప్పుడు దుబాయ్‌తో పాటు గోల్డెన్ ట్రయంగల్‌గా పేరొందిన వియాత్నం, మయన్నార్, కాంబోడియా దేశాల్లో వుండే చైనీయులు రాటుదేలిపోయారు. వీరితో పాటు భారత్‌లోని రాజస్తాన్‌లోని భరత్‌పూర్, జాంతారాతో పాటు గుజరాత్, ఢిల్లీ, యుపి, బెంగాల్‌లోని కొన్ని నగరాలకు చెందిన కేటుగాళ్లు కూడా సైబర్‌నేరాలలో ఆరితేరిపోయారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్, జాంతారకు చెందిన బడా కేడీలు తమ సెల్‌ఫోన్ నంబర్లు ఇతర నగరాలలో వున్నట్లుగా మాయచేస్తూ ఆయా నగరాలలోని స్థానిక నేరగాళ్లతో మిలాఖత్ అవుతూ మోసాలు చేస్తున్న తీరుపోలీసులను సైతం షాక్‌కు గురిచేయసాగింది. ఈ మోసాలకు పాల్పడే నేరగాళ్లు ముందుగా బల్క్ ఎస్ఎంఎస్‌లను దేశవ్యాప్తంగా లక్షలమందికి ఒకేసారి పంపుతారు. మీకు విదేశీలాటరీ వచ్చిందని, దీని విలువ కోటి రూపాయలని అందులో వుంటుంది. ఇదే సమయంలో మీకుఖరీదైన బహుమతి వచ్చిందని కూడా వుంటుంది. ఈ లాటరీ, బహుమతిని తీసుకోవడానికి కొంత ఖర్చు అవుతుందని అందులో వుంటుంది. ఈ తరహా ఎస్ఎంఎస్‌లను చాలామంది నమ్మరు. కానీ వేలల్లో ఒకరు దీనిని నమ్ముతూ మోసగాళ్లు చెప్పినట్లుగా నడుచుకుంటారు. దీని తరువాత అసలు మోసానికి తెరలేస్తుంది. మీ లాటరీ లేదా బహుమతి మీకు రావాలంటే ముందుగా మేము చెప్పినట్లుగా ప లానా బ్యాంకుల్లో కొంత నగదుజమా చేయండని మోసగాళ్లు చెబుతారు. అయితే మోసగాళ్లు చెప్పే బ్యాంకు ఖాతాలు వారివి కావు. వారికి సహకరించే స్థానిక నేరగాళ్లవి కావడం విశేషం. బ్యాంకుల్లో నగదు జమా చేయడం వల్ల ఒకవేళ మోసపోయినా పోలీసులకు ఫిర్యాదు చేస్తే మోసగాళ్లు ఎలాగూ పట్టుబడతారనే ఉద్దేశంతో చాలా మంది వారు సూచించినట్లుగా రాజస్థాన్, ఢిల్లీ, ముంబాయి, ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల పట్టణాలలో వున్న బ్యాంకుల్లో నగదు జమా చేస్తారు. ఒకసారి నగదు జమ చేసిన తరువాత మోసగాళ్లు వెంటనే వాటి నుంచి నగదును డ్రా చేసేస్తుంటారు. ఒకసారి నగదు డ్రా చేసుకున్న తరువాత మోసగాళ్లు బాధితులకు మళ్లీ మళ్లీ ఫోన్‌లు చేస్తూ రకరకాల ఖర్చుల పేరిట ఐదారుసార్లు అంతకు మించి నగదుపంపాలని కోరుతూ డబ్బులను తెప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో లాటరీలు, బహుమతుల విలువలను పెంచుతున్నారు. ఇది నిజమని నమ్ముతున్న బాధితులు ఐదారు నెలల పాటు మోసగాళ్లు చెబుతున్నట్లు ప్రతీసారి 25 వేల రూపాయల నుంచి 30 వేల రూపాయలు పంపుతున్నారు. మొత్తం మీద ఒక్కో బాధితుడి నుంచి మోసగాళ్లు కనీసపక్షంలో ఐదారు లక్షల నుంచి 50లక్షల రూపాయల వరకు వసూలు చేస్తూ ఆనక సెల్‌పోన్లను స్విచాఫ్ చేస్తూ తప్పించుకుంటున్నారు. ఇలా మోసాల ద్వారా ఆర్జించిన సొమ్ముతో నేరగాళ్లు జల్సా జీవితాలు గడుపుతూ తరచూ స్థావరాలు మారుస్తూ సెల్‌ఫోన్లను కూడా మారుస్తున్నారు. ఇక వీరి చేతిలో మోసపోయిన బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తూ తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈతరహా ఘటనలపై వస్తున్న ఫిర్యాదులపై పోలీసు లు కొంత అసహనంగా వున్నా చివరకు చేసేదిలేక కేసులు నమోదుచేస్తూ రాజస్థాన్ లోని జాంతార, భరత్‌పూర్‌తో పాటు ఢిల్లీ, ముంబాయి కోల్‌కతా నగరాలల్లో వుంటున్న నేరగాళ్లను అరెస్టు చేస్తున్నారు. వారిని ఇక్క డికి తీసుకువస్తూ జైళ్లకు తరలిస్తున్నారు. అయితే వారి వద్ద నయాపైసా కూడా లేకపోవడంతో పోలీసులు బాధితులకు ఎలాంటి మేలు చేయలేకపోతున్నారు. ఇక పెళ్లి సంబంధాల పేరిట మోసాలు చేసేవారు మరింత రెచ్చిపోతున్నారు. ఇదిలావుండగా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు కఠిన శిక్షలు పడాలంటే ఇప్పుడున్న చట్టాలకు బదులు కొత్త చట్టాలను తేవాలని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఐపిసి స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన సెక్షన్లలోనూ పదును పెంచాలని వారు సూచిస్తున్నారు. ఇప్పుడున్న చట్టాలను అనుసరించి ఈ నేరగాళ్లు వారం పది రోజుల్లోనే బెయిలు పొందుతూ దర్జాగా వెళ్లిపోతున్నారని, ఆ తరువాత మళ్లీ ఇదే తరహా నేరాలు చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. వీరికి బెయిలు ఇప్పించేందుకు ఢిల్లీ నుంచి ఉద్దండ పిండాలైన న్యాయవాదులు విమానాల్లో వస్తున్నారని పోలీసులు సైతం అంగీకరిస్తున్నారు. చట్టాలను మార్చడం ద్వారా ఈ తరహా మోసాలకు చెక్ పెట్టవచ్చని, ఇదే సమయంలో నేరగాళ్లకు కనీస పక్షంలో ఏడేళ్లకు పైగా జైలుశిక్షలు పడేలా చేయవచ్చని, దీంతో పాటు బాధితులకు ఊరట కలిగించేందుకుగానూ నేరగాళ్ల ఆస్తులను జప్తుచేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ●

మహారాష్ట్ర

# ఏ వర్గం ఎటు?

ఎ.వి.వి ప్రసాద్

ఒకవంక పోలింగ్ తేదీ సమీపిస్తుండగా, మరో వంక మహారాష్ట్ర కూటములలోని పార్టీలలో వర్గవైషమ్యాలు పెరిగిపోతున్నాయి. శివసే, ఎన్‌సిపిలలో ఇప్పటికే చీలికలు వచ్చాయి. శివసేనలోని ఉద్ధవ్ వర్గం ప్రతిపక్ష కూటమిలో ఉండగా, షిండే వర్గం అధికార కూటమిలో ఉంది. అలాగే ఎన్సీపిలోని శరద్‌పవార్ వర్గం ప్రతిపక్ష కూటమిలోను, అజిత్‌పవార్ వర్గం అధికార కూటమిలోను కొనసాగుతున్నాయి. జాతీయ పార్టీలైనబిజెపి, కాంగ్రెస్ చెరో కూటమిలోను బలమైన వర్గంగా ఉన్నాయి. వీటికితోడు మరికొన్ని చిన్న పార్టీలు కూడా కూటములలో ఉన్నా ఫలితాలను ప్రభావితం చేయగల పార్టీలు ఆ మూడేనని చెప్పవచ్చు. అయితే వాటిలో మళ్లీ లుకలుకలు ఎక్కువ కావడంతో ఓటర్లు తలలుపట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఎవరు ఎవరికి మద్దతిస్తున్నారో, ఎవరు ఎవరిని వ్యతిరేకిస్తున్నారో అర్థంకాని పరిస్థితి. కాంగ్రెస్, బిజెపి తరపున జాతీయ నాయకులువచ్చి ప్రచారంచేస్తే కూటములలోని ప్రాంతీయ పార్టీల నేతలకు రుచించడంలేదు. బిజెపిలో సీనియర్ నేత అయిన ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ గతవారం బిజెపి నాయకత్వంలోని అధికార కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం చేయడానికి మహారాష్ట్రరాగా, అదే కూటమిలోని ఎన్సీపినేత, డిప్యూటీ సిఎం అయిన అజిత్ పవార్ యోగి కార్యక్రమాలకు పూర్తి దూరంగా కనిపించారు. పైగా యోగిప్రకటనలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దీనితో కూటమిలో కూడా ప్రతిపక్షం ఉన్నదా? అని చాలామంది ముక్కున వేలు వేసుకొన్నారు. షిండే శివసేవర్గం బిజెపితో కలిసి 'మహాయుతి కూటమి' పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, తరువాత ఎన్సీపిలోని అజిత్ పవార్ చీలికవర్గం ప్రభుత్వంలో చేరింది. ఉద్ధవ్ శివసేన, పవార్ ఎన్సీపి, కాంగ్రెస్ పార్టీ కలిసి 'మహావికాస్ అఘాడీ' అనే కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమిలోని శరద్‌పవార్ మరాఠా మహానేత కావడంతో అటు కాంగ్రెస్, ఇటు ఉద్ధవ్ శివసేనపై తానే పెత్తనం చెలాయించాలని అనుకొంటూ కొన్ని ప్రకటనల విషయంలో పప్పులో కాలువేస్తున్నారు. దానితో అఘాడీ కూడా ఓటర్లలో చులకనకు గురవుతోంది. అధిక శాతం ఉన్న మరాఠా ఓటర్లను ఆకర్షించే క్రమంలో శివసేనలోని రెండువర్గాలు, ఎన్సీపిలోని రెండు వర్గాలు తీవ్ర కృషి చేస్తున్నా చివరికి 'అసలు ఫలితం' ఎలా ఉంటుందనే విషయంపై పలురకాల తర్జనభర్జనలు వినిపిస్తున్నాయి. గతంలో2019లో జరిగిన ఎన్నికల తర్వాత శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్ కూటమి బిజెపి ఆశలపై పూర్తిగా నీళ్లుచల్లింది. తర్వాత చీలికలు మొదలయ్యాయి. వాటి ఫలితంగా రెండేళ్ల క్రితం బిజెపి నాయకత్వంలోని మహాయుతి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రి కావడం జరిగాయి. అయితే షిండే సిఎం, బిజెపి సీనియర్ నేత, మాజీ సిఎం అయిన ఫడ్నవిస్ ఉపముఖ్యమంత్రి కావడంతో ఆ 'ఏర్పాటు' ఎక్కువ కాలం సాగదనే అంతా భావించారు. కానీతర్వాత వచ్చిన అజిత్ పవార్ కూడా డిప్యూటీ సిఎం కావడంతో సమీకరణాలు మారిపోయాయి. అజిత్ 'మహాయుతి' ప్రభుత్వంలో ఉన్నా, ఆయన శరద్‌పవార్‌తో ఉన్నట్లే అంతా భావిస్తుంటారు. పవార్ కుమార్తె సుప్రియ కూడా రాజకీయాల్లో ఉన్నా ఆమె క్రియాశీలత కొంత తక్కువ కావడంతో అజిత్‌నే ఆయన ఎక్కువగా నమ్ముకున్నారు. కానీ శరద్‌పవార్ ప్రోద్బలంతోనే అజిత్ పార్టీ నుండి బయటకువెళ్లి బిజెపితో చేతులు కలిపారనీ, దాని ఉపయోగం ఈ ఎన్నికల్లో ఉండవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. నిజానికి శివసేన, ఎన్సీపీలకు కార్యకర్తల సంఖ్యాబలం అధికంగానే ఉంది. గత ఎన్నికల్లో బిజెపి 25 శాతం ఓట్లతో 105సీట్లు సాధించగా, అవిభాజ్య శివసేన 16శాతం ఓట్లతో 56 సీట్లు, అవిభాజ్య ఎన్సీపి 16శాతం ఓట్లతో 54సీట్లు సాధించాయి. కాంగ్రెస్ కూడా 15శాతం ఓట్లతో 44 సీట్లు సాధించి పట్టును నిరూపించుకొంది. అయితే అప్పుడు లేని అవకాశం కాంగ్రెస్‌కు ఇప్పుడు కనిపిస్తున్నట్లుగా ఉంది. అజిత్ పవార్ వర్గాన్ని దువ్వుతూ ఆయనను తిరిగి ఎన్సీపిపై తీసుకు రాగలిగితే ఓట్లశాతం రెట్టింపు కావడమే గాక చాలా తేలికగా అధికారంలోకి రావచ్చని కాంగ్రెస్ కలలుకంటోంది. షిండే గ్రూపు ఉద్ధవ్‌ను తీవ్రంగా వ్యతిరేకించి వెళ్లిపోయింది గనుక శివసేన గ్రూపులు మళ్లీకలిసే అవకాశం కనిపించడంలేదు కానీ ఎన్సీపి గ్రూపులు మాత్రం తిరిగి విలీనమయ్యే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. శరద్‌పవార్ గతవారం చేసిన మరో ప్రకటన కూడా ఈ ఆలోచనలకు ఊతమిస్తున్నదనే చెప్పాలి. రాజ్య సభ సభ్యుడుగా ఉన్న పవార్ తన పదవీకాలం ముగిసిన తర్వాత ఇక క్రియాశీల రాజకీయాల్లో కొనసాగననీ, యువతరానికి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తాననీ అనడంతో అందరి ఆలోచనలు ఎన్సీపి వర్గాల విలీనంవైపే మళ్లాయి. అజిత్‌కు ఎప్పటి నుంచో సిఎం పదవి చేపట్టాలని ఉంది. ఈఎన్నికల తర్వాత మహాయుతి విజయం సాధిస్తే ఫడ్నవిస్ సిఎం అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అంటే అజిత్ మళ్లీ డిప్యూటీ సిఎంగానే కొనసాగాలన్న మాట. అది ఆయనకు ఎంతమాత్రం రుచించడం లేదనీ, అందుకే బిజెపి అగ్రనేతలు ప్రచారానికి వచ్చినా వారితో కలిసి అజిత్ నడవడం లేదనీ అంటున్నారు. షిండే కూడా తగినంత ఉత్సాహంతో కనిపించడంలేదనే అనిపిస్తుంది. తనకు మళ్లీ సిఎం పదవి లభించదని తెలియడంతో ఆయన కూడా అంటీముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నట్లు చెబుతున్నారు. రాజ్‌ఠాకరే నాయకత్వంలోని మహారాష్ట్ర నవ నిర్మాణసేన కూడా మరాఠా ఓట్లను గణనీయంగా చీల్చే అవకాశం ఉండడం తో అది ఉద్ధవ్ శివసేనపై తీవ్ర ప్రభావం చూపవచ్చని అంటున్నారు. మొత్తానికి అన్నీ పార్టీలు వర్గపోరుతో సతమతమవుతుండడంతో దానివల్ల బిజెపి 'సింగిల్'గా లాభపడవచ్చని కూడా అనుకుంటున్నారు. మరో 10 రోజుల్లో అంటే 20వ తేదీన జరిగే ఎన్నికలలో ఈ పార్టీల భవిష్యత్తు తేలుతుంది. ●



అజిత్ పవార్

ఐర్లాండ్

# సంకీర్ణం దిశగా 'ఐర్లాండ్'!

గన్ని మోహన్

ప్రపంచంలోని సగానికిపైగా దేశాల్లో ఎన్నికలు ముగిసాయి. ఇటీవలే ప్రపంచాన్ని శాసిస్తున్న అగ్రరాజ్యం అమెరికాలోఎన్నికలు పూర్తయి రిపబ్లికన్లు మళ్లీ పాలనాపగ్గాలు చేపట్టారు. ఇప్పుడు యూరోపియన్ కూటమిలోని చిన్నదేశంగా భాసిల్లుతున్న ఐర్లాండ్ కూడా ఎన్నికలకు సన్నాహాలు చేసుకుంటోంది. దేశ పార్లమెంటును రద్దుచేస్తూ ఐర్లాండ్ అధ్యక్షుడు మిచేల్ హిగ్గిన్స్ ఉత్తర్వులు జారీచేసారు. దీనితో ప్రస్తుత ప్రధాని సైమన్ హ్యారిస్ ఈనెల 29న ఎన్నికలు నిర్వహించేందుకు తేదీలను కూడా ప్రకటించారు. వాస్తవానికి వచ్చే మార్చి వరకూ పదవీకాలం ఉన్నప్పటికీ రాజకీయ పునరేకీకరణ కోరుతున్న ప్రజలకు ఎన్నికలు ముఖ్యమని భావించిన ఐర్లాండ్ ఎన్నికలకు పిలుపునిచ్చింది. కేంద్రీకృత భావజాలం ఉన్న ఫైన్‌గేయల్ పార్టీ ఆధ్వర్యంలో సంకీర్ణప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగింది. శక్తివంతమైన మరోపార్టీ ఫియాన్నా ఫెయిల్ 2020నుంచి ఫైన్‌గేయల్‌తో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని కొనసాగించింది. వాస్తవానికి ఈ రెండుపార్టీలు ఫైన్ గేయల్, ఫియన్నాఫెయిల్ కూడా ఐర్లాండ్‌లో అంతర్యుద్ధంనుంచి వేరువేరుగా నడిచాయి. అయితే ఆ తర్వాత తమ మధ్య ఉన్న వైషమ్యాలను పక్కనపెట్టి గత దశాబ్దాల పాలనాకాలాన్ని గుర్తుకు తెస్తూ భేదాలన్నింటినీ పక్కనపెట్టి 2020లో సమిష్టిగా పనిచేయాలని ఒకే వేదికపైకి వచ్చారు. మరోపార్టీగ్రీన్‌పార్టీని కూడా తమకూటమిలో భాగస్వామిగా చేర్చుకుని అధికారంలోకి వచ్చాయి. ముందు కూటమిలో ఫియన్నా ఫెయిల్ నాయకుడు మైఖేల్ మార్టిన్ ప్రీమియర్‌గా మొదటి అర్థభాగం కొనసాగితే రెండో అర్థభాగం ఫైన్‌గేయాల్స్ లియోవరాద్కర్ కొనసాగారు. వరాద్కర్ 2022డిసెంబరు వరకూ కొనసాగిన అనంతరం సైమన్ మార్టిన్ పాలన పగ్గాలుచేపట్టారు. ఈ రెండు పార్టీలు కాకుండా వామపక్ష కూటమిగా ఉన్న నేషనలిస్టు సిన్‌ఫీన్ పార్టీ కూడా క్రియాశీలకంగా దేశంలో పనిచేస్తోంది. వాయవ్యఐరోపాలోని 5.2 మిలియన్ల జనాభా ఉన్న ఈదేశం అత్యంత శాంతియుత జీవన దేశాల్లో ప్రపంచంలోనే రెండోదేశంగా భాసిల్లు తోంది. 83శాతం క్రైస్తవమతస్తులే అత్యధికంగా ఉన్నా ఇతరత్రా వలసలు పెరగడం తోముస్లింలు, జ్యూవిష్ జాతీయులు రాక కూడాపెరిగింది. ఇక రాజకీయాలపరంగా ఈమూడు పార్టీలమధ్యనే పాలన కొనసాగుతోంది. పాలన చేపట్టే మెజార్టీ లేకపోవడం అటుంచి సిన్‌ఫీన్ ముందునుంచి కూడా కేంద్రీకృత వ్యవస రాజకీయాలున్న పార్టీలకు దూరంగా ఉంటూ వచ్చింది. అంతేకాకుండా ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నేషనలిస్టు మిలిటెంట్లతో లింకులున్నాయన్న అభియోగాలు రావడంతో ఇప్పటివరకూ ప్రతిపక్షంలోనే కొనసాగాల్సి వచ్చింది. ఉత్తర ఐర్లాండ్‌లో దశాబ్దాల కాలంపాటు కొనసాగిన హింసకు నేషనలిస్టు ఐఆర్ఎ మిలిటెంట్లే కారణమన్న అభియోగాలు ఇప్పటికీఉన్నాయి. అలాంటి మిలిటెంట్ వ్యవస్థతో సిన్‌ఫీన్‌కు లింకులున్నాయన్న అభియోగాల వల్లనే ఈ వామపక్ష భావజాల పార్టీ అధికారానికి దూరమైంది. ఇక నవంబరు 29న జరిగే ఎన్నికల్లో అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను దించేయోచనలో ఉంది. అందుబాటు ధరల్లో పక్కా ఇళ్లు, పనిచేసేవారికి సరైన జీవనశైలి కొత్తతరానికి కొత్తఆశలు కల్పించేదిశగా తమ ప్రభుత్వం ఉంటుందని ఇప్పటినుంచే ఆయన ఆశలు రేకెత్తిస్తున్నారు. జనాభా పరంగా 5.2 మిలియన్లు మాత్రమే ఉన్న ఈ దేశంలో నాలుగు ప్రావిన్స్‌లే కీలకం. పదిసంఖ్యకు మించని ప్రధాననగరాలున్న ఈఐర్లాండ్‌లో రాజధాని డబ్లిన్‌తోపాటుఇతర తొమ్మిది నగరాలే పర్యాటకానికి ప్రధాన వనరులుగా నిలిచాయి. ప్రపంచంలోని ఇతర అభివృద్ధి చెందిన చిన్నదేశాల తరహాలోనే ఐర్లాండ్ కూడా అనేక సవాళ్లు చవిచూసింది. కొవిడ్ మహమ్మారితోపాటు ఆర్థిక అవాంతరాలు కూడా దేశాన్ని పీడించాయి. దీనికితోడు విదేశాల నుంచి శరణార్థులుగాను, వలసలు వచ్చేవారు కూడా సంఖ్యాపరంగా పెరిగిపోయారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కూడా ఈ దేశ ఆర్థికవ్యవస్థపై ప్రభావాలను చూపించింది. వాస్తవానికి ఐర్లాండ్‌కు బయటినుంచి వచ్చేసవాళ్లే ఎక్కువ. కరోనా మహమ్మారి కాలంలో సంకీర్ణ ప్రభుత్వమే ప్రజలను కాపాడిందని ఉక్రెయిన్‌కు యుద్ధకాలంలోమద్దతునిచ్చిందని, జీవన వ్యయసంక్షోభాన్ని కూడా అధిగమించామని ప్రస్తుత ప్రధాని సైమన్ హ్యారిస్ తనవాదనగా చెపుతున్నారు. ఐర్లాండ్‌లో ప్రధాన సమస్యలను కొత్తనేతలు పరిష్కరించేందుకు మూడేమూడు కనిపిస్తున్నాయి. పక్కా గృహాలు, వలసల పర్యవేక్షణవిధానం, శిశుసంరక్షణ వంటివి ప్రధానంగా ఉన్నాదేశాన్ని గత 2010 నాటి ఆర్థిక సంక్షోభ సమస్యలు దరిచేరకుండా పటిష్టమైనవనరుల సమీకరణ చేసే నాయకులు రావాలని ఐర్లాండ్ ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా అధిగమించేందుకు రిజర్వుఫండ్‌ను కూడా సిద్ధంచేసుకున్న ఐర్లాండ్‌లో రానున్న ఎన్నికలు ఆదేశ రాజకీయ పార్టీలకు సవాళ్లుగా పరిణమించాయనే చెప్పాలి. నిజానికి 2010లో ఐర్లాండ్ జాతీయస్థాయిలో దివాలాపరిస్థితిని ఎదుర్కొన్నది. బ్యాంకుల వైఫల్యం కారణంగానే దేశంలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. ఇందుకోసం చేపట్టిన బెయిల్‌ఔట్ పథకంతో అంతర్జాతీయంగా ఆర్థికవనరులు సమకూర్చుకుని సంక్షోభాన్ని అధిగమించింది. 2013 నుంచి మళ్లీ సుసంపన్న దేశంగా నిలిచింది. రిపబ్లిక్ ఆఫ్ఐర్లాండ్‌గా ఉన్న ఈ చిన్న దేశం జిడిపి 423.5 బిలియన్ యూరోలు. జీవన వ్యయాన్ని సూచీగా తీసుకుంటే తలసరి 2198 డాలర్లుగా ఉంది. అలాగే ఐర్లాండ్‌లో తలసరి వేతనం 3010 డాలర్లు అని చెప్పుకోవచ్చు. అందువల్లనే ఇపుడు ఈమూడుపార్టీల్లో సంకీర్ణానికి ఓటు వేస్తారా లేక వామపక్ష కూటమి సిన్‌ఫీన్‌కే మొగ్గుచూపిస్తారా అన్నది ఈనెల 29వ తేదీన తేలిపోతుంది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాల్లో అస్థిరత లేని ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నట్లు స్పష్టం కావడంతో సంకీర్ణమే మళ్లీ పగ్గాలు చేపడుతుందని చెప్పవచ్చు. ●



సైమన్ హ్యారిస్

# అచ్ఛేదిన్ కాదు ఆకలి భారత్!

నాదెండ్ల శ్రీనివాస్

ఆకలి రక్కసి కబంధ హస్తాల్లోంచి స్వేచ్ఛను సాధించటమే ఇప్పుడు మన ప్రధాన కర్తవ్యం. భారత తొలి ఆహార, వ్యవసాయ శాఖామాత్యులు బాబూ రాజేంద్రప్రసాద్ 1947 ఆగస్టు 15న జాతికి ఇచ్చిన పిలుపు ఇది. కానీ స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు జరుపుకొంటున్న ఈనాటికీ ఆ భూతం బారినుంచి ఇండియా విముక్తి పొందలేకపోయింది. ఐర్లాండ్‌కు చెందిన కన్‌సర్న్ వరల్డ్‌వైడ్, జర్మనీకి చెందిన వెల్త్ హంగర్ లైఫ్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా 127దేశాల్లో చేసిన అధ్యయనం ఆధారంగా వెలువరించిన 19వ ప్రపంచ ఆకలి సూచీ-2024లో భారత్ 105వ స్థానంలోఉంది. ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలు మాత్రమే ఆందోళనకర విభాగంలో ఉండగా అందులో భారతదేశం కూడా ఉన్నది. గత రెండు దశాబ్దాలుగా పరిస్థితిలో కొంత మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ ఇంకా భారత్‌లో ఆకలి కేకలు తగ్గటం లేదని ఈ సూచీలో స్పష్టమైంది. 2030 నాటికి దుర్భర పేదరికాన్ని నిర్మూలించాలన్న లక్ష్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించకపోతే ఈ లక్ష్యాన్ని చేరుకోవటం కష్టసాధ్యమని నివేదిక వెల్లడించింది. ఈ పరిస్థితి ఇలాగే సాగితే మరికొన్ని శతాబ్దాలు పట్టే అవకాశం ఉందని తెలిపింది. దాదాపు ఎనిమిది దశాబ్దాల స్వపరిపాలన, అనేక పంచవర్షప్రణాళికలూ, వివిధ సంక్షేమ పథకాల తర్వాత మనం ఎక్కడున్నాం? ప్రపంచ దేశాలన్నింటిలో మనమే ప్రబలమైన ఆర్థికశక్తిగా ఎదగబోతున్నామని సగర్వంగా చాటుకుంటున్న మనం ఆత్మవంచన చేసుకుంటున్నామా? అనేవి నేడు ఈ సమయంలో ప్రతి భారతీయుడు ఆలోచించి భావితరాలకు బదులివ్వాల్సిన ప్రధాన ప్రశ్నలు. ఆధునిక ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకోవటంలో సగటు జీవికి ఆకలి, పేదరికం అడుగడుగునా అడ్డుపడుతున్నాయి. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలలో ఇవి ప్రధానమైనవి. ఇవి మానవాళి మనుగడకే పెను సవాళ్లు విసురుతున్నాయి. ఈ సమస్య కోట్లాది మంది ప్రజలను కనీస అవసరాలకు దూరం చేస్తోంది. పేదరికాన్ని 2030 నాటికి అంతం చేయాలని ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో పేర్కొన్నప్పటికీ నేడు అది నెరవేరే ఆనవాలు కనిపించటం లేదు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంక, అంతర్గత సంక్షోభాలను ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్, మయన్మార్‌తో పాటు నేపాల్ లాంటి మన పొరుగు దేశాలు ఈ సూచీలో భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉన్నాయి. ఈ సూచీలో భారత్‌ను 29.3 స్కోర్‌తో ఆందోళనకర విభాగంలో చేర్చారు. ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలు మాత్రమే ఆందోళనకర విభాగంలో ఉండగా ఇందులోభారత్ ఒకటి. అయితే అశాస్త్రీయ విధానాల్లో అధ్యయనం ద్వారా క్షేత్రస్థాయి వాస్తవాలకు ఆ నివేదిక అద్దంపట్టటం లేదని కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేస్తుంది. ప్రజల్లో పోషక విలువలను ఇనుమడింపజేస్తూ, వారి జీవన ప్రమాణాల వృద్ధికి బాటలు పరవటం పాలకుల విధి. ఆ మేరకు దిశానిర్దేశం చేస్తున్న 47వ రాజ్యాంగ అధికరణ స్ఫూర్తికి మన్నన దక్కితేనే అన్నమో రామచంద్రాఅంటూ అలమటిస్తున్న అభాగ్యు లకు స్వాంతన లభించి, ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఆసేతుహిమా చలం 80 కోట్లమందికి పైగా క్రమం తప్పకుండా ఆహారధాన్యాలు చేరుతున్నట్లు సర్కారీ లెక్కలు సాక్ష్యమిస్తున్నాయి. అన్నార్తులకు అంత చక్కగా తోడ్పాటు, మానవీయ సహాయం లభిస్తుంటే దేశంలో ఇంకా ఆకలి చావులు ఎందుకు సంభవిస్తున్నాయి? ప్రజాపంపిణీ వ్యవస్థలోని లోపాలతో లబ్ధిదారులకు చేరాల్సిన ఆహారధాన్యాలు పక్కదారి పడుతున్నాయని పార్లమెంటరీ స్థాయీసంఘం ఇటీవల ఆక్షేపించింది. ఎఫ్‌సిఐ గోదాముల్లో గడచిన మూడేళ్లలో 10వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యపురాశులు పాడైపోవటాన్ని అది ఎత్తి చూపింది. పస్తులతో జనం అల్లాడుతున్నా, దేశంలో తిండి గింజల వృథాను అరికట్టటానికి ప్రభుత్వం శ్రద్ధ వహించటం లేదని విమర్శించింది. సామాజిక భద్రతా కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాలపై 2030 వరకు



ఏడాదికి 5.5లక్షల కోట్ల రూపాయల చొప్పు న భారతదేశం వెచ్చిస్తేనే ఆకలికోరల్లోంచి బయట పడగలుగుతుందనిఐరాస గతంలో సూచించింది. ఒక దేశంలో తక్కువ ఆదాయం, నిరుద్యోగం, అధిక, జనాభా, వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఆర్థికవ్యవస్థ, ఆర్థిక అసమానతలు, వనరుల అల్పవినియోగం, అల్పవేతనాలు, పౌర భాగస్వామ్యం లోపం, సంక్షేమ పథకాల వైఫల్యం లాంటిఅంశాలు ఇప్పటి వరకు పేదరికానికి ప్రధాన కారణమని దారిద్ర్యరేఖను నిర్వచించిన ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. భారత్‌లోమెజార్టీ మధ్యతరగతి కుటుంబాల్లో ఇంటి పెద్ద సంపాదనే కుటుంబ సభ్యులందరికీ ఆహార సముపార్జనకు సాధనం. ఆయనే ఉపాధి కోల్పోవటంతో పేదలతో పాటు మధ్యతరగతికుటుం బాలు సైతం ప్రభుత్వ రేషన్‌తో కాలంగడిపే పరిస్థితి నెలకొంది. చాలా కుటుంబాలు ఆకలి, అర్ధాకలితో పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలతో రోడ్డున పడ్డారు. ఇది వారి ఆహార, ఆరోగ్య సంరక్షణపై తీవ్రప్రభావం చూపింది. భారత్‌లో ఆకలి కేకలకు ఆకలిసూచీ చెప్పిన కారణాలను చూస్తే, భారత్‌లో ఆహార వినియోగంపై ఆధ్యాత్మిక ప్రభావం ఎక్కువగా ఉంది. కొన్ని ఆహార పదార్థాలపై నిషేధం ఉన్నది. బాలింతలు, గర్భిణులకు సరైన ఆహారం అందటంలేదు. పౌష్టికాహారంఅందించటంలో అన్ని ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఆహార సముపార్జన మరింత ఖరీదైపోయింది. ప్రాణాధార ఆహారాలపై పన్నుల ప్రభావం పడుతోంది. ఎస్సీ, ఎస్టీలు తీసుకునే ఆహారం పై నియంత్రణ, కొన్ని ప్రాంతాల్లో నిషేధం ఉంది. మన దేశంలో వలస కార్మికుల సమస్యలు వర్ణనాతీతం అని చెప్పవచ్చు. ప్రపంచాన్ని అభివృద్ధి పథంలో నడిపించటం కోసం మొదట చేయాల్సిన పని దారిద్ర్యాన్ని నిర్మూలించటం. ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపర్చుకోవాలి. అభివృద్ధిని పరు గులు పెట్టించటంతో పాటు అన్నివర్గాలకు సమానంగాఅందే విధంగా కృషి చేయాలి. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటంతో పాటు సాధికారిక కార్యక్రమాలకు నాందిపలకాలి. ముఖ్యంగా ప్రజల జీవనప్రమాణాల పెంపుకై వ్యవసాయం, సామాజిక రంగం, ఉపాధికల్పన వంటి రంగాలపై పెద్ద ఎత్తున ఖర్చుచేయాలి. అందరికీ సమానంగా విద్య, వైద్య సౌకర్యాలు అందరికీ అందుబాటులో ఉండే వాతావరణం సృష్టించాలి. లింగ భేదం లేకుండా మహిళలకు ఆర్థిక రక్షణ కల్పించే ప్రత్యేక విధానాలను తీసుకురావాలి. వారికి ఆర్థిక స్వావలంబన కల్పించాలి. భారత్ వంటి దేశాల్లోవ్యవసాయానికి తగిన ప్రాధాన్యత నివ్వటం తప్పనిసరి. ఈ రంగంలో సాధించే అభివృద్ధి వల్ల రెండింతలు పేదరికం తగ్గుతుందనే ఆర్థికవేత్తల అంచనాలున్నాయి. ఇప్పటి వరకు దేశంలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలను పటిష్ఠంగా అమలుపరచాలి. నైపుణ్యాల కల్పన, యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించటంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి. దానికై సాంకేతిక పరిజ్ఞానాన్ని కొత్తపుంతలు తొక్కించటంతో పాటు పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి పెట్టాలి. పర్యావరణానికి హాని కలిగించని సుస్థిరాభివృద్ధి చర్యలకై ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలి. ప్రపంచ దేశాలు ఆర్థికాభివృద్ధితో పాటు మానవాభివృద్ధి దిశగా సమగ్ర కార్యాచరణ రూపొందించాలి. పౌర సేవల వినియోగానికై ప్రతి ఒక్కరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించే వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి. ఐరాసతో పాటు ప్రపంచ బ్యాంకు గ్రూపు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వంటివి పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు ఆయా దేశాలకు తోడ్పాటు అందించాలి. అప్పుడే నేటి సంక్షోభానికి చరమ గీతం పాడటంతోపాటు పేదరికం అంతంఅవుతుంది. సాగుభూములు తరిగిపోతూ, అన్నదాతలు అంతకంతకూ సమస్యల ఊబిలో మునిగిపోతూ దేశీయంగా వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రైతుల కడగండ్లు తీర్చి ప్రభుత్వం వారికి అండగా నిలిస్తేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను జోరెత్తిస్తూ, అర్హతలకు తగిన ఉపాధి అవకాశాలను కల్పిస్తూ జనావళి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొడుగుపట్టాలి. పార్లమెంటరీ స్థాయీసంఘం సూచించినట్లుగా ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ఠీకరించటమూ కీలకమే. సంక్షేమం, ఉపాధి కల్పనలను జోడుగుర్రాలుగా పరుగుతీయిస్తేనే జాతిజవజీవాలను తోడేస్తున్న ఆకలిసమస్యకు పరిష్కారం లభిస్తుంది. ●

# ట్రంప్ హత్యకు ఐఆర్జీసీ కుట్ర!



**వాషింగ్టన్, నవంబరు 9:** అమెరికాకు కాబోయే కొత్త అధ్యక్షుడిపై మూడోసారి హత్యాయత్నం జరిగిందా అంటే ఔననే సమాధానాలు వస్తున్నాయి. ఇరాన్‌దేశీయులకు సంబంధించి స్థిరాస్తి ప్రాంతంనుంచి ట్రంప్‌పై దాడికి కుట్రజరిగిందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ఈ కుట్రలో భాగస్వాములని అధికారులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా జులైలోనే ఒకసారి ట్రంప్ చెవిమీదుగా బుల్లెట్ దూసుకువెళ్లింది. ఆ తర్వాత ట్రంప్ గోల్ఫ్‌కోర్టువద్ద మరో హత్యాయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇపుడు ఇరాన్‌ప్రమేయంతో హత్యాయత్నం జరుగుతున్నట్లు అమెరికా పోలీసులు అనుమానిస్తున్నారు. జనవరిలో శ్వేతసౌధంలోనికి వస్తున్న ట్రంప్‌పై తాజాగా మూడోసారి జరిగిందని అంచనా.

గత అక్టోబరు ఏడో తేదీ ట్రంప్ హత్యకు ఈ ఇరాన్ దేశస్తులున్న ప్రాంతంనుంచే హత్య చేయాలని భావించినట్లు తేలింది. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ ఫర్హాద్‌షాకేరి ఈ హత్యలో భాగస్వామి అని తేల్చింది. 51 ఏళ్ల షకేరీ అమెరికా అధికారుల విచారణలో తనకు ట్రంప్‌ను హత్య చేయాలన్న ఉద్దేశ్యం లేదని, ఐఆర్‌జిసి నిర్ణయించిన గడువులోపు చేయాలని అనుకోలేదని వాంగ్మూలం ఇచ్చాడు. అయితే ఇరాన్ ఈ ఆరోపణలు కొట్టివేసింది. జస్టిస్ డిపార్టుమెంట్ మాత్రం ఒక క్రిమినల్ నెట్‌వర్క్ సాయంతో ఇరాన్ ఈ హత్యకు కుట్రపన్నిందని, తన లక్ష్యఛేదనకోసం ఇప్పటికే క్రిమినల్ గ్యాంగులను ఏర్పాటుచేసిందని వారిలో ప్రెసిడెంట్ ఎలక్ట్ ట్రంప్ కూడా ఉన్నారని అటార్నిజనరల్ మెర్రిక్ బి గార్లాండ్ చెప్పారు. ఐఆర్‌జిసిని అమెరికా నిషేధిత జాబితాలో ఉంచింది. ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఎఫ్‌బిఐ డైరెక్టర్‌క్రిష్టఫర్ రే మాట్లాడుతూ ఈ ఆరోపణలను బట్టిచూస్తే ఇరాన్ ఇప్పటికీ అమెరికాపౌరులనే టార్గెట్‌చేసినట్లు తెలుస్తోందని, ఇరాన్‌ను విమర్శించేవారిని లక్ష్యంగా చేసుకుందని అన్నారు. ఇందుకోసం క్రిమినల్స్ నెట్‌వర్క్‌తో ఇరాన్‌చేతులు కలిపిందని అటార్నీ జనరల్ ఆరోపించారు. అమెరికా గడ్డపైనే దేశ ప్రముఖులను మట్టుపెట్టే కుట్రలుచేస్తోందని, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌కూడాప్రకటించారు. చిన్నతనంలోనే షకేరి అమెరికాకు వచ్చేసారని, 2008లో మళ్లీ రప్పించారని, దొంగతనంకేసులో అరెస్టు అయ్యాడని తేలింది. ప్రస్తుతం షకేరి ఇరాన్‌లోనే ఉన్నట్లు ప్రాసిక్యూటర్లు భావిస్తున్నారు. న్యూయార్క్‌లోనే ఇద్దరిని కిరాయికి తీసుకున్నాడని, వారిని గతంలో జైలులోనే కలిసినట్లుఅధికారులు చెప్పారు. ఇరాన్ సంతతికి చెందిన అమెరికానివాసిని హత్యచేయాలని నిర్ణయించినట్లు తేలింది. ఇరాన్‌ప్రభుత్వాన్ని ఈ టార్గెట్ వ్యక్తి బహిరంగంగానే విమర్శించినందుకు హత్యచేయాలనే నిర్ణయించినట్లు అమెరికా అధికారులు తేల్చారు.



## ట్రంప్‌కు ఉక్రెయిన్ అధ్యక్షుని ఫోన్‌కాల్

### అక్కడే మస్క్‌తో కూడా మాట్లాడిన జెలెన్‌స్కీన

**న్యూయార్క్, నవంబరు 9:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన రిపబ్లికన్ నేత మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విజయం వెనక అపర కుబేరుడు ఎలాన్‌మస్క్ పాత్ర ఎంతో ఉంది. ట్రంప్‌ప్రచారానికి భారీ విరాళాలివ్వడమేకాక ర్యాలీల్లోకూడా పాల్గొని ఓటర్లను చైతన్యపరిచాడు. ఈ క్రమంలోనే ట్రంప్ కార్యవర్గంలో మస్క్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు బలంగా మరో వార్త బయటికి వచ్చింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడుతుండగా ఆకాల్‌లో మస్క్ కూడా చేరినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో ఎలాన్ మస్క్ ఫ్లోరిడాలోని ట్రంప్ నివాసంలో ఆయనతో కలిసే ఉన్నారు. ఆ సమయంలో ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌ను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఫోన్‌చేసి అభినందించారు. ఇద్దరూ మాట్లాడుతుండగా ట్రంప్ మధ్యలో ఫోన్‌ను ఎలాన్ మస్క్‌కు ఇచ్చినట్లు తెలుస్తోంది. జెలెన్‌స్కీతో మాట్లాడమని స్పేస్ ఎక్స్ అధినేతను కోరినట్లు సమాచారం. దీనితో మస్క్ కూడా జెలెన్‌స్కీతో కొంతసేపు మాట్లాడినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెల్లువలా వచ్చాయి. ఉక్రెయిన్‌లో స్టార్‌లింక్ సేవలు కొనసాగిస్తానని మస్క్ జెలెన్‌స్కీకి చెప్పినట్లు తెలుస్తోంది. సుమారు అరంగటపాటు ఈ ముగ్గురు మాట్లాడుకున్నారని వార్తలు వచ్చాయి.

ఉక్రెయిన్‌కు అండగా ఉంటానని ట్రంప్ ఈసందర్భంగా హామీ ఇచ్చినట్లుకూడా వార్తలువచ్చాయి. ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్ యుద్ధాలను ప్రస్తావిస్తూ తాను యుద్ధాలను ప్రారంభించనని కానీ వాటిని ముగించేందుకు సాయంచేస్తా అని అన్నారు. అంతకుముందు రష్యా ఉక్రెయిన్ సంఘర్షణలనుంచి ఆయన పలుపర్యాయాలు స్పందించారు. తాను అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే ఉద్రిక్తతలు ముగిస్తానన్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో జెలెన్‌స్కీ న్యూయార్క్ పర్యటన సందర్భంగా ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే.

## కోల్‌కతా వద్ద పట్టాలు తప్పిన సికింద్రాబాద్, షాలిమార్ ఎక్స్‌ప్రెస్

**కోల్‌కతా, నవంబరు 9:** సికింద్రాబాద్,షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం తప్పింది. ఈ వీక్లీ స్పెషల్ రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని సౌత్ ఈస్టర్న్‌రైల్వే సిపిఆర్ఒ వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్పూర్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు మధ్య ట్రాక్ నుంచి వెలుపలి ట్రాక్‌కు మారుతుండగా ప్రమాదవశాత్తు మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వీటిలో రెండు ప్రయాణికుల బోగీలు కాగా ఒక పార్సిల్ వ్యాన్ అని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికులను బస్సుల్లో కోల్‌కతాకు తరలించే ఏర్పాట్లుచేస్తున్నారు.

# క్వెట్టా రైల్వేస్టేషన్‌లో పేలుడు



### 25 మంది మృతి, 46 మందికి గాయాలు

**ఇస్లామాబాద్, నవంబరు 9:** పాకిస్థాన్ రైల్వే స్టేషన్‌లో సంభవించిన భారీపేలుడులో మృతుల సంఖ్య మరింతగాపెరుగుతోంది. క్వెట్టా రైల్వే స్టేషన్ మొత్తం ఇపుడురక్తంతో తడిసి పోయింది. మృతుల సంఖ్య 25కి చేరింది. క్షతగాత్రుల్లో మరికొందరిపరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని అక్కడి అధికారులు తెలిపారు. క్వెట్టా రైల్వేస్టేషన్ సమీపంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి స్టేషన్ పైకప్పు ఎగిరిపడింది. ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ప్రయాణీకులు చెల్లాచెదురయిపోయారు. రైల్వేస్టేషన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫాంనుంచి పెషావర్‌కు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఈ పేలుడు జరిగిందని పోలీసులు తెలిపారు. బెలూచ్ లిబరేషన్ ఆర్మీ ఈ పేలుడు జరిపింది తామేనని సమర్థించుకుంది. ఎస్ఎస్‌పి ఆపరేషన్స్ ముహ్మద్ బలోచ్ మాట్లాడుతూ ఈపేలుడులో ఇప్పటివరకూ 25 మంది మృతిచెందారని, మరింతగా పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది సైనికులే ఉన్నారు. ఆర్మీ లక్ష్యంగాచేసుకుని ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన విధానం బట్టి ఆత్మాహుతి దాడిగా నిర్ధారణకు వచ్చారు. మృతులతో పాటు మరో 46 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో 14 మంది సైనికులున్నారని పోలీసులు తెలిపారు. రైల్వేస్టేషన్ బుకింగ్ ఆఫీస్‌వద్ద ఈ పేలుడు సంభవించింది. పోలీస్ అధికారులు తక్షణమే ఆ ప్రాంతానికిచేరుకుని గాయపడిన వారిని క్వెట్టాకు తరలించారు. వెంటనే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి ఆసుపత్రులకు అదనపు సిబ్బందిని పంపించారు. ఇన్‌ఫ్యాంట్రీ స్కూలునుంచివస్తున్న ఆర్మీ సిబ్బంది టార్గెట్‌గా ఈ పేలుడు జరిగిందని ఐజి మౌజ్జమ్ జా అన్సారిచెప్పారు. బెలూచిస్తాన్ సీఎం సర్ఫ్ రాజ్ బుగ్తి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించి ఈ దాడి అత్యంత హేయకరమని, అమాయక పౌరులను బలిచేస్తున్నారని చెప్పారు. ఇదే తరహాలో మూడునెలల క్రితం దాడుల పరంపర కొనసాగింది. పోలీస్ స్టేషన్లు, హైవేలపై బెలూచిస్తాన్‌లలో జరిగిన దాడుల్లో 73 మంది చనిపోయారు.

## గురుపత్వంత్ సింగ్ పన్ను బెదరించాడు

### వెల్లడించిన మీడియా సంస్థ ఆస్ట్రేలియా టుడే

**న్యూఢిల్లీ, నవంబరు 9:** వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ తమను బెదిరించాడని మీడియా సంస్థ ఆస్ట్రేలియా టుడే వెల్లడించింది. అతడితో పాటు ఇతర వేర్పాటువాదుల నుంచి తాము బెదిరింపులను ఎదుర్కొన్నట్లు ఆ సంస్థ ఎడిటర్ జితార్థ్ జై భరద్వాజ్ పేర్కొన్నారు. యుఎస్, కెనడాలో కవరేజీ చేసినందుకు తమ ఫొటోలను పన్నూ ఆన్‌లైన్లో ఉంచాడని ఆరోపించారు. తమకు హానీతలపెట్టమని అతడి మద్దతుదారులను ఉసిగొల్పాడంటూ ఆందోళన వ్యక్తంచేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ ప్రెస్‌మీట్‌ను కవర్ చేసిన అనంతరం ఆస్ట్రేలియా టుడే మీడియాసంస్థ కెనడాలో నిషేధం ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆ సంస్థ సామాజిక మాధ్యమ హ్యాండిళ్లను, కొన్ని పేజీలను కెనడా స్తంభింపచేసింది. అవరోధాలకు అధైర్యపడకుండా ముఖ్యమైన కథనాలు, గొంతుకలను ప్రజలకు అందించాలనే మాలక్ష్యంపై మేం స్థిరంగాఉన్నాం. మాకు లభించిన మద్దతు స్వేచ్ఛాయుత మీడియా ప్రాముఖ్యతను చెపుతోంది. పారదర్శకత, కచ్చితత్వంతో కూడిన కథనాలను అందించే హక్కుకోసం మేం ప్రయత్నిస్తూనే ఉంటాం అని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే కెనడా చర్యను భారత్ తప్పుపట్టింది.

## రైలు బోగీలమధ్య నలిగి చనిపోయిన కార్మికుడు



**పాట్నా, నవంబరు 9:** రైలు కోచ్‌లమధ్య నలిగి ఒక రైల్వే కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. బీహార్‌లోని బెగుసరాయ్ లోని బరౌని జంక్షన్‌లో శనివారం ఈఘటన జరిగింది. సోన్‌పూర్ రైల్వే డివిజన్‌పరిధిలోని స్టేషన్‌లోపనిచేస్తున్న అమర్ కుమార్ రావు శనివారం ప్లాట్‌ఫామ్ ఐదుపై విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆ సమయంలో లక్నో బరౌనీ ఎక్స్‌ప్రెస్‌రాగా రైలు కప్లింగ్‌లను తెరిచేం దుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో రైలు అనూహ్యంగా రివర్స్ రావడంతో రెండు కోచ్‌ల మధ్య ఆతడు ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తును ప్రారంభించారు.

## నీట్ విద్యార్థినిపై టీచర్ల లైంగిక దాడి



**కాన్పూర్, నవంబరు 9:** నీట్‌పరీక్షలకు శిక్షణకోసం వచ్చిన మైనర్ యువతిపై టీచర్లే లైంగిక వేధింపులకు పాల్పడిన వైనం వెలుగులోకి వచ్చింది. ఈఘటనకు సంబంధించి కొద్దికాలం క్రితమే ఒక టీచర్‌ను అరెస్టుచేయగా రెండో టీచర్‌ను కూడా అరెస్టుచేసిన పోలీసులు మొత్తం వివరాలు వెల్లడించారు. మరో విద్యార్థినిని లైంగికంగా వేధిస్తున్న దృశ్యాలు సిసిటివి ఫుటేజిలో రావడంతో పోలీసులు వెంటనే వలపన్ని పట్టుకున్నారు. బాధితురాలు ధైర్యంచేసి ఫిర్యాదుచేయడంతో ఇద్దరు టీచర్లు ఇపుడు కటకటాలు లెక్కిస్తున్నారు. నిందితులు ఇద్దరూ కోచింగ్ సెంటర్‌లో శిక్షకులనని తేలింది. బయాలజీ టీచర్ సాహిల్ సిద్దికీ (32) ఆ విద్యార్థినిని ఇంటికి పార్టీ ఉంది రావాలని ఆహ్వానించాడు. సిద్దికీ ఆమెకు జ్యూస్ ఇచ్చి తాగించి ఆతర్వాత అత్యాచారంచేసి వీడియో చిత్రీకరించాడు. అలాగే మరో కెమిస్ట్రీ టీచర్ 39 ఏళ్ల వ్యక్తి వికాస్ పోర్వాల్‌కూడా అలాగే పార్టీ అని చెప్పి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఆసమయానికి విద్యార్థిని మైనర్‌కావడం గమనార్హం. హోలీపండుగరోజున ఆ బాలిక వారి తల్లితండ్రుల వద్దకు వెళితే సిద్ధికీ ఫోన్‌చేసి వెనక్కిరావాలని లేదంటే తల్లితండ్రులను లేపేస్తానని బెదిరించాడని బాలిక తెలిపింది. మరో స్టూడెంట్‌పై లైంగిక హింసకు పాల్పడుతున్న దృశ్యాలు వైరల్ కావడంతో సిద్దికి ఘోరాలు బయటపడ్డాయి.

అయితే అరెస్టు అయిన ఆతడు బెయిల్‌పై విడుదలయ్యాడు. దీనితో ఆ విద్యార్థినికి ధైర్యం వచ్చి పోలీస్ ఫిర్యాదుచేసింది. సిద్దికీ, పోర్వాల్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుచేసామని తెలిపారు. ఎసిపి అభిషేక్ పాండే మాట్లాడుతూ నిందితులు విద్యార్థినిని వేరువేరు సందర్భాల్లో అత్యాచారం చేసారని, కాగా ఆమె మైనర్ అయినందున ఆమె వివరాలు చెప్పలేమని, పోక్సో కేసుకూడా నమోదుచేసినట్లు తెలిపారు.

## ఎంపి పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ బెదరింపులు



**న్యూఢిల్లీ, నవంబరు 9:** బీహార్‌లోని పూర్ణియా స్వతంత్ర ఎంపి పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ మరోసారి బెదిరింపులు వచ్చాయని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఎంపీని చంపేందుకు ఇప్పటికే ఆరుగురు వ్యక్తులను పురమాయించామని, ఇదిగో ఈ తుపాకీతోనే అంతంచేస్తామంటూ బెదిరించినట్లు యాదవ్ చెప్పాడు. ఈమేరకు పప్పుయాదవ్ పర్సనల్ సెక్రటరీ మహ్మద్ సిద్ధిఖ్ ఆలమ్‌కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తి వాట్సాప్ సందేశం పంపించాడు. టర్కీలో తయారైన ఒక పిస్తోల్ ఫోటోను కూడా షేర్‌చేసాడు. ఎంపీని ఈ రైఫిల్‌తోనే చంపుతారని అందులో పేర్కొన్నాడు. దీనితో ఆయన ఢిల్లీలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసారు. ఈనెల ఏడో తేదీ ఉదయం 2.25 నుంచి 9.49 గంటలమధ్య ఈ సందేశాలు వచ్చినట్లు తెలిపారు. గతంలోకూడా పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. గతనెల 28న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఎంపిచరెప్పారు. చాలాసార్లు ఇలాగే కాల్స్ వచ్చాయన్నారు. అయితే ఆ కాల్స్‌చేసిన వ్యక్తిని ఢిల్లీకి చెందిన మహేశ్‌పాండేగా గుర్తించి ఆతడిని ఈనెల రెండోతేదీనే అరెస్టుచేసారు. అయినా కూడా మళ్లీ పప్పుయాదవ్‌కు బెదిరింపు కాల్స్‌రావడం గమనార్హం.

## జార్ఖండ్ రాష్ట్రాన్ని బిజెపి రెండు దశాబ్దాలకు సరిపడా పిండేసింది


### సిఎం హేమంత్ సోరెన్



వనరులు లేకుండా చేసి పేద రాష్ట్రాల నడ్డి విరిచిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాష్ట్రాన్ని బిజెపి రెండు దశాబ్దాలకు సరిపడా పిండేసిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి బిజెపి పలు ప్రయత్నాలు చేసిందని, అవి బెడిసికొట్టడంతో తనపై కుట్రపని జైలుకు పంపించిందని సోరెన్ ఆరోపించారు. బిజెపి చేసే విభజన రాజకీయాలు రాష్ట్ర ప్రగతిని ఆపలేవని అన్నారు. హిందూ, ముస్లిం పోలరైజేషన్, మత విద్వేషాలు, విభజన రాజకీయాలు మినహా బిజెపికి మరో అజెండా లేదని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి పదేపదే లేఖలు రాసినా కేంద్రం నుంచి రావాల్సిన రూ.1.36 లక్షల కోట్ల బొగ్గు బకాయిలు చెల్లించలేదని, వాటినిఎలా పొందాలో తమకు తెలుసని ఆయన పేర్కొన్నారు. మణిపూర్‌లో కంటే ఝార్ఖండ్‌లో గిరిజనుల పరిస్థితి దారుణంగా ఉందని ప్రధాని చెప్పే మాటలే వారి కుట్రపూరిత ఆలోచనలను తెలియజేస్తున్నాయన్నారు. తమ డబుల్ ఇంజిన్ రాష్ట్రంలో ఏం జరుగుతోందో కూడా ప్రధాని గమనించడంలేదని విమర్శించారు. ఒక గిరిజన సిఎం ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఉండటాన్ని బిజెపి జీర్ణించుకోలేకపోతోందని సోరెన్‌మండిపడ్డారు. రాష్ట్రంలో నెలలతరబడి ఎన్నికల ప్రచారాలు చేస్తున్న సిఎంలు వారి రాష్ట్రాల పరిస్థితులను ఎందుకు పట్టించుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఝార్ఖండ్‌లో చొరబాటుదారుల గురించి మాట్లాడే కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ సొంత పార్టీ నేతలు చేసే అవినీతిని, అక్రమాలను ఎందుకు విస్మరిస్తున్నారని సోరెన్ ప్రశ్నించారు. వ్యాపారుల పార్టీగా పేరుపొందిన బిజెపి సిబిఐ, ఇడి వంటి కేంద్ర ఏజెన్సీలను నియంత్రిస్తోందని మండిపడ్డారు.

గుజరాత్‌లోని ఓడరేవుల్లో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకోవడంపై ప్రధాని ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ రాష్ట్రంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలుచేయాల్సిన అవసరం లేదని అన్నారు. 81 అసెంబ్లీ స్థానాలున్న ఝార్ఖండ్ అసెంబ్లీకి నవంబర్ 13న తొలివిడత, నవంబర్ 20న రెండోవిడత పోలింగ్ జరగనుంది. నవంబర్

# కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిజం



### పిస్తోళ్లతో అమాయకులను చంపుతున్న ఉగ్రవాదులు

### 1990 తరహాలో ఉగ్రదాడులకు పాక్ కుయుక్తులు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కొత్త తరహా దాడులకు పాల్పడుతూ భద్రతా బలగాలకు సవాల్ విసురుతున్నారు. రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు తీరాక పరిస్థితులు కుదుటపడుతాయని భావించిన భద్రతా బలగాలకు ఉగ్రవాదులు వరుసగా చేస్తున్న దారుణాలు కొత్త సవాళ్లు విసురుతున్నారు. కాశ్మీర్ టైగర్స్ పేరిట కొత్తగా జమ్మూ కాశ్మీర్‌లో పుట్టుకొచ్చిన ఉగ్రవాద సంస్థ ఈ ఘోరాలకు తామే కారణమని చెబుతుండడం గమనార్హం. 1990 దశకంలో ఇదే తరహాలో పాక్ ఉగ్రవాదులు కాశ్మీర్ లోయలో మారణకాండను సృష్టించి కాశ్మీర్ పండిట్లతో పాటు మైనారిటీ హిందువులను ఊచకోత కోయగా ఆ తరువాత భద్రతా బలగాలు ఉగ్రవాదులపై వరుసదాడులకు పాల్పడి పరిస్థితులను అదుపులోకి తేవడం విదితమే. కొన్నేళ్లుగా కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులను వరుసగా ఏరివేస్తుండడంతో పాటు అనేక మందిని అరెస్టు చేసిన భద్రతా బలగాలు టెర్రరిజంపై పైచేయి సాధించగా కొత్తగా పుట్టుకొచ్చిన హైబ్రీడ్ ఉగ్రవాదం పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. జమ్మూ కాశ్మీర్‌ను తమ దేశంలో విలీనం చేసుకోవాలని 77 ఏళ్లకు పైగా పాక్ చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు నేటికీ కొనసాగుతుండడం ఒక ఎత్తయితే ఇందు కోసం ఏటా 20 వేల వేల కోట్ల రూపాయల నిధులను ఉగ్రవాదులకు అందిస్తూ కాశ్మీర్‌లో అమాయకులను, భద్రతా బలగాలను అన్యాయంగా పొట్టనపెట్టుకుంటుండడం మరో దారుణంగా చెప్పాలి. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు దాటిన తరువాత కూడా పాక్ తన వక్రబుద్ధి మార్చుకోలేదు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 ఉండాల్సిందేనంటూ భారత్‌లో వ్యాపార సంబంధాలు రద్దు చేసుకున్న కారణంగా పాక్‌లో చక్కెర, పెట్రోల్ సహా అనేక నిత్యావసర సరుకుల ధరలు మండిపోతుండడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. తమ దేశంలో ఇన్ని సమస్యలు వున్నా కూడా పాక్ కాశ్మీర్‌లో మారణహోమం సృష్టిస్తూనే వుండడం, ఈ విషయంలో చైనా మద్దతు తెలుపుతుండడం మరో విశేషం. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులపై భద్రతా బలగాలు పైచేయి సాధించిన తరువాత కొన్ని నెలలుగా హైబ్రీడ్ పేరిట కొత్త తరహా ఉగ్రవాదం అక్కడ పురుడు పోసు కుంది. ఇదివరకటిలా ఎకె 47, ఎకె 57, ఇన్సాస్ వంటి మారణాయుధాలు కాకుండా పిస్తోళ్ల వంటి చిన్న ఆయుధాలను పార్ట్ టైం ఉగ్రవాదులను ఎంపిక చేసుకుని వారికి అప్పగించి అమాయకులను, వలస జీవులను, స్థానిక పౌర అధికారులను చంపడం లక్ష్యంగా పెటుకున్న పాక్ ఉగ్రవాదులు ఈ క్రమంలో గడచిన మూడు నెలల వ్యవధిలో 50 మందికి పైగా భద్రతా బలగాలు, వలస కార్మికులు, పౌర అధికారులను పొట్టన పెట్టుకుంది. హైబ్రీడ్ టెర్రరిస్టులు అంటే వీరు పోలీసు నిఘాలో కానీ వాంటెడ్ జాబితాలో కానీ వుండరు. సాధారణ పౌరుల్లానే సామాన్య జీవితం గడుపుతారు.

అయితే ఉగ్రవాదులకు సానుభూతిపరులుగా వుంటారు. ఇప్పటి వరకు ఎక్కడా వీరిపేర్లు ఉగ్రవాదుల జాబితాల్లో వుండవు. ఇలాంటి వారిని కాంట్రాక్ట్‌పై నియమించుకుంటున్న ఉగ్రవాద సంస్థలు ఒక్కో హత్యకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇస్తున్నాయి. పార్ట్‌టైం ఉగ్రవాదులు ఒకటి లేదా రెండుసార్లు దాడులకు పాల్పడి తమ టార్గెట్ పూర్తి చేసిన తరువాత మళ్లీ సామాన్యుల్లా ప్రజల్లో కలిసిపోతున్నారని భద్రతా బలగాలకు సమాచారం అందింది. 1990లో కాశ్మీర్‌లోయలో మారణకాండ సృష్టించిన తరహాలోనే మరోసారి అక్కడ అమాయకులను చంపాలని పాక్ ఉగ్రవాద సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయని భద్రతా బలగాలకు సమాచారం అందిందింది. అటువంటి దారుణ పరిస్థితులను మరోసారి పునరావృత్తం చేసి కాశ్మీర్ లోయలో కేవలం పాక్ సానుభూతిపరులు తప్ప ఇతరులు లేకుండా చేయాలన్నది పాక్ లక్ష్యంగా కనిపిస్తోందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. తాజా ఘటనల నేథ్యంలో ఉగ్రవాద సానుభూతిపరులపై భద్రతా బలగాలు దృష్టి సారించాయి. ఇప్పటికే వెయ్యి మందికి పైగా సానుభూతిపరులను అదుపులోకి తీసుకుని విచారించసాగాయి

**ఆక్రమిత కాశ్మీర్ నుంచి డ్రోన్ల ద్వారా పిస్తోళ్లు, చిన్న ఆయుధాలు**

కాగా కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిస్టులకు కావాల్సిన పిస్తోళ్లు, చిన్నపాటి ఆయుధాలను పాక్ ఉగ్రవాద సంస్థలు ఆక్రమిత కాశ్మీర్ నుంచి డ్రోన్ల ద్వారా జారవిడుస్తున్నట్లు భద్రతా బలగాలు పసిగట్టాయి. ఈ వ్యవహారం రాత్రి వేళల్లో సాగుతుందని కూడా భద్రతా బలగాలు గుర్తించాయి. భూమార్గంలో ఉగ్రవాదులకు ఆయుధాలను అందించడం కష్టంగా మారడంతోనే డ్రోన్ల ద్వారా ఉగ్రవాద సంస్థలు ఆయుధాలను జార విడుస్తున్నాయని తేలింది. గడచిన కొద్ది రోజులుగా కాశ్మీర్ లోయలో ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఉగ్రవాదుల వద్ద భారీ సంఖ్యలో పిస్తోళ్లతో పాటు చిన్నపాటి గ్రేనేడ్లు లభించాయి.

## జార్ఖండ్ సిఎం సహాయకుడి ఇంట్లో ఆదాయపన్ను శాఖ సోదాలు!




**రాంచీ, నవంబర్ 9:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి, జెఎంఎంనేత హేమంత్ సోరెన్ సహాయకుడు సునీల్ శ్రీవాత్సవ ఇంట్లో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించింది. రాంచీ, జంషెడ్‌పూర్‌లలో జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నెల 13, 20వ తేదీల్లో రెండు దశల్లో ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దాంతో జెంఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడి కూటమికి బిజెపి నేతృత్వంలోని ఎన్డీయేకు మధ్య రాజకీయంగా వాడి వేడి వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో సిఎం సన్నిహితుడి ఇంట్లో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కొద్దినెలల క్రితం సోరెన్ జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. జైలుకు వెళ్లడానికి ముందు ఆయన సిఎం పదవికి రాజీనామా చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత మళ్లీ ఆ బాధ్యతలు స్వీకరించారు. మరోసారి అధికారాన్ని దక్కించుకునేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# విసిఐ అనుమతి రాకపోతే 70 మంది పశు వైద్య విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం



**గరివిడి, (విజయనగరం), నవంబర్ 9 ప్రభాతవార్త :** గరివిడి పశువైద్యకళాశాల 2020 బ్యాచ్‌కి చెందిన 70 మంది పశువైద్య విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. కళాశాలకు చెందిన 2021,2022 రెండేళ్ళకే వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (న్యూడిల్లీ) అనుమతులు మంజూరు చేసింది. మిగతా మూడేళ్ళకే అనుమతులు విసిఐ నుంచి రాకపోయినా కళాశాలలో మిగతా మూడేళ్ళ పశువైద్య విద్య ఇక్కడ మొదటి బ్యాచ్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందుకు శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (తిరుపతి) అధికారులు అనుమతులు రాక పోతాయా అన్న మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మిన్న కుండి పోయారు. గరివిడి పశువైద్య కళాశాలలో తరగు తులు నిర్వాహణకు పూర్తి స్థాయిలో భవన నిర్మాణాలు జరగలేదు. 34 మంది ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కేవలం 18 మంది అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో గత నాలుగేళ్ళుగా బోధన సాగుతోంది. ఆ 18 మంది అసోసి యేట్, అసిస్టెంట్ పొప్రెషర్లతో గత నాలుగేళ్ళుగా బోన సాగుతోంది. ఆ 18 మందిలో ఏడుగురు కాంట్రాక్టు బేసిక్ బోదకులు, మరో నలుగురు పశు పరిశోధనా అధికారులతో బోధన సాగుతోంది. అలాగే పశువైద్య విద్యార్థులకు సరైన ల్యాబ్ కూడా లేదు. భవనాలు లేవు, ప్రొఫెసర్లు లేరు. ఈ స్థితిలో నడుస్తున్న కళాశాలకు ఈ నెల 12,13,14 తేదీల్లో న్యూ డిల్లీ నుంచి వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం గరివిడి పశు వైద్య కళాశాల సందర్శించనుంది. విసిఐ సందర్శన నేపథ్యంలో అసౌకర్యాలు, బోదకులు లేమి, అసంపూర్తి భవన నిర్మాణాలు కారణం చూపుతో అనుమతులు మంజూరు చేయకపోతే 2025 ఏప్రిల్‌లో ఐదేళ్ళు పూర్తి చదువు పూర్తి చేసుకున్న 70 మంది మొదటి బ్యాచ్ విద్యార్థులు పరిస్థితి అగమ్యగోచరంగా మారే అవకాశం ఉంటుంది. వారు సర్టిఫికేట్‌లు చెల్లుబాటుపై సందిగ్ధత ఏర్పడుతుంది. అప్రూవల్ ఆగిపోతుందేమోనని అఘమేఘాల మీద శ్రీ వెకంటేశ్వర పశువైద్య కళాశాల రిజిస్ట్రార్ తిరుపతి విశ్వవిద్యాలయం నుంచి 26 మంది ప్రొఫెసర్‌లను గరివిడి పశువైద్య కళాశాలకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్థితిలో ఈ నెల 12న గరివిడి కళాశాలకు రానున్న వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం గరివిడి కళాశాలకు అనుమతులు మంజూరు చేస్తారా, లేదా అనేది అనుమానంగా మారింది. ఇప్పటికి పశువైద్య విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు గరివిడి పశువైద్య కళాశాల తరగతుల భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెస్తూ రెండు రోజుల్లో భవనాలు అందుబాటులోకి తేవాలని కోరుతున్నట్లు సమాచారం.

# విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై చంద్రబాబు సమీక్ష చేస్తున్న దృశ్యం

## - న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించిన సిఎం
## - కూచిపూడి థీమ్ తో టెర్మినల్ డిజైన్లు ఉండాలని సూచన

**విజయవాడ,నవంబర్9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని సీఎం అధికారులను కోరారు. కూచిపూడి థీమ్ తో టెర్మినల్ బిల్డింగ్ డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న డిజైన్లు అంత ఆకర్షణీయంగా లేవని...నిర్మాణంలో మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉండాలని సిఎం సూచించారు. ఉండవల్లిలోని తన నివాసంలో గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, పౌర విమానయాన శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష చేశారు. పౌర విమానయాన అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం ఎ న లం జరుగుతున్న తీరును, ప్రోగ్రెస్ న వివరించారు. రూ.611 కోట్లతో జరుగుతున్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించారు.

ఇప్పటి వరకు దీనికి సంబంధించి 58.50 శాతం పనులు పూర్తి అయినట్లు అధికారులు వివరించారు. అదే విధంగా రూ.85 కోట్లతో నిర్మిస్తున్న ఎటిసి టవర్ పనులు 52 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న డిజైన్లపై చర్చ జరిగింది. డిజైన్లు మార్చాలని, రాష్ట్ర సంస్కృతి ప్రతిభింబించాలని సిఎం అన్నారు. మన సంస్కృతి ప్రతిభింబించేలా ఇంటీరియర్ డిజైన్లు ఉండాలని సిఎం సూచించారు. మన హస్తకళల ప్రతి రూపాలు ఇంటీరియర్ వర్కుల్లో కనిపించాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 5 చోట్ల ఎయిర్ స్ట్రిప్ లు అందబాటులోకి తేవాలనే ఆలోచనలో ఉన్నామని సిఎం పౌర విమాన యాన శాఖ అధికారులకు తెలిపారు.

మూలపేట, కుప్పం, దగదర్తి, తాడేపల్లిగూడెంతో పాటు అనంతపురం తాడిపత్రి మధ్యలో ఒక ఎయిర్ స్ట్రిప్ తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నామని సిఎం తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీ పెంచి ఎకనమిక్ యాక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని సిఎం తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు, నిర్ణయాలకు పౌరవిమానయాన శాఖ సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారు.

# అనంత నుంచి రెండు నామినేటెడ్ పోస్టులు

## - ఆర్టీసి రీజనల్ చైర్మన్‌గా పూల నాగరాజు - అహుడా చైర్మన్‌గా టిసి వరుణ్





**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శనివారం ప్రకటించిన రాష్ట్రస్థాయి నామినెటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు పదవులు దక్కాయి. అందులో ఒకటి జనసేనకు కాగా.. మరొకటి తెలుగుదేశం పార్టీకి దక్కింది. రాష్ట్రంలో రెండవ జాబితాలో బిజేపి వారికి ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కలేదు. అందులో అనంతపురం జిల్లాకు కూడా దక్కలేదని చెప్పవచ్చు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు దక్కినా శ్రీ సత్యసాయి జిల్లాకు ఒక్క పోస్టు కూడా దక్కలేదు అని చెప్పవచ్చు. అయితే ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుమెంబర్‌గా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు అవకాశం దక్కింది. శ్రీ సత్యసాయి జిల్లాకు ఈ విధంగా ప్రాధాన్యత ఇచ్చినట్లు అయ్యింది. అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షునిగా పని చేసిన టీసి వరుణ్‌కు అహుడా చైర్మన్‌గా అవకాశం కల్పించారు. టిసి వరుణ్ కుటుంబం జనసేన తరుపున, ప్రజా రాజ్యం తరపున ఎన్నికల బరిలో నుంచి పవన్‌కళ్యాణ్ కుటుంబానికి అండగా ఉంటూ వచ్చింది. గతంలో ఎన్నికల్లో పోటీ చేసి టిసి వరుణ్ కుటుంబం నష్టపోయింది. వైసీపీ హయాంలో బలిజ సామాజిక వర్గానికిచెందిన మహాలక్ష్మి శ్రీనివాస్‌కు అహుడా చైర్మన్ పోస్టు రాగ అదే సామాజిక వర్గానికి చెందిన టిసి వరుణ్‌కు ఇప్పుడు అహుడా చైర్మన్ పోస్ట్ దక్కడం విశేషం. అనంతపురం అర్బన్ నుంచి పలువురు టిడిపి, జనసేన, బిజెపి నేతలు నామినేటెడ్ పోస్టులు ఆశించి తీవ్ర నిరాశకు గురవుతున్న వారు కూడా ఉన్నారు. తమకు గుర్తించలేదని ఆందోళనకు గురవుతున్నారు. అనంతపురం మాజీ జడ్పి చైర్మన్ పూల నా గరాజుకు అనంతపురం ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా అవకాశం దక్కింది. గుమ్మఘట్ట జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పని చేసిన పూల నాగరాజుకు ప్రస్తుతం కార్పొరేషన్ పదవి దక్కడం విశేషం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పోస్టులో రాయదుర్గం చెందిన మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డికి కార్పొరేషన్ పదవి లభించింది. మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గంలో ఇద్దరికీ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు లభించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులుతో గత ఎన్నికల్లో అంతర్గతంగా విబేదిస్తూ వచ్చిన దీపక్‌రెడ్డి, పూలనాగరాజుకు నామినెటెడ్ పోస్టులు లభించడం గమనించ దగ్గ విషయం. టిడిపి యువనేత, మంత్రి నారాలోకేస్, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మంచి సంబందాలు కొనసాగిస్తూ వచ్చారు.

# లా అండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసిన ప్రభుత్వం

## - హామీలను ప్రశ్నిస్తే గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారు
## - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



డిఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న అనంత

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి నేతలు లాండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసి హామీలను ప్రశ్నించే వారి గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అనంతపురంజిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులును శనివారం అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీంలతోపాటు నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి నేతలు అత్యంత జిగుప్సాకరంగా వైసీపీ నేతలు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌పైన, వారి కుటుంబాలపైన సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిఎస్పీలను కోరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేస్తుండటమే కాకుండా వారి కుటుంబీకులకు కూడా సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. లాండ్ ఆర్డర్ కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ దానిని వదిలేసి కేవలం వైసీపీని టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి పనితీరును ప్రశ్నిస్తూ పరోక్షంగా సీఎం చంద్రబాబును విమర్శించారన్నారు. పాలనా వైఫల్యాలను పవన్ కళ్యాణ్ ఆరోపణలను డైవర్ట్ చేసేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలను ప్రశ్నిస్తే వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు దృష్టి సారించాలని, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను నివారించాలని ఆయన సూచించారు. పోలీసులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని కూటమి నేతలు కక్షసాధింపులకు పాల్పడితే ఎందాకైనా వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతా సోమవేఖర్‌రెడ్డి, శివారెడ్డి, సీనియర్ నేతలు నార్పల సత్యనారాయణరెడ్డి, ఫయాజ్, కార్పోరేటర్లు ఇషాక్, రహంతుల్లా, నాయకులు రాధకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

>> రమణారెడ్డి, విజయకృష్ణ రంగారావు, కిడారి శ్రావణ్, చాగంటి కోటేశ్వరరావులకు కూడా కార్పొరేషన్ పదవులు వరించాయి. జాబితాను అనుసరించి రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహమ్మద్ షరీఫ్ (క్యాబినెట్ ర్యాంక్) , శెట్టిబలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - కుడిపూడి సత్తిబాబు. రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావు (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ - క్యాబినెట్ ర్యాంక్)గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - మాల సురేంద్రకొప్ప వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - పీవీజీ కుమార్,కళింగ సంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - రోణంకి కృష్ణంనాయుడు ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్‌గా జీవీ రెడ్డి. బోయ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ - కప్పట్రాళ్ల సుశీలమ్మ,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - పట్టాభి ఫారెస్ట్ కార్పోరేషన్ ఛైర్మన్ - సుజయ కృష్ణ రంగారావు రజక అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ )నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.సదాశివ.తూర్పు కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్: పాలవలస యశస్వి (శ్రీకాకుళం–జనసేన )కురుబ కురుమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌దేవేంద్రప్ప. మహిళా కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ - కావలి గ్రీష్మఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ - ఆనం వెంకట రమణారెడ్డిఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - సి ఆర్ రాజన్ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన) ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - వీరంకి వెంకట గురుమూర్తి ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - గండి బాబ్జిఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ - నీలాయపాలెం విజయకుమార్ ఏపీ కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్ - తేజ్జస్వి పొడపాటి,ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఛైర్మన్ - మన్నవ మోహన్ కృష్ణ, ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి,ఏపీ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - దేగల ప్రభాకర్,ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ - కేకే చౌదరి,ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన ) ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - ప్రగడ నాగేశ్వర రావు ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డిఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ - రఘురామ రాజు గొట్టిముక్క ల ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ సావల దేవదత్ ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ - రావి వెంకటేశ్వర రావు ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ ( దోన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ ) ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృ ష్ణ ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలా డఅనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టిసి . వరుణ్ (జనసేన ) అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు,బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు,చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత,కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి (జనసేన), కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( బీజేపీ ),నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బోడ్డు వెంకటరమణ చౌదరి శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ (జనసేన ),విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్,ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్,ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి.

రాకేష్,ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన ),ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లిసుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన) ఏపీ మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి,ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన )ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్‌లు నియమితులయ్యారు.

# గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ :ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం రాజ్‌భవన్‌లో ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏసీఏ తరుపున గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలో ఏసీఏ తరుపున క్రికెట్ మైదనాల అభివృద్ధి కొరకు అనుమతి ఇవ్వాల్సిందిగా వినతి పత్రంలో కోరటం జరిగింది. అలాగే ఏసీఏ రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఏలాంటి చర్యలు తీసుకోనుందనే విషయాలు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. కేశినేని శివనాథ్ అభ్యర్ధన పై గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు వసీం బేగ్

# ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలి : జోనల్ అధ్యక్షుడు వసీం బేగ్

## ప్లానింగ్ సెక్రటరీలను కూడ కలుపుకోవాలన్న వైనం

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 9,ప్రభాతవార్త** ఎన్‌ఫోర్స్ మెంట్‌కు ప్రత్యేక టీంలు ఏర్పడాలని, ప్లానింగ్ సెక్రటరీలను కూడ కలుపుకోవాలని రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు వసీం బేగ్ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం గవర్నర్‌పేట లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో కొన్ని సార్లు ప్రైవేటు కేసులను కూడ ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిటీ డెవలప్‌మెంట్‌తో ప్రధాన పాత్ర వహించేది ప్రణాళికా విభాగమేనని, ఇచ్చాపురం నుండి చిత్తూరు వరకు రోడ్ల వెడల్పు చేసేది ప్రణాళికా విభాగమేనన్నారు. భవన యజమానులకు నష్టపరిహారం కింద టిడిఆర్ బాండ్లను అందిస్తామని,నగరాభివృద్ధి అనేది ప్రణాళికా విభాగం పనేనన్నారు.

సంఘం ఉద్యోగులందరికీ భరోసాని ఇస్తుందని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న కేసులు,డీపీఎంఎస్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రాష్ట్రంలో ప్రణాళికా విభాగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని, సమస్య లెదురైనా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోహన్‌బాబు, ట్రెజరర్ కృష్ణ,రాజ్యలక్ష్మి,ఏపీఒ పి.నాయుడు, సిఆర్డీఏ టీపీఒ శైలజ,సంజీవ్ రత్నకుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కాలనీ అభివృద్ధికి ఆరుమాసాలు

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుకు సిఎం చర్యలు
## రూ.4500 కోట్లకు లెక్క చూపని జగన్
## మంత్రి కొలుసు పార్థసారధి

**చంద్రగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త:** తొండవాడ హౌసింగ్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఆరుమాసాలలో మరోసారి వస్తానని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. చంద్రగిరి, మండలం, తొండవాడ పంచాయతీలో చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, పూతలపట్టు ఎంఎల్ఏ మురళితో కలసి హౌసింగ్ కాలనీని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. జగన్ పాలనలో కేంద్రం హౌసింగ్ కాలనీ కోసం ఇచ్చిన రూ.19 వేల కోట్లలో రూ.4500 కోట్లు ఏమయ్యాయో దేనికి ఖర్చు చేశారో లెక్కచూపలేదని దుయ్యబట్టారు. రూ.10.5 లక్షల కోట్లు అప్పుల భారాన్ని ప్రజల నెత్తిన పెట్టారని ధ్వజమెత్తారు. జగన్ బాధ్యతారాహిత్య పాలనతో రాష్ట్రం అస్తవ్యస్థమయ్యిందని ధ్వజమెత్తారు. చంద్రబాబు గతంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్ళు సైతం 70 పూర్తయినప్పటికీ జగన్ వాటిని 100 శాతం పూర్తిచేసి లబ్దిదారులకు అందించడంలో విఫలమయ్యారని అన్నారు. తిరుపతిలోని ఆటో డ్రైవర్లు, నిరుపేద కూలీలు, తోపుడు బండ్ల వాళ్లకు 30 కిలోమీటర్ల దూరంలో ఇళ్ళ స్థలాలు కేటాయించడం పట్ల భూసేకరణలో



అవకతవకలపై అనుమానాలు వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రదాని నరేంద్రమోడీ సహకారంతో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్నిరంగాలలో బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక పరిపుష్టి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించేందుకు మెగా కంపెనీలను తీసుకువస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి నాటికి ఆర్‌అండ్‌బి గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దేందుకు సిఎం ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీల నిధులను సైతం దారిమళ్ళించినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సిఎం రూ.3 వేల కోట్లతో ప్రతి పంచాయతీలో రూ.30 నుండి 40 లక్షలతో సిసి రోడ్లు నిర్మించతలపెట్టినట్లు తెలిపారు. చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నానిని అనేక విధాలుగా

# ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## నేటికి స్పష్టత లేని జాబ్ చార్ట్, సర్వీస్ నిబంధనలు

### :గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య

**సచివాలయం.నవంబర్ 9. ప్రభాతవార్త.** గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులందరు ఐక్యంగా కలిసి నడవాలని, ప్రతి సచివాలయ ఉద్యోగి ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థలో భాగస్వామ్యం కావాలని గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య కోరారు. శనివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ రెవిన్యూ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని, ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో 2019 మరియు 2020లలో సుమారు 1,34,000 మందిని గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులుగా రెండు దఫాలుగా ఉద్యోగ నియామకాలు జరిగాయన్నారు. కానీ వారి ప్రొబేషన్ డిక్లేర్ కూడా సరైన సమయంలో జరగలేదన్నారు. దీంతో ఉద్యోగులు సర్వీస్ పరంగా మరియు ఆర్థికంగా నష్టపోయారన్నారు. కనీసం జాబ్‌చార్ట్ గానీ, సర్వీస్ నిబంధనలు గానీ. పదోన్నతుల ప్రక్రియ ఎలా చేయాలో స్పష్టంగా తెలపకపోవటంతో ఉద్యోగులందరు అయోమయంలో ఉన్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ పెద్దలను, ఉన్నాతాధికారులను సంప్రదించినప్పటికీ ఎలాంటి పరిష్కారం చేయలేదన్నారు. కావున గత ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెట్టి ఉద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తూ, నూతన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు.

సచివాలయ ఉద్యోగులను వారి వారి మాతృ శాఖలలో విలీనం చేసి వారి సేవలన వినియోగించుకోవాలని కోరారు.

# రాష్ట్రంలో హిట్లర్, గడాఫీల సంయుక్త పాలన : రోజా



**నగరి, నవంబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో హిట్లర్, గడాఫీల సంయుక్త పాలన జరుగుతోందని, మూడు సింహాలను గౌరవించి పని చేయాల్సిన పోలీసులు మూడు పార్టీలకు పని చేస్తున్నారని మాజీ మంత్రి రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టి వేధించడంపై శనివారం తన నివాసంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాకు చెందిన పెద్దరెడ్డి సుధారాణి అనే మహిళలను భర్త పిల్లలతో ఉండగా ఐదురోజుల క్రితం హైదరాబాద్‌లో కిడ్నాప్ చేసి శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టారంటే అంతకంటే దారుణం మరొకటి ఉండదన్నారు. ఆమెను చిలకలూరి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి రెండు రోజులు హింసించి, ఒంగోలు డీఎస్పీ ఆఫీసులో రెండు రోజులుగా హింసించి ఆ తరువాత గుంటూరు తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచారంటే ఆ అధికారం వారికి ఎవరిచ్చారన్నారు. నానా బూతులు మాట్లాడారని, వాతలు తేలేలా ఎలా కొట్టారో ఆమె జడ్జికి చూపించడం పోలీసుల అరాచకానికి సాక్ష్యమన్నారు. నేడు సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి ఫెయిల్ అయ్యారన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వారిని హింసిస్తున్నారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడడం పక్కన పెట్టి తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. ఎక్కడో నిజామాబాద్‌లో పోస్టు చేస్తే నగరి నియోజకవర్గంలోని వారిని బెదిరించి విజయవాడకు రమ్మనడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీలో ఉన్న మహిళలను నీచంగా మాట్లాడితేనే కేసులా, వైసీపీలోని మహిళలపై పోస్టింగ్‌లు పెడితే కేసులు లేవా..? వారు మాత్రమే మహిళలా వారు మహిళలు కాదా అని ప్రశ్నించారు. నా తల్లి 5 కోట్లు ఇచ్చి లోకేష్ సోషల్ మీడియాలో అవమానించారు కబర్దార్ లోకేష్ అన్న ఆయన మాటలు నేడు ఏమైందన్నారు. ఏబీఎన్, టీవీ5 ఛానెళ్లు నా తల్లిని ఘోరంగా అవమానించారు. దాని బ్యాన్ చేయండని ట్విట్టర్‌లోపోస్టులు పెట్టిన పవన్‌కల్యాణ్ నేడు ఎందుకు ఆ పని చేయడం లేదన్నారు. అలాగే హోంమంత్రి ఇంటికి సమీపంలో కేజీహెచ్ కొండ మీద గంజాయి సాగు జరుగుతుంటే రెడ్‌హేండడ్‌గాపోలీసులు పట్టుకున్నారని, దీనికి ఆమె రాజీనామా చేయాలన్నారు. 4నెలలుగా సాగు చేస్తుంటే ఏం చేస్తున్నారన్నారు. మొన్నటికి మొన్న డీఎస్పీ కుప్పంలో ప్రెస్‌మీట్‌లో 84 ఎకరాలు గంజాయి సాగు చేస్తున్నారని, ఎండబెట్టిన గంజాయి ఎంత ఉందని చెబుతుంటే పాలకులు ఎవరూ సిగ్గుపడడం లేదన్నారు. వంద రోజుల్లో గంజాయి లేకుండా చేస్తామన్న హామీ ఏమైందని, మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటడం లేదన్నారు. ఇప్పటికైనా అక్రమకేసులు పక్కన పెట్టి ఆడ పిల్లలకు రక్షణ ఇవ్వాలని, హామీలు నెరవేర్చాలని హితవు పలికారు.

# ముక్కంటీశుని ఆలయం శివనామస్మరణతో పునీతం

## అభయ వెంకటేశ్వరునికి అలంకారాలు: శనీశ్వరునికి అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న జనం

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఉదయం నుంచి ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి ఆలయంలో పర్యవేక్షిస్తూ రూ.200ల టిక్కెట్లు (ప్రత్యేక దర్శన టిక్కెట్లు) కొనుగోలు చేసిన భక్తుల్ని కూడా జనరల్ క్యూలైన్లో పంపటంతో భక్తులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.అయితే దళారులకు చెక్‌పెట్టటానికి ఆయన సమీక్షిస్తున్నారు.ఆయనే ఓ సామాన్యభక్తునిలా పరిశీలిస్తున్నారు అంతేకాక శనివారం కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద , అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులుమిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసారు.శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 20వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# టెట్-2కి రెండో రోజు 6113 దరఖాస్తులు

## ఇప్పటి వరకు 6,888 దరఖాస్తులు

## కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024 రెండో విడతకి దరఖాస్తులన ప్రక్రియ కొనసాగుతోంది. రెండో రోజు ఏకంగా 6113 మంది దరఖాస్తు చేశారు. శుక్రవారం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా రెండో రోజు భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొదటి రోజు 775 దరఖాస్తులు రాగా రెండోరోజు 6113 దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఇప్పటి వరకు 6888 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇకపై ప్రతి ఏడాది రెండుసార్లు టెట్‌ను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే ఈ ఏడాది టెట్-2024-1ను విజయవంతంగా పూర్తి చేసి.. ఆ తరువాత డీఎస్సీ నియామకాలను సైతం పూర్తి చేశారు. ఇప్పుడు టీజీ టెట్-2024-2 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. టెట్-2కి మొదటి రోజు 1227 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 775 మంది తమదరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. పేపర్-1కి 305 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 214 మంది దరకాస్తు చేశారు. ఇక పేపర్-2కి సంబంధించి 678 మంది ఫీజు చెల్లిస్తే 431 మంది దరఖాస్తు చేశారు. రెండింటికి మొదటి రోజు 244 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 130 మంది దరఖాస్తు చేశారు.

# మూలవిరాట్టుకు అభిషేకాలు కరువు! నిన్న కుంభాభిషేకం: నేడు అంధకారం: మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల బాధ్యతారాహిత్యంతో ధార్మిక కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. శుక్రవారం ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మల ఆలయానికి కుంబాభిషేకం నిర్వహించిన అధికారులు శనివారం అమ్మవారి మూల విరాట్టుకు కనీసం అభిషేకం చేయలేదని ధ్వజమెత్తారు. ఇదేమి తీరు అని ప్రశ్నించారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలు, గ్రామాల్లోని ఆలయాల అభివృద్ధికి తాను చైర్మెన్‌గా ఉన్నపుడు 16 ఆలయాలనుజీర్ణోద్ధారణ గావించి కుంబాభిషేకాలు నిర్వహించామన్నారు. ఈనేపధ్యంలోనే ఏడుగంగమ్మల ఆలయానికి సంబంధించి కొత్త ఆలయ నిర్మాణానికి రూ.4లక్షలు వెచ్చించి జీర్ణోద్ధారణ గావించారన్నారు. ఈఆలయానికి రాబోవు ఏడుగంగమ్మల జాతరను దృష్టిలోపెట్టుకొని శుక్రవారం కుంబాభిషేకం జరిపారన్నారు. ఏడుగంగమ్మల ఆలయంలో శుక్రవారం కుంబాభిషేకంజరిపిన ఆలయానికి సంబంధించి శనివారం అమ్మవారి దర్శనానికి ఉదయం 11గంటలకు వెళ్ళగా అక్కడ అమ్మవారికి కనీసం అభిషేకం చేయలేదు కదా పట్టించుకునే దిక్కులేదన్నారు.ధార్మిక కార్యక్రమాల పట్ల ఆలయాధికారుల నిర్లక్ష్యం దారుణమన్నారు.సాధారణంగా కుంబాభిషేకం జరిపిన ఆలయాల్లో 41రోజుల పాటు నిత్యం అభిషేకాలు, పూజలు నిర్వహించాల్సి ఉందన్నారు.అంతేకాక మండలాభిషేకం జరపాల్సి ఉందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో లెక్కకు మించి సిబ్బంది ఉన్నారు. చిన్న ఆలయాలను పర్యవేక్షించుటకు ప్రత్యేక సిబ్బంది ఉన్నారు. ఆలయంలో ఎక్కడచూసినా అర్చకులు కనబడుతుంటారు. అనుబంధ ఆలయాల్లో ఏం జరుగుతుందో పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.ఈ నిర్లక్ష్య ఉదాసీన వైఖరిపై స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పట్టించుకొని పరిష్కరించాలని కోరారు. తాను రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయటం లేదని వ్యవస్థను బాగుచేయాలనే లక్ష్యంతో మాట్లాడుతున్నానన్నారు. ఈ అంశానికి సంబంధించి తాను ఇఒ దృష్టికి తీసుకురావటానికి ప్రయత్నించగా సిసి తీసి సార్ మీటింగ్‌లో ఉన్నారని సమాధానం చెప్పటం గమనిస్తే ఆలయంలో అధికారులు తీరు ఏమిటో అర్థమౌతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మల ఆలయంలో శనివారం అభిషేకాలు కూడా జరపలేదన్న మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ విమర్శలపై ఇఒ టి.బాపిరెడ్డి రాతమూలక వివరణ ఇస్తూ శుక్రవారం అమ్మవారి ఆలయంలో కుంబాభిషేకం జరిపిన తరువాత అదే అలంకారంతో భక్తులు దర్శనం చేసుకొనుటకు వీలుగా శనివారం మధ్యాహ్నం వరకు అవకాశం కల్పించామన్నారు. మధ్యాహ్నం 3గంటలకు అభిషేకం జరిపించామని వివరణ ఇచ్చారు.

# మూసీ కాలుష్యకారకులు కాంగ్రెస్, టిడిపిలే

## మూసీకంటే రేవంత్ రెడ్డి నోటిమురికి కంపు ఎక్కువ

## కాళేశ్వరం నీళ్లను రూ.1100 కోట్లతో మూసీకి తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసింది కేసీఆర్: హరీష్ రావు



శనివారం జరిగిన రైతు దీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

**కొల్చారం, నవంబరు 9 ప్రభాతవార్త:** మూసి కాలుష్యానికి కారణం కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలే అని, ఉద్యమకారుల మీద తుపాకి పెట్టి, ఆంధ్ర బాబుల సంచులు మోసినవాడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మూసీ మురికి కంటే రేవంత్ రెడ్డి నోటి మురికి కంపు ఎక్కువని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం నీళ్లను 1100 కోట్ల రూపాయలతో మూసీకి తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసింది కేసీఆర్ అన్నారు. శనివారం మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, టీడీపీ పుణ్యమై మూసి ఫ్లోరైడ్ అని, నల్గొండ జిల్లా రూపు రేఖలు మార్చింది కేసీఆర్ అని, తెలంగాణను ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దింది కేసీఆర్ అన్నారు. మూసీ ఎక్కడ ప్రారంభమైందో అక్కడి నుంచి పాదయాత్ర చేయాలని హరీష్ రావు సవాల్ విసిరారు. మూసీ శుద్ధి చేసే కార్యక్రమం ప్రారంభించింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని, రుణమాఫీ ,రైతుబంధు ,కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్‌ల గురించి ప్రజలు నిలదీస్తున్నారని చెప్పి డైవర్షన్ చేసి చిల్లర మాటలను రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. తండ్రి లాంటి వయసున్న కేసీఆర్‌ను ఈ రకంగా అనొచ్చా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అని చెప్పి వంద రోజుల్లో అమలు చేస్తామన్నారని, గ్యారంటీ అనే పదానికి అర్థాన్ని మార్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రుణమాఫీ, రైతుబంధు, ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం రైతు మద్దతు కోసం ఈ దీక్ష అని అన్నారు. యావత్ తెలంగాణలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపడం కోసం పెట్టింది ఈ దీక్ష అన్నారు.

తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయని మహారాష్ట్రలో చెప్తున్నాడని, అయ్యాయా అని ప్రశ్నించారు. ఈ దీక్షలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్, మనిక్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, నరోత్తం, దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి: ఆర్.కృష్ణయ్య




**హైదరాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 14లక్షల బీసీ విద్యార్థులకు సంబంధించి రూ.4వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమావేశం అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఫీజులు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడం పట్ల ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు సంవత్సరానికి రూ.5500 చెల్లిస్తే ఎక్కడ సరిపోతాయని ప్రశ్నించారు. పోరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో రూ.20వేలు, కర్ణాటకలో రూ.15వేలు స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తూ విద్యార్థులకు పెద్దపీట వేస్తే మన రాష్ట్రంలో మాత్రం 12 సంవత్సరాల కింద ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన స్కాలర్‌షిప్‌లనే చెల్లిస్తు న్నారని, రూ.5500 నుంచి రూ.20వేలు పెంచి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గుజ్జ సత్యం, నీల వెంకటేశ్, సతీష్, రాందేవ్, నందగోపాల్, రఘుపతి, మణి కంఠ, ఉదయ్, ప్రభాకర్‌రెడ్డి, బీసీఫ్రంట్ చైర్మన్ గొరికె మల్లేష్, రాజేందర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలచే హత్యకు గురైన మాజీ కానిస్టేబుల్

**హైదరాబాద్ (సంజీవ్‌రెడ్డి నగర్), నవంబరు 9, ప్రభాతవార్త:** ప్రజల రక్షణ కోసం పాటు పడాల్సిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నాడు. కానీ వృత్తిధర్మం మరిచి దొంగలతోనే చేతులు కలిపిన మాజీ కానిస్టేబుల్ జీవితం చివరకు విషాదంగా ముగిసింది. చేతులు కలిపిన దొంగల చేతిలోనే చివరకు దారుణ హత్యకు గురి అయ్యాడు. ఈ ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం హైదరాబాద్ ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్, టాస్క్‌ఫోర్స్ టీమ్‌లో ఈశ్వర్ కానిస్టేబుల్‌గా పనిచేశాడు. కానిస్టేబుల్‌గా ఉంటూ చైన్ స్నాచింగ్, పిక్ పాకెటింగ్ పాల్పడటంతో పాటు దొంగలతో దోస్తాన్ చేయడంతో పోలీసులు ఉద్యోగం నుండి తొలగించారు. దీంతో హైదరాబాద్ నుంచి చెన్నైకి పారిపోయి అక్కడ కూడా మట్కా, పిక్ పాకెటింగ్‌లు చేయిస్తున్నాడు. ఈ క్రమంలోనే సెటిల్మెంట్ కోసం ఈశ్వర్‌ను అతడి ప్రత్యర్థులు హైదరాబాద్ పిలిపించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో సామ బార్ వద్ద 6 రోజుల క్రితం ఈశ్వర్‌పై దాడికి పాల్పడ్డారు ప్రత్యర్థులు. తీవ్రంగా గాయపడ్డ ఈశ్వర్ ఐదు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దొంగల ముఠా నాయకుల మధ్య విభేదాలే ఈశ్వర్‌పై దాడికి కారణమని పోలీసులు వెల్లడించారు. ఏళ్లుగా పిక్‌పాకెటింగ్ గ్యాంగ్స్ నిర్వహిస్తూన్న ఈశ్వర్ నగర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సెల్‌ఫోన్ల చోరీలు, చైన్ స్నాచింగ్‌లు చేయించాడు. ఈ క్రమంలో గ్యాంగ్ లీడర్స్ మధ్య విభేదాలు చెలరేగాయి.

# సర్వేలపై నిరంతర పర్యవేక్షణ

## కలెక్టర్లు, ఎన్యూమరేటర్లకు సూచించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## ప్రజల సందేహాలను జాగ్రత్తగా నివృత్తి చేయండి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో కలిసి సర్వేపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రక్రియ పై క్యాంపు కార్యాలయం నుంచి సీఎస్ శాంతి



శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ, శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని, భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లును, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ం పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సిపిఓ, డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే కొరకు ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహాశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వేకు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, సర్వేపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లింగ నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, డిపిఓ జయసుధ, సీపీఓ అశోక్ మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టర్‌కి లేఖ రాసిన బిసి కమిషన్ ఛైర్మన్

# గ్రామస్తులు సమగ్ర కుటుంబ సర్వేకి సహకరించేలా చూడాలని ఆదేశం

## ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా సర్వేను బహిష్కరించిన గ్రామస్తులు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న తరుణంలో నిర్మల్ జిల్లా కలెక్టర్‌కి తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి నిరంజన్ లేఖ రాశారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్ పూర్ మండలంలోని గుండంపల్లి మరియు దిలావర్ పూర్ గ్రామస్తులు ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించారని కొన్ని పత్రికల్లో వార్తలు రావడంతో స్పందించిన బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కి లేఖ రాశారు. కలెక్టర్‌ను ఫోన్లో సంప్రదించిన ఛైర్మన్ వాస్తవ విషయాలను తెలుసుకున్నారు. రెండు గ్రామాల ప్రజలను సంప్రదించి రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర సర్వే గురించి వారికి వివరించి సర్వేను అడ్డుకోకుండా సవ్యంగా జరిగేలా వారిని ఒప్పించాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన నిర్మల్ కలెక్టర్ రెండు గ్రామాల ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నామని రెండు గ్రామా ల్లోనూ సమగ్ర సర్వేను నిర్వహిస్తామని ఛైర్మన్‌కు చెప్పారు. రాష్ట్రంలో జరుగు తున్న సమగ్ర కుటుంబ సర్వేకి అందరూ సహకరించాలని రాజకీయ పార్టీలు సైతం రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ బీసీ కమిషన్ ప్రజలకు, రాజకీయ పార్టీలకి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దిలావర్ పూర్‌మండలంలోని గుండంపల్లి, దిలావర్ పూర్ గ్రామాల ప్రజలు కూడా సర్వేలో పాల్గొని వారి వివరాలను అందించేలా చూడాలని కలెక్టర్‌ను బీసీ కమిషన్ ఆదేశించింది.

# రేపు ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు

## అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు: ఓపెన్ స్కూల్ సొసైటీ డైరక్టర్ పీవీ శ్రీహరి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించిన టెన్త్, ఇంటర్ ఫలితాలను ఈ నెల 11న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వర్యంలో అక్టోబర్ నెలలో టెన్త్, ఇంటర్ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకి సంబంధించిన ఫలితాలను ఈ నెల 11న విడుదల చేయనున్నట్టు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) డైరక్టర్ పీవీ శ్రీహరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్ ఫలితాలను ఈ నెల 11న ఉదయం 11 గంటలకి విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఫలితాలను విడుదల చేసిన అనంతరం టాస్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నట్టు స్పష్టం చేశారు. ఈ నెల 11న ఉదయం 11 గంటల తరువాత ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్, ఇంటర్ పరీక్షలకి హాజరైన వారు తమ ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

# అరకులో 'సంక్రాంతికి వస్తున్నాం' ఫైనల్ షెడ్యూల్



విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అద్భుతమైన హ్యాట్రిక్ కొలాబరేషన్ తర్వాత మోస్ట్ ఎవైటెడ్ 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ చాలా క్యురియాసిటీని క్రియేట్ చేస్తోంది. ఈ డైనమిక్ కాంబినేషన్ ఇప్పటికే రెండు పెద్ద హిట్‌లను అందించింది. బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో అనిల్ రావిపూడి ది స్పెషల్ రికార్డ్. అప్ కమింగ్ మూవీ ఫుల్ ప్లెడ్జ్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇవ్వడంతో పాటు, యూనిక్ ట్రైయాంగిలర్ క్రైమ్ నెరేటివ్ ని అందిస్తుంది. రీసెంట్ గా రిలీజైన ఖిసంక్రాంతికి వస్తున్నాంఖి టైటిల్ పోస్టర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ రోజు ఫైనల్ షెడ్యూల్ అరకులో ప్రారంభమైయింది. మేకర్స్ రిలీజ్ చేసి వీడియోలో స్కూల్ స్టూడెంట్స్ హీరో వెంకటేష్ గారికి సాదరంగా స్వాగతం పలకడం, ఆయన ఆప్యాయంగా పలకరించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి సమర్పణ: దిల్ రాజు బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్ ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్ విఎస్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీ శేఖర్ డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్: నాని.

# ప్రభాస్‌తో హోంబలే ఫిల్మ్స్ బిగ్ డీల్



రెబల్ స్టార్ ప్రభాస్, హోంబలే ఫిల్మ్స్ మ్యాసివ్ స్కేల్‌లో రూపొందే మూడు మెగా సినిమాల కోసం చేతులు కలిపారు. ఈ హిస్టారికల్ కొలాబరేషన్‌లో సలార్ పార్ట్ 2 తర్వాత, ఎడిషినల్‌గా రెండు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రానున్నాయి. ఇది ఇప్పటి వరకు ప్రభాస్, ప్రొడక్షన్ హౌస్ మధ్య జరిగిన లార్జెస్ట్ డీల్ సూచిస్తూ, కొత్త అధ్యాయానికి నాంది పలికింది. హోంబాలే ఫిల్మ్స్ హైక్యాలిబర్, బిగ్గెస్ట్ స్టార్స్ తో చేసే ప్రాజెక్ట్స్ లైనప్‌ని కొనసాగిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక సినిమాలు భారతీయ ప్రేక్షకులకు అద్భుతమైన మూవీస్ అందించాలనే హోంబాలే విజన్ పునరుద్ఘాటిస్తున్నాయి. హోంబలే ఫిల్మ్స్ అద్భుతమైన కంటెంట్‌తో, కమర్షియల్‌గా సక్సెస్ ఫుల్ చిత్రాలకు పేరుగాంచిన విజనరీ నిర్మాణ సంస్థగా ఎదిగింది. రీబీసీ చాప్టర్ 1, రీబీసీ చాప్టర్ 2, కాంతార, సలార్ 1 ప్రపంచ వ్యాప్త విజయాలతో హోంబలే అద్భుతమైన లైనప్‌ను నిర్మించింది. ఇందులో ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతార 2, రీబీసీ చాప్టర్ 3 అలాగే ప్రభాస్‌తో కొత్త వెంచర్‌లు ఉన్నాయి. ఇండియన్ సినిమాస్ లో అత్యంత డిమాండ్ ఉన్న సూపర్ స్టార్‌లలో ఒకరైన ప్రభాస్, హోంబలే ల్యాండ్‌మార్క్ చిత్రం సలార్ 2తో పాటు రాజా సాబ్, స్పిరిట్, కల్కి 2, ఫౌజీతో ఎక్స్ ట్రార్డినరీ ప్రాజెక్ట్‌లను తీసుకువస్తున్నారు. హోంబలేతో మల్టీఫిల్మ్స్ డీల్ భారతదేశంలోని ప్రముఖ నిర్మాణ సంస్థతో అతని గొప్ప అనుబంధాన్ని సూచిస్తోంది, హోంబాలే బ్యానర్‌లో నాలుగు చిత్రాలను హెడ్‌లైన్‌గా ఉంచింది. ప్రభాస్ లాంటి సూపర్ స్టార్ నుంచి మూడు బ్యాక్‌టుబ్యాక్ ప్రాజెక్ట్ డేట్స్ ని పొందడం ఒక రేర్ అచీవ్మెంట్, విజన్ తో కూడిన ఈ కొలాబరేషన్ ఇరువురి కాన్ఫిడెన్స్‌ని నొక్కి చెబుతుంది. అన్ని పరిశ్రమలను ఏకీకృతం చేసి, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మార్కెట్‌ల నుంచి మెయిన్ స్ట్రీమ్ బిజినెస్‌ని పొందగలిగే బిగ్గెస్ట్ స్టార్ ప్రభాస్. కెజిఎఫ్ 1, కెజిఎఫ్2, సలార్ పార్ట్ 1 వంటి సినిమాతో హోంబలే విజయంలో కీలకపాత్ర పోషించిన ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన సలార్ పార్ట్ 2తో భాగస్వామ్యం ప్రారంభమవుతుంది. హోంబాలేతోకలిసి ప్రభాస్ మరపురాని చిత్రాలను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి సిద్ధంగా ఉన్నారు. అది అతని మాగ్నటిజం ప్రజెంట్ చేస్తోంది. హోంబలే ఫిల్మ్స్ వ్యవస్థాపకుడు విజయ్ కిరగందూర్ ఈ కొలాబరేషన్‌పై మాట్లాడుతూ, హోంబాలేలో, సరిహద్దులను దాటే పవర్ అఫ్ స్టోరీ తెల్లింగ్‌ని మేము విశ్వసిస్తాము. ప్రభాస్‌తో మా కొలాబరేషన్ రాబోయే తరాలకుస్ఫూర్తినిచ్చే, ఎంటర్టైన్మెంట్ పంచే టైమ్‌లెస్‌సినిమాలని రూపొందించే దిశగా ఒకఅడుగు అన్నారు. సలార్ పార్ట్ 2, కాంతార 2, కాంతర చాప్టర్ 3 అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో హోంబలే ఫిల్మ్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా సంచలనాత్మకమైన సినిమాను రూపొందించడానికి కట్టుబడి వుంది. భారతీయ చలనచిత్రంలో హోంబాలేను ఒక పవర్‌హౌస్‌గా స్థాపించి, ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రేక్షకులు ఆసక్తి ఎదురు చూసే, శాశ్వతమైన చిహ్నంగా ప్రభాస్ లెగసీని పటిష్టం చేసింది. కన్నడలో కెజిఎఫ్ కాంతార, తెలుగులో సాలార్, తమిళంలో రఘు తాత, మలయాళంలో ఫహాద్ ఫాసిల్ ప్రధాన పాత్రలో ధూమమ్‌తో సహా అన్నిమార్కెట్‌లలో హిట్‌ను అందించగలిగిన ఏకైక నిర్మాణ సంస్థగా హోంబలే ఫిల్మ్స్ సంచలనం సృష్టిస్తోంది.

# 'ఎస్‌డిటి18' ఇంటెన్స్ రోల్‌లో శ్రీకాంత్



మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బో బ్లాక్ బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18 చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీలో పవర్ హౌస్ పెర్ఫార్మర్ శ్రీకాంత్ క్రూషియల్ రోల్ పోషిస్తున్నారు. ఇంటెన్స్ లుక్‌లో ప్రెజంట్ చేసిన శ్రీకాంత్ ఇంట్రో పోస్టర్ క్యురియాసిటీ పెంచింది. ఇటీవలే రిలీజ్ చేసిన ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది.

# 'కెసిఆర్' రిలీజ్ డేట్ ఫిక్స్



రాకింగ్ రాకేష్ కథానాయకుడిగా నటిస్తున్న మూవీ కేశవ చంద్ర రమావత్ (కెసిఆర్), గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీకి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించిన ఈ చిత్రం లంబాడీ వర్గానికి చెందిన యువకుడి రియల్ లైఫ్ నుంచి స్ఫూర్తి పొందింది. ఇటివలే రిలీజ్ అయిన ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా కేశవ చంద్ర రమావత్ మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈనెల 22న సినిమా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌ని బలగంతో సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కమెడియన్, దర్శకుడు వేణు లాంచ్ చేశారు. టీం వీరందరికీ ఆల్ ద బెస్ట్. ఇది మరో బలగం అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని చెప్పారు వేణు. సినిమాను తెలంగాణ ఆంధ్ర రిలీజ్ చేస్తున్నటువంటి డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ గౌడ్ గారికి (దీప ఆర్ట్స్) జోర్దార్ సుజాత రాకేష్ దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వరల్డ్ వైడ్‌గా అమెరికా, ఆస్ట్రేలియాలో కూడా ఈ సినిమాని రిలీజ్ అవుతున్న ఈ చిత్రం అద్భుత ఘనవిజయం సాధిస్తుందని దర్శకుడు అంజి పేర్కొన్నారు. ఈ చిత్రంలో జోర్దార్ సుజాత, ధనరాజ్, తనికెళ్ల భరణి, తాగుబోతు రమేష్, కృష్ణ భగవాన్, రవి రచ్చ, మై మధు, లోహిత్ కుమార్ ఇతర కీలక పాత్ర పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి తెలంగాణ మాస్ట్రో చరణ్ అర్జున్ మ్యూజిక్ అందిస్తున్నారు. నటీనటులు: రాకింగ్ రాకేష్, అన్నన్య కృష్ణన్, తనికెళ్ల భరణి, ధనరాజ్, తాగుబోతు రమేష్, జోర్దార్ సుజాత, లోహిత్ కుమార్, బలగం మైమ్ మధు, రచ్చ రవి, కృష్ణ భగవాన్, అంజి, సాయి చరణ్ కిష్టప్ప, జబర్దస్త్ ప్రవీణ్, జబర్దస్త్ నవీన్, జబర్దస్ రాజ్ రాజ్, జబర్దస్త్ జబర్దస్త్, కీర్తి లత, బలగం తాత, జబర్దస్త్ కర్తానందం సాంకేతిక సిబ్బంది: బ్యానర్: విభూది క్రియేషన్స్, స్క్రీన్ ప్లే, రైటింగ్ ప్రొడ్యూసర్: రాకింగ్ రాకేష్ సినిమాటోగ్రఫీ దర్శకత్వం: గరుడవేగ అంజి సంగీతం: తెలంగాణ మాస్ట్రో చరణ్ అర్జున్ ఎడిటర్: మధు.

# 'హతవిధి' ఫస్ట్ లుక్ రిలీజ్

ఇషా క్రియేషన్స్ పతాకంపై లల్లీ మధుమిత నటించి నిర్మించిన చిత్రం హతవిధి. అఫెండర్ అన్నది ట్యాగ్ లైన్. యువ ప్రతిభాశాలి రాహుల్ జి గౌలికర్ దర్శకత్వంలో విభిన్న కథకథనాలతో తెరకెక్కిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. లల్లీ మధుమిత హరినాథ్ షీరోహీరోలుగా సీనియర్ హీరోలు సుమన్, భానుచందర్, సీనియర్ హీరోయిన్ ఆమని, సమీర్, దేవీప్రసాద్ ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రం ప్రచారానికి శ్రీకారం చుడుతూ, ఫస్ట్ లుక్ రిలీజ్ వేడుక నిర్వహించారు. లల్లీ మధుమిత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకలో ఇందులో నటించిన సుమన్, భానుచందర్, సమీర్, గూడ రామకృష్ణలతోపాటు, షీరో కమ్ ప్రొడ్యూసర్ లల్లీ మధుమిత, హీరో హరినాథ్, దర్శకుడు రాహుల్ జి గౌలికర్ పాలుపంచుకున్నారు. ప్రముఖ దర్శకనిర్మాత నటుడు స్థిరాస్తి వ్యాపారవేత్త లయన్ సాయి వెంకట్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, తెలంగాణ బి.సి.కమీషన్ మాజీ చైర్మన్ వకులాభారణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, హతవిధి ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆవిష్కరించారు. హతవిధి ఫస్ట్ లుక్ దర్శకుడు రాహుల్ ప్రతిభకు అద్దం పడుతూ అసాధారణంగా ఉందని, లల్లీ మధుమితకు హీరోయిన్‌గా మంచి పేరు, నిర్మాతగా రెట్టింపు లాభాలు రావాలని ఆకాంక్షించారు. షీరో కమ్ ప్రొడ్యూసర్ లల్లీ మధుమిత, దర్శకుడు రాహుల్ మాట్లాడుతూ, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి రూపొందించిన హతవిధి ఫస్ట్ లుక్ మాదిరిగానే అద్భుతంగా వచ్చిందని, నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ప్రాణం పెట్టి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు.







# 'క' సక్సెస్ మీట్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం లెటెస్ట్ మూవీ క బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్‌గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు డిక్లేర్ చేస్తున్నాయి. క సినిమాలో తన్వీ రామ్, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. క సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్‌తో క సినిమా దిగ్విజయంగా రెండో వారంలోకి అడుగుపెడుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర గ్రాండ్ సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శరణ్య ప్రదీప్ మాట్లాడుతూ మా క సినిమా ఘన విజయం సాధించి సక్సెస్ మీట్ జరుపుకోవడం సంతోషంగా ఉంది. దిల్ రాజు, శేఖర్ కమ్ముల ఫిదా సినిమాతో నాకు నటిగా మంచి పేరు వచ్చింది. ఆ గుర్తింపుతోనే క వంటి మూవీస్ చేయగలుగుతున్నాను. మా టీమ్ సినిమా కోసం పడిన కష్టానికి సక్సెస్ రూపంలో రిజల్ట్ రావడం హ్యాపీగా ఉంది అన్నారు. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ క సినిమా సక్సెస్ మీట్‌కు వచ్చిన ప్రతిఒక్క గెస్ట్‌కు థ్యాంక్స్. ఈ సినిమా విజయంలో నా యాక్టర్స్, టెక్నీషియన్స్‌కు క్రెడిట్ ఇవ్వాలి. మా డైరెక్షన్ టీమ్ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. ఇలాంటి కాంప్లికేటెడ్ స్క్రిప్ట్‌ను నమ్మి అవకాశం ఇచ్చిన కిరణ్ కి థ్యాంక్స్. అలాగే మా ప్రొడ్యూసర్ గోపి ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేం. ప్రతి నటుడికీ, ప్రతి టెక్నీషియన్‌కు ఈ సందర్భంగా థ్యాంక్స్ చెబుతున్నాం అన్నారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, మాకు సినిమా ఇండస్ట్రీలో ఎలాంటి పరిచయాలు లేవు. మంచి కథతోనే దర్శకులుగా కెరీర్ ప్రారంభించాలని అనుకున్నాం. మాకు సరైన దారి దొరకని టైమ్‌లో కిరణ్ అవకాశం ఇచ్చారు. మా కథను నమ్మి సినిమా చేశారు. క స్క్రిప్ట్ ఏదో ఒక సెక్షన్ ఆడియెన్స్ కే రీచ్ అవుతుందని కొందరు భయపెట్టారు. కానీ మంచి సినిమాను ఆదరిస్తామని తెలుగు ప్రేక్షకులు ప్రూవ్ చేశారు. మా తర్వాత వచ్చే వాళ్లకు కూడా ఎంకరేజింగ్ రిజల్ట్ ఇచ్చారు. అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ క సినిమా కంటెంట్ మొదటి నుంచీ చూస్తున్నాను. దాదాపు అంతా యంగ్ టీమ్ ఈ సినిమాకు వర్క్ చేశారు. ఈ సారి దీపావళికి బాక్సాఫీస్ దగ్గర భారీ పోటీ నెలకొంది. ఈ పోటీలో కూడా ఐదు సినిమాలు విజయాలు సాధించాయి. ఇలాంటి దీపావళి మరోసారి వస్తుందా లేదా అనేది చెప్పలేం. ఆ పోటీలో క సినిమా తట్టుకుని నిలబడి ఘన విజయాన్ని అందుకోవడం మామూలు విషయం కాదు. మీరంతా మీ సినిమాను నమ్ముకుని హార్డ్ వర్క్ చేశారు. మీ టీమ్ అందరినీ ఒకసారి పర్సనల్‌గా కలిసి మాట్లాడుతాను. క సక్సెస్ మీట్ వేదిక మీద ఉండటం మాకూ సంతోషాన్నిఇస్తోంది. ఈ మూవీ టీమ్ కు నా అభినందనలు. మీరు తర్వాత ఎన్ని విజయాలు సాధించినా, కెరీర్ ఎర్లీ డేస్‌లో సాధించిన సక్సెస్ లే మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. కిరణ్ ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి తన కష్టంతో, ప్రతిభతో నిలదొక్కుకున్నాడు. ఇలాగే అతను మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. ఇక్కడ ఎవరూ ఎవరికి సపోర్ట్ చేయరు, గెస్ట్‌లుగా రారు. మన సినిమానే, మన టాలెంటే మనల్ని కాపాడుతుంది అన్నారు. నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ కతో ఘన విజయం అందుకున్న కిరణ్‌కు మూవీ టీమ్ అందరికీ కంగ్రాట్స్.



నేను ప్రొడ్యూసర్‌గా ఎన్నో కథలు వింటాను. ఆ కథలో నెక్ట్ ఏం జరుగుతుందో ఊహించగలను. కానీ క సినిమా క్లైమాక్స్‌ను నేను గెస్ చేయలేకపోయాను. నేను ఇటీవల కాలంలో చూసిన ది బెస్ట్ స్క్రీన్ ప్లే ఇదే. క్లైమాక్స్‌కు థియేటర్స్‌లో చప్పట్లు కొడుతున్నారు. ఈ టీమ్ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ క కు మీడియా ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేం. అలాగే ప్రేక్షకుల నుంచి కూడా అంతటి ఆదరణ దక్కింది. ఎప్పుడో ఒకసారి సినిమా చూసేవాళ్లు కూడా మా మూవీకి వెళ్లి బాగుందని చెబుతున్నారు. నాకుఎన్నో ఫోన్‌కాల్స్ వస్తున్నాయి.

# విడుదలకు సిద్ధమైన 'ఎం4ఎం'

తెలుగు ఇండస్ట్రీని షేక్‌చేసేలా.. సిల్వర్ స్క్రీన్ పై మునుపెన్నడూ చూడని థ్రిల్లింగ్ సబ్జెక్టుతో రాబోతున్న చిత్రం ఎం4ఎం తెలుగుతో పాటు ఐదు భాషలలో దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఒకే ఒక కిల్లర్ క్యారెక్టర్ కనిపిస్తుంది. ఈ రెడ్ కలర్ పోస్టర్ చూస్తుంటే ఈ కిల్లర్ పూర్తిగా డిఫరెంట్‌గా, నా రూటు వేరు అన్నట్లు ఉంది. ఆ పోస్టర్ డిజైన్, ఎం4ఎం టైటిల్ చూస్తుంటే హాలీవుడ్ సినిమా రేంజ్‌లో కనిపిస్తూ ఆ ఫీల్ కలుగుతుంది. ఈ సందర్భంగా దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ, కంటెంట్ ఈజ్ ద కింగ్ అనే ప్రిన్సిపల్‌తో ఎం4ఎం మూవీని తెరకెక్కించినట్టు చెప్పారు. సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ సబ్జెక్టుతో తెరకెక్కించిన ఈ చిత్రం ఇండస్ట్రీలో ఏ ఫెదర్ ఇన్ క్రౌన్ అవ్వబోతోందన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్, మర్డర్ మిస్టరీ జోనర్లో ఇదొక కలికితురాయి నిలుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే ఎం4ఎంను ఐదు భాషలలో వరల్డ్ వైడ్ రిలీజ్ చేయబోతున్నామన్నారు. టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు అమెరికాలోనూ ఈ సినిమా ప్రమోషన్స్ మొదలయ్యాయని చెప్పారు. వసంత్ అందించిన మ్యూజిక్, ఆనంద్ పవన్ చేసిన ఎడిటింగ్, సంతోష్ షానమోని కెమెరా పనితనం వంటి తమ టీమ్ వర్క్ హాలీవుడ్ రేంజ్‌లో వచ్చాయని ప్రశంసించారు. బ్యానర్: మోహన్ మీడియా క్రియేషన్స్, జో శర్మ మెక్‌విన్ గ్రూప్ యుఎస్ఎ. తారాగణం: జో శర్మ (ప్రధాన నటి), సంబీత్ ఆచార్య (ప్రధాన నటుడు). సాంకేతిక సిబ్బంది: కథ: మోహన్ వడ్లపట్ల, జో శర్మ, రాహుల్ అడబాల, స్క్రీన్ ప్లే దర్శకత్వం: మోహన్ వడ్లపట్ల, సంగీతం:వసంత్ ఇసాయిపెట్టై, డిఒపి: సంతోష్, షానమోని ఎడిటింగ్: పవన్‌ఆనంద్, డిఐ:డిజి క్వెస్ట్, విఎఫ్ఎక్స్: పవన్, సౌండ్ డిజైనర్:సాగర్, దర్శకత్వ శాఖ: రాహుల్ అడబాల, హరి కిషన్,సుభాష్ సిరి పెల్లి, పిఆర్ఒ:పర్వతనేనిరాంబాబు, కడలి రామ బాబు, దయ్యాల అశోక్.



# ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు..



భారతీయ ప్రతిభకు మరోసారి అంతర్జాతీయ గుర్తింపు లభించింది! 160 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న హెచ్ఎస్‌బీసీకి మొదటిసారి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఓ మహిళ నియమితులయ్యారు. ఆ అరుదైన గౌరవాన్ని అందుకున్నది భారతీయ నేపథ్యం ఉన్న మన్మీ పామ్ కౌర్.

లండన్‌లో స్థిరపడ్డ 60 ఏళ్ల పామ్ కౌర్.. నాలుగు దశాబ్దాలుగా బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్నారు. ఫైనాన్స్, రిస్క్, మేనేజ్‌మెంట్, ఆడిట్, కొత్త విధానాలు అమలులో ఉన్నాయి.. అంశాల్లో ఆమెకు అపార అనుభవం ఉంది. 1983లో పంజాబ్ యూనివర్సిటీ నుంచి బీకాం, మార్కెటింగ్, ఫైనాన్స్‌లో ఎంబీఏ చేశారీమె. ఎర్నెస్ట్ అండ్ యంగ్‌తో కెరియర్ ప్రారంభించిన కౌర్.. సిటీ గ్రూప్, ఆర్బీఎస్‌లలో చేశారు. సీఏగానూ అర్హత సాధించారు. ఆర్థిక తప్పిదాల్ని పరిష్కరించుకునేందుకు, 2013 ప్రాంతంలో అమెరికా సంస్థలకు దాదాపు రెండు బిలియన్ డాలర్లు చెల్లించింది హెచ్ఎస్బీసీ. ఆపై బ్యాంకు ద్వారా జరిగే హవాలా లావాదేవీలను నిలువరించడానికి, లొసుగుల్ని కనిపెట్టడానికి ఆడిట్ హెడ్‌గా గౌర్ను 2013లో హెచ్ఎస్‌బీసీ నియ మించింది. ఆ సమయంలో బ్యాంకుని ఒడుదొడుకుల నుంచి ఒడ్డుకు చేర్చారు కౌర్, 2020లో చీఫ్ రిస్క్ అండ్ కాంప్లియన్స్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. ఈమె ఆబ్కారీని బృందం కంపెనీని పొందేందుకు రిస్కులను సమగ్రంగా అధ్యయనం చేసి, వాటినుంచి బయటపడేందుకు వ్యూహరచన చేస్తుంది. ఆ విభాగాన్ని విజయవంతంగా నడిపిన కౌర్కు సీఎఫ్‌వోగా సముచిత స్థానం ఇచ్చింది.

'పవర్ ఆఫ్ ది వెర్షన్' అనుసరించడమే తన విజయాలకు కారణంగా చెబుతారు కౌర్. మనసు శరీరంఆత్మలను అనుసంధానించి సానుకూల దృక్పథంతో పనిచేయడమే ఈ చైనా, తూర్పు ఆసియా విధానం, ఖిదీన్లో వైద్యం, ఆత్మవిశ్వాసం, ఆకర్షణ ముఖ్యం. నాయకులు ధైర్యంగా ఉండాలంటే ఆత్మవిశ్వాసంతో మెలగాలి. మనల్ని మనం అర్థం చేసుకుని, మన శక్తిసామర్థ్యాలపై నమ్మకం కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం వస్తుంది. విషయానికి వస్తే.. నాయకత్వ స్థానంలో ఉన్నవారు బృందంలో స్ఫూర్తి నింపి, వారిలో ఆకర్షణ ఉత్సుకత తీసుకురావాలి. దీన్ని మనమే ఆచరించి చూపాలి. నిజాయతీ, మానవత్వంతో మెలుగుతూ... అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యత ఇస్తే ప్రభావశీల నాయకులుగా ఎదుగుతాంఖి అని చెప్పారు. రెండున్నర లక్షలకుపైగా ఉద్యోగులు ఉండే హెచ్ఎస్‌బీసీలో భిన్నత్వం, సమానత్వం, సమ్మిళిత పని వాతావరణం తెచ్చేందుకు కృషిచేసినందుకు గాను ఖిఎంపవర్‌ఖి సంస్థ రోల్‌మోడల్ జాబితాలోనూ 2023లో చోటు సాధించారు. ప్రపంచం చాలా వేగంగా మారుతోంది. దీనికి తగ్గట్టు మనల్ని మార్చుకోవాలంటే భిన్న వర్గాల ఆలోచనలూ, సలహాలూ తెలుసుకోవాలి అని చెప్పే ఈమె... అందుకోసం రివర్స్ మెంటార్స్ పాటిస్తారు. తన బృందంలోని సీనియర్ల నుంచే కాదు, నేరుగా సంబంధాలు: ఉద్యోగుల నుంచీ కంపెనీ మెరుగుపడాల్సిన అంశాల గురించి చర్చిస్తారామె. చండీగఢ్ ఈమెకు ఇప్పటికి ఇల్లు ఉంది. ఎప్పుడైనా వచ్చి పోతుంటారు. భారత్‌లో ఉండకపోయినా, భారతీయ సంప్రదాయాలను పాటిస్తూ, పండగలు జరుపుతూ నాలోని భారతీయతను కొనసాగిస్తా అంటారు కౌర్.. □

# 'మహిళా మనోవికాస్' సంస్థతో గిన్నిస్ రికార్డు



కళకు సాధన తోడైతే.. గుర్తింపు దానంతట అదే వస్తుంది. అలా క్రాఫ్ట్ వర్క్ లపై ఆసక్తి పెంచుకున్న విశాఖకు చెందిన సూరిభట్ల మాధవికీ ఈ గుర్తింపు దక్కింది. 'మహిళా మనోవికాస్' సంస్థ ద్వారా ఊళ్ల ఉత్పత్తి చేస్తూ 6 సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో సంపాదించారు. తాజాగా ప్రపంచంలోనే అతి పెద్ద క్రోషే స్క్వేర్స్ ప్రదర్శనతో ఈ ఘనత సాధించారు.

మాధవికి చిన్నతనం నుంచి క్రాఫ్ట్ వర్క్‌పై ఆసక్తి. దానితో ప్రయోగాత్మకంగా కొత్త డిజైన్లు ఎన్నో రూపొందించారు. మొదట ఆమె ఖిమధు క్రాఫ్ట్ అండ్ క్రియేషన్స్‌ఖి పేరుతో పేపర్, ఫ్యాబ్రిక్, జ్యూయెలరీ, పాట్ పెయింటింగ్‌లపై మహిళలకు శిక్షణ ఇచ్చేవారు. కోవిడ్ సమయంలో ఊలు వస్త్రాలు, ఇతర ఉత్పత్తుల తయారీపై మహిళలకు ఆన్‌లైన్‌లో కార్యక్రమాలు జరిగాయి. ఇప్పటివరకు 2 వేల మందికి పైగా శిక్షణ అందించారు. వారితో కలిసి మహిళా మనోవికాస్‌ఖి పేరుతో ఆన్‌లైన్‌లో ఉత్పత్తుల తయారీ. ఇలా ఈ ఏడాది 417మంది మహిళలు ఆరు నెలల కాలంలో 58,112 క్రోషే స్క్వేర్స్ (మహిళలు ధరించే స్వెట్టర్లు) తయారుచేసి గిన్నిస్ రికార్డు సాధించారు. గతనెల సెప్టెంబరు 22న గిన్నిస్ వరల్డ్ రికార్డు లండన్ ప్రతినిధి స్వప్నిల్ డంగారికర్ చేతుల మీదుగా విశాఖలో అవార్డు అందుకున్నారు. 2022లోనూ 200మంది సభ్యులతో నిర్దేశించిన సమయంలో నాలుగువేల ఉత్పత్తులను తయారు చేశారు. 2023లో 250మంది ఆరునెలల్లో 5వేలకుపైగా ఊలుదారం క్రోషే పంచోలు రూపొందించి గిన్నిస్ రికార్డులు సృష్టించారు.




వై క్రోషే ఉత్పత్తుల తయారీలో... ఇతర సంస్థలతో కలిసి మూడుసార్లు, తాను స్థాపించిన ఖిమహిళ. మనోవికాస్‌ఖి ద్వారా మూడుసార్లు గిన్నిస్ రికార్డులకెక్కాడు మాధవి అమెరికాలోని సర్టిఫైడ్ క్రోషే ఇన్‌స్ట్రక్టర్ సర్టిఫికెట్ సాదించిన మొదటి భారతీయురాలిగానూ గుర్తింపు పొందారామె. ప్రపంచంలో ఎక్కడైనా ఊలు వస్త్రాల తయారీ శిక్షణ తరగతులు నిర్వహించే అవకాశం దక్కించుకున్నారు. ఈ బృందం తయారుచేసిన ఉత్పత్తుల్లో పేదలకు, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు, గిరిజన ప్రాంత ప్రజలకు, అనాథ ఆశ్రమ చిన్నారులకు, ఆసుపత్రుల్లో ఉండేవారికి ఉచితంగా రివార్డులు అందిస్తారు. 32 ఏళ్ల వయసులో తనకు వచ్చిన కళను ఇతరులకు అందిస్తూ, అవార్డులు సాధిస్తున్న మాధవి స్ఫూర్తిదాయకమే కదా?

## ఆత్మ సంతృప్తి కలుగుతోంది...



ఏలూరుకు చెందిన సరివి ఉషా శారదకు పెళ్లి, ఇద్దరు అమ్మాయిలు. గృహిణిగా స్థిరపడ్డా... భర్త అశోక్ కుమార్‌కు వ్యాపారంలోనూ సాయంగా ఉంటారు. అయితే, సమాజానికి తనవంతు సాయం చేయడం తపించే ఈమెకు విశాఖపట్నానికి చెందిన సూరిభట్ల మాధవి పరిచయం అయ్యారు. ఆమె 'మహిళా మనో వికాస్' అనే స్వచ్ఛంద సంస్థను ఉన్నారని తెలుసుకుని అందులో సభ్యురాలిగా చేరారు శారద. ఆ సొంతలాభం కొంత మానుకుని పొరుగు వారికి సాయపడవోయ్ అన్న సూక్తి నన్ను ఎంతగానో చైతన్యపరిచింది. 'మహిళా మనో వికాస్' ద్వారా సమాజానికి సేవ చేయడం సంతృప్తినిస్తోంది. ఈ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం మరింత ఆనందంగా ఉంది. నా భర్త ప్రోత్సాహం ఎప్పటికీ మరవలేను అంటారు శారద. □

# కాంతి కోల్పోయిన ముఖాన్ని మెరిపించాలంటే ..



అరటిపండు, టీస్పూను నిమ్మరసం, టీస్పూను తేనె తీసుకుని అన్నీ మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. ముఖాన్ని శుభ్రంగా కడిగి పొడి టవల్‌తో తుడిచి ఆ మిశ్రమాన్ని పట్టించి పావుగంట తరవాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. అరటిపండులోని ఎ, బి, ఇ విటమిన్లు పొటాషియం అన్నీ కలిసి ముఖంమీద ఉన్న మచ్చల్ని పోగొట్టి చర్మాన్ని మృదువుగా చేస్తాయి. లేదా రెండు టేబుల్‌స్పూన్ల సెనగపిండిలో నాలుగు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ పోసి పేస్టులా చేసి ముఖానికి పట్టించి 20 నిమిషాల తరవాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది చర్మం మీదున్న టాక్సిన్లనీ మృతకణాలనీ తొలగించి మెరిసేలా చేస్తుంది.

టేబుల్‌స్పూను బేకింగ్‌సోడాలో ఒకటిన్నర టీస్పూన్ల నీళ్లు పోసి పేస్టులా కలిపి ముఖంమీద మర్దన చేసినట్లుగా రుద్ది ఐదు నిమిషాల తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేసినా మచ్చలన్నీ పోయి తేటగా అవుతుంది.

బొప్పాయిపండు ముక్కని తీసుకుని దానికి టీస్పూను నిమ్మరసం, టీస్పూను పాలు జోడించి మిక్సీలో మెత్తగా రుబ్బాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 20 నిమిషాల తరవాత కడిగేసినా ఫలితం ఉంటుంది. ఇందులోని నిమ్మరసం, బొప్పాయి కలిసి చర్మాన్ని బ్లీచ్ చేస్తే, పాలు మృదువుగా మెరిసేలా చేస్తాయి. □

## నట్‌మెగ్ గ్రేటర్



మసాల కూరలు, ఫ్రైడ్ రైస్, బిర్యానీల్లో జాజికాయ వాడతాం. దాన్ని ముక్కలు చేసేకంటే పొడి చేసి వేస్తే మరింత రుచిగానూ ఉంటుంది. కొద్ది పరిమాణమే సరిపోతుంది కూడా. మరి జాజికాయను సులువుగా పొడి చేయాలంటే నట్‌మెగ్ గ్రేటర్ అనువుగా ఉంటుంది. ఈ చిన్న సాధనంతో అల్లం, శొంఠి మొదలైనవాటిని కూడా తురమొచ్చు. □

# పోషకాల ఉసిరి రుచులు

కార్తీకమాసం వచ్చిందంటే.. ఉసిరి వంటకాలకి రెడ్‌కార్పెట్ పరిచేస్తాం కదా! ఈసారి కూడా వగరు ఉసిరికి కాసనత తీపి, మరికాస్త ఘాటు, ఇంకాస్త కమ్మదనం కలిపేసి భిన్నమైన వంటకాలు చేసేద్దాం.



## ఉసిరికాయ నువ్వుల పచ్చడి..

కావాల్సినవి: ఉసిరికాయలు 500గ్రా, పచ్చిమిర్చి 150గ్రా, నువ్వులు 50గ్రా, జీలకర్ర చెంచా, ఆవాలు చెంచా, ఉప్పు 100గ్రా, పసుపు తగినంత, మెంతులు పావుచెంచా, వెల్లుల్లిపాయ ఒక ఇంగువ పావుచెంచా, 200 గ్రా.



తయారీ: ఉసిరికాయల్ని శుభ్రం చేసి తడిలేకుండా తుడుచుకోవాలి. జీలకర్ర, మెంతులు, ఆవాలు, నువ్వులని పొడిగా వేయించుకుని, చల్లారాక మిక్సీలో మెత్తగా పొడికొట్టుకోవాలి. పచ్చిమిర్చి, వెల్లుల్లిపాయ రెబ్బల్ని విడిగా, విడిగా మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. వెడల్పాటి పాన్లో నూనె పోసి.. వేడెక్కాక ఉసిరికాయల్ని వేసి చిన్నమంట మీద ఎక్కడా పచ్చిలేకుండా మగ్గించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే నూనెలో ముందుగా చేసి పెట్టుకున్న నువ్వుల పొడి, పచ్చిమిర్చి పేస్ట్, వెల్లుల్లి పేస్ట్, ఇంగువ, ఉప్పు వేసుకుని నూనెలో మగ్గించుకోవాలి. గరిటెతో కలుపుతూ ఉంటే కాసేపటికి నూనె వేరవుతూ ఉంటుంది. అప్పుడు వేయించి పెట్టుకున్న ఉసిరికాయల్ని కూడా వేసి మరో పదినిమిషాలన్నా మగ్గించుకుంటే పచ్చడి సిద్ధం. ఇది నెలరోజులు నిల్వ ఉంటుంది. ఫ్రిజ్లో పెడితే మూడునెలల వరకూ ఉంటుంది.

## కొబ్బరి పచ్చడి..

కావాల్సినవి: ఉసిరికాయలు ఐదు, కొబ్బరికోరు కప్పు, పచ్చిమిర్చి నాలుగు, జీలకర్ర అరచెంచా, నూనె తగినంత, ఉప్పు తగినంత, నిమ్మరసం చెంచా, ధనియాలు అరచెంచా తాలింపు కోసం: ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర, పసుపు పావుచెంచా చొప్పున, కరివేపాకు, కరివేపాకు రెబ్బ, ఎండుమిర్చి ఒకటి, ఇంగువ పావుచెంచ


తయారీ: ఉసిరికాయల్లో తడిలేకుండా చేసి వాటిల్లోని గింజలని తీసేయాలి. స్టౌపై పాన్ పెట్టి వేడెక్కాక... చెంచాన్నర నూనె పోసుకోవాలి. వేడెక్కాక పచ్చిమిర్చి, ధనియాలు, జీలకర్ర వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్లో మరో చెంచాన్నర వేసుకొని అందులో ఉసిరిముక్కల్ని తక్కువ మంట మీద ఐదునిమిషాలు వేయించుకోవాలి. రోటిలో లేదా మిక్సీలో వేయించి పెట్టుకున్న పచ్చిమిర్చి, జీలకర్ర, ధనియాలని కచ్చాపచ్చాగా దంచుకోవాలి. అందులో వేయించిన ఉసిరిముక్కలు ఉప్పు కూడా వేసి రుబ్బుకోవాలి. అవన్నీ నలిగాక అప్పుడు కొబ్బరికోరు వేసి మళ్లీ రుబ్బుకోవాలి. పాన్లో ఇంగువ తాలింపు వేసి స్టౌ కట్టేసి, అందులో రుబ్బిన కొబ్బరి మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. ఈ ఉసిరి కొబ్బరి పచ్చడిలో కాస్త నెయ్యి వేసుకుంటే అన్నంలోకి భలే రుచిగా ఉంటుంది.



## సాల్ట్ క్యాండీలు ..

కావాల్సినవి: ఉసిరికాయలు అరకేజీ, పంచదార రెండు చెంచాలు, ఉప్పు తగినంత

తయారీ: ఉసిరికాయల్ని కడిగి శుభ్రం చేసి, తడిలేకుండా తుడిచిక్ కవర్‌లో ఉంచి డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. ఒక రోజు తర్వాత వీటిని తీస్తే పెద్దగా శ్రమ లేకుండా చాకుతో క్యాండీలకు కావాల్సిన విధంగా ముక్కలు చేసుకోవచ్చు. ఇప్పుడా ఆమ్లా ముక్కలపై మనకి కావాల్సిన పరిమాణంలో ఉప్పు వేసుకోవాలి. ఉప్పు మరీ ఎక్కువగా ఉన్నా తినలేం. కాబట్టి కాస్త తగ్గించి వేసుకుంటే మేలు. ఆపై పంచదారని కూడా వేసుకుని బాగా కలపాలి. మరుసటిరోజుకి ఈ ముక్కలు బాగా ఊరతాయి. ఆ తర్వాత నాలుగు రోజులు ఎండలో ఉంచితే సాల్ట్ క్యాండీస్ సిద్ధమవుతుంది. ఈ ముక్కలతో ఉసిరి పులిహోరచేసుకోవచ్చు. దధ్యోజనంలో వేసుకున్నా రుచిగా ఉంటాయి.



## మురబ్బా..

కావాల్సినవి: ఉసిరికాయలు20, పంచదార రెండున్నర కప్పులు, యాలకులపొడి పావుచెంచా, కుంకుమపువ్వు ఐదు పలుకులు

తయారీ: ఉసిరికాయల్ని కడిగి శుభ్రం చేసి వాటికి ఫోర్క్తో గాట్లు పెట్టాలి. స్టౌ వెలిగించి ఒక పాత్రలో నీళ్లు తీసుకుని ఉసిరికాయల్ని ఉడికించి, నీళ్లు వార్చుకుని పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్లో మూడుకప్పుల నీళ్లు తీసుకుని పంచదార వేసి కరిగించుకోవాలి. ఇందులోనే ఉసిరికాయల్ని కూడా వేసి మెత్తగా అయ్యేలా అరగంటపాటు ఉడికించుకోవాలి. ఈపాకాన్ని రెండు రోజులు పాటు ఉంచితే ఉసిరికాయలు బాగా ఊరతాయి. ఆ తర్వాత పాకం నుంచి ఉసిరికాయల్ని వేరుచేసి మరోసారి పొయ్యిమీద పాకాన్ని పెట్టి యాలకులపొడి, కుంకుమపువ్వు కూడా చేసి తీగపాకం రానివ్వాలి. తిరిగి ఉసిరికాయల్ని కలిపితే మురబ్బా సిద్ధం. ఇవి పాటు ఏడాది నిల్వ ఉంటుంది.



## ఉసిరి కారం ..


కావాల్సినవి: ఉసిరికాయలు మూడు, ఉల్లిపాయలు ఒకటి(చిన్నది), వెల్లుల్లి రెబ్బలు మూడు, నూనె మూడు చెంచాలు, కారం రెండు చెంచాలు, ఉప్పు తగినంత, తాలింపు కోసం: ఆవాలు పావుచెంచా, జీలకర్ర పావుచెంచా. కరివేపాకు ఒక రెబ్బ



తయారీ: ఉసిరికాయల్ని శుభ్రం చేసుకోవాలి. తర్వాత వాటిని ముక్కలు చేసి గింజలు తీసి ఉల్లిపాయముక్కలు, వెల్లుల్లితో కలిపి మిక్సీ పట్టుకోవాలి. స్టౌపై పాన్పెట్టి మూడు చెంచాల నూనె పోసి వేడెక్కాక జీలకర్ర, ఆవాలు, కరివేపాకు వేసి తాలింపు వేసుకోవాలి. ఇందులో రుబ్బి పెట్టుకున్న ఉసిరిముద్దను చేసుకుని పచ్చివాసన పోయేవరకూ వేయించుకోవాలి. ఆ తర్వాత కారం, ఉప్పు వేసి కాసేపు ఉడకనివ్వాలి. మరి కాసేపటికి నూనె వేరవుతుంది. అప్పుడు దింపేయాలి. ఇది టిఫిన్లలోకి, అన్నంలోకి కూడా బాగుంటుంది. □

# పరలోకమంటే బంగారం కాదు

అంతర్వాణి



'దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది' (రోమా 14:17). దేవుడి రాజ్యమంటే అక్కడ బంగారు వీధులుంటాయి, పెద్దపెద్ద ఇళ్లు ఉంటాయి, ఎన్నో సౌకర్యాలు, వసతులు ఉంటాయి. అంతా ఆనందమే, సుఖమే ఉంటుందని ఇంచుమించు అందరూ అనుకుంటారు. వీటికోసమే తాపత్రయపడుతుంటారు. అక్కడికి వెళ్లి, సుఖంగా జీవించాలని, ఏమాత్రం కష్టం లేకుండా ఉండాలని కోరుకుంటారు. వీటన్నిటికంటే అత్యధికమైనది తండ్రి అయిన దేవుడిని, యేసుక్రీస్తును చూస్తూ, సదా వారిని పూజిస్తూ, ఆరాధిస్తూ, కీర్తిస్తూ, ఆ ఆనందంలో పరవశించిపోతామనే సత్యంలో మనం జీవించాలి. దేవుడి రాజ్యమంటే నీతి, సమాధానం, పరిశుద్ధాత్మయందలి ఆనందం ఉంది. దేవుడి నీతిని, ఆయన కృపను బట్టి మనల్ని నీతిమంతులుగా తీర్చిదిద్దిన దేవుడు, ఆయన పరిశుద్ధుడి ఉన్నప్రకారం మనం పరిశుద్ధజనంగా మార్చబడి, దేవుడిని ఆరాధిస్తూ ఉంటాం. అక్కడ దేవుడిని, ఆయన గుణగణాలను తిలకిస్తూ, మన కష్టాలను, బాధలను మర్చిపోయి, పరవశంతో ప్రభువును కొనియాడుతూ ఉంటాం. ఆయన ప్రేమ, కార్చిన రక్తం బట్టి, ఆ బంగారు వీధులు, భవంతులను మనం లెక్కచేయం. ప్రభువే మన ఆనందం, ఆయనే మన జీవం, వెలుగుగా ఉంటాడు. కాబట్టి మిగతావాటిపై మనకు పెద్దగా మనసు ఉండదు. ఈమధ్యకాలంలో తాము పరలోకానికి వెళ్లివచ్చామని, అక్కడి విశేషాలను చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. దేవుడివైపు మనల్ని ఆకర్షించేందుకు బదులుగా, పరలోకం గురించి ప్రకటనలు గుప్పిస్తుంటారు. రక్షణ, మారుమనసు అనే సువార్తను పక్కనపెట్టి, బంగారు వీధులు, భవంతులపై మన దృష్టిని కేంద్రీకరించేలా బోధిస్తున్నారు. ప్రభువు రక్తంలో మన పాపాలకు పరిహారం నొంది, ఆయనను హృదయంలో చేర్చుకుని, ఆరాధించే ధన్యతకంటే ఇంకేమి ఉంటాయి? అసలు మన దృష్టి దేవుడిపై ఉండాలి తప్ప బంగారు, భవంతులపై కాదు. కాబట్టి దేవుడిలో మన ప్రాణం పెనవేసుకుని జీవిద్దాం.

-పి.వాణిపుష్ప

## చెలి చిట్కాలు

★ కాకర కాయ రసము రోజూ ఒక చెంచా సేవించటం వలన చర్మం నున్నగా వుండి మొటిమలు రాకుండా అరికడుతుంది.

★ కొంచెం వేపాకు మెత్తగానూరి దానికి చందనంపొడి కలిపి మొటిమల మీద పూసి గంటతర్వాత స్నానం చేయండి. మొటిమలు పోతాయి.

★ పుదీనా ఆకులను మెత్తగానూరి ప్రతిరోజు రానరతిపూట ముఖానికి రాసి ప్రొద్దుట గోరు మెచ్చని నీటితో కడిగి వేయాలి.ఈ విధముగా చేయడం వలన మొటిమలు మచ్చలు పోతాయి.

★. మందుల షాపులలో లభించే క్లియరాసిల్ అయింట్‌మెంట్ ప్రతీరోజూ రాత్రిపూట రాసుకొని ఉదయం గోరుమెచ్చని నీటితో కడగండి. మొటిమలు నివారణ అవుతాయి.




## మహిళల చెస్ టోర్నీలో 5వ స్థానానికి హంపి, దివ్య

**ఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) మహిళల గ్రాండ్‌ప్రి టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారిణులు దివ్య దేశ్‌ముఖ్, కోనేరు హంపి సంయుక్తంగా 5వ స్థానానికి చేరారు. 10 మంది మేటి క్రీడాకారిణుల మధ్య 9 రౌండ్ల పాటు కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఈ టోర్నీ హంపి, దివ్య గెలుపుతో ముగిసింది. దివ్య, హంపి, 4.5 పాయింట్ల చొప్పున సంపాదించారు. జర్మనీకి చెందిన ఎలిజబెత్ పాట్జ్‌తో జరిగిన గేమ్‌ను దివ్య 48 ఎత్తుల్లోను, రష్యాకు చెందిన కాటరీనా లాగ్నోతో జరిగిన గేమ్‌ను ప్రపంచ 5వ ర్యాంకర్ హంపి 36 ఎత్తుల్లో డ్రాగా ముగించారు. 7 పాయింట్లతో రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా లు ఈ మహిళల గ్రాండ్‌ప్రి టోర్మమెంట్‌లో విజేతా నిలిచింది. చైనాకు చెందిన టాన్‌జోంగికి6.5 పాయింట్లుతో రెండో స్థానంలోను, కజకిస్థాన్‌కు చెందిన బీబీ సారా 5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు.



## మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో.. శివానీ, రోహన్ ద్వయం గెలుపు

**హైదరాబాద్:** ఎస్‌ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్‌టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారత్ జట్టు మాజీ సభ్యురాలు, తెలంగాణ అమ్మాయి గద్దెరుత్విక శివాని సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. హైదరా బాద్ గచ్చిబౌలీలోని కొటక్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో జరుగుతున్న ఈటోర్నీలో భాగంగా జరిగినమిక్స్‌డ్ డబు ల్స్ క్వార్టర్ ఫైనల్లో శివాని-రోహన్ కపూర్ ద్వయం 21- 14, 14-21, 21-17తో ధ్రువ్ రావత్-రాధిక శర్మ జోడీ పై గెలుపు సాధించింది. ఇక మహిళలసింగిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి తామిరి సూర్యచరిష్మా పోరాటం ఫైనల్లో ముగిసింది. సూర్య చరిష్మా21-18, 16-21, 21-23తో రక్షితచేతిలో పోరాడి ఓడిపోయింది. భారత్ నంబర్ వన్‌అన్‌మోల్ ఖరబ్, అనుపమా, ఇషారాణి కూడా సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో అన్‌మోల్ 16-21, 21-14, 21-19తో దేవికపైన, అనుపమ 21- 18, 27-25తో శ్రేయపైన, ఇషారాణి 21-18, 17-21, 21-18తో మాన్సిలపై విజయం సాధించారు. పురుషుల సింగిల్స్‌లో తెలంగాణకు చెందిన కాటం తరుణ్‌రెడ్డి, రుషీంద్ర తిరుపతి సెమీ ఫైనల్స్‌లోకి అడుగు పెట్టారు. క్వార్టర్ ఫైన్స్‌లో రుషీంద్ర 21-9, 21-10తో సంస్కార్ సరస్వత్‌పైన, తరుణ్‌రెడ్డి 22-20, 22-24, 21-15తో రవిపై గెలిచారు. అలాగే పురుషుల డబుల్స్‌లో పంజాల విష్ణువర్ధన్‌గౌడ్ తన భాగస్వామి ఎంఆర్ అర్జున్‌తో కలిసి సెమీ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. క్వార్టర్ ఫైనల్లో విష్ణువర్ధన్‌గౌడ్-అర్జున్ ద్వయం 21-11, 21-8తో గణేశ్‌కుమార్-అర్జున్ జోడీపై గెలిచింది.

ఆట



## వరల్డ్ బిలియర్డ్స్ టోర్నీ ఫైనల్‌కు పంకజ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ బిలియర్డ్స్ అండ్ స్నూకర్ ఫెడరేషన్ (ఐబీఎస్ఎఫ్) నిర్వహిస్తున్న ప్రపంచ బిలియర్డ్స్ టోర్నీలో భారత్ స్టార్ క్యూయిస్టు పంకజ్ అద్వానీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. తద్వారా 28వ ప్రపంచ టైటిల్‌కు పంకజ్ మరింత చేరువయ్యాడు. సెమీఫైనల్స్‌లో పంకజ్ 4-2 తేడాతో భారత్‌కే చెందిన సౌరవ్ కొఠారిపై విజయం సాధించాడు. ఆది నుండి తనదైన దూకుడు కనపరచిన ఈ స్టార్ క్యూయిస్టు తొలి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్‌ను సౌరవ్ సొంతం చేసుకోగా, వరుసగా రెండు గేములు గెలిచిన పంకజ్ 3-1 ఆధిక్యం కనపరిచాడు. మళ్లీ పుంజుకున్న సౌరవ్ మరో గేమ్ గెలిచి పోటీలోకి రాగా, తన అనుభవాన్ని ఉపయోగించుకుంటూ అద్వానా విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక ఫైనల్లో ఇంగ్లండ్‌కు చెందిన రాబర్ట్ హాల్‌తో అద్వానీ తలపడనున్నాడు.



## భారత్, పాక్ మధ్య 30న హై ఓల్టేజ్ మ్యాచ్

### ఎసిసి అండర్-19 షెడ్యూల్ విడుదల

### ఈ వన్డే ఫార్మాట్‌లో పాల్గొంటున్న 8 జట్లు

**ఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియా కప్ టీ20 తర్వాత మరోసారి టోర్నీకి సిద్ధమైంది. ఇందులో భాగంగా తాజాగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఎసిసి) పురుషుల అండర్-19 ఆసియా కప్‌ను ప్రకటించింది. వర్ధమాన ఆటగాళ్ల తర్వాత ఇప్పుడు ఆసియాలోని జూనియర్ ఆటగాళ్లు ఈ టోర్నీలో తలపడనున్నారు. ఈ మేరకు క్రికెట్ కౌన్సిల్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ టోర్నమెంట్ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో ఈ నెల 29 నుండి డిసెంబరు 8 వరకూ నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో ఆధిత్య యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తో పాటు, భారత్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, జపాన్, నేపాల్‌తో సహా మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. అండర్ 19 ఆసియా కప్‌లో ఇది 11వ ఎడిషన్. ఈ టోర్నీని మొదటి సారిగా 1989లో బంగ్లాదేశ్‌లో నిర్వహించారు. అయితే చివరి 3 ఎడిషన్‌లు అరబిక్ ఎమిరేట్స్‌లో నిర్వహించారు. ఈ సారి టోర్నమెంట్ 11వ ఎడిషన్ జరగబోతోంది. వరుసగా నాలుగోసారి పురుషుల ఆసియా కప్ టోర్నమెంట్ ఆతిథ్యం ఎమిరేట్స్ చేతిలో ఉంది. ఈ నెల 29 నుండి ఈ టోర్నీ వన్డే ఫార్మట్‌లో జరగనుంది. ఇందులో పాల్గొనే 8 జట్లను 4 చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్థాన్, జపాన్, అరబిక్ ఎమిరేట్స్ జట్లను గ్రూప్ ఎలో ఉంచారు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్ జట్లు గ్రూప్ బిలో ఉన్నాయి. గ్రూప్‌లోని ప్రతీ జట్టు ఒకరితో ఒకరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత రెండు గ్రూపుల్లోని టాప్-2 జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్ దశలో మ్యాచ్‌లు ఈనెల 29 నుండి ప్రారంభమై, డిసెంబరు 4తో ముగుస్తాయి. ప్రతీ రోజూ 2 మ్యాచ్‌లు ఉంటాయి. వాటిలో ఒకటి దుబాయ్ స్టేడియంలోను, మరొకటి షార్జాలో జరుగుతాయి. డిసెంబరు 6న తొలి తొమీ ఫైనల్ దుబాయ్‌లో, రెండో సెమీఫైనల్ షార్జాలో నిర్వహించనున్నారు. టోర్నీ చివరి మ్యాచ్ డిసెంబరు8న దుబాయ్‌లో జరగనుంది. మొదటి రోజు అంటే ఈనెల 29న గ్రూప్ బిలో బంగ్లాదేశ్-ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య పోరు జరగనుంది.

ఇక నేపాల్ జట్టు శ్రీలంకతో తలపడనుంది. టోర్నమెంట్‌లో అత్యంత ప్రీమియర్ మ్యాచ్ ఈ నెల 30న జరుగుతుంది. ఈ రోజున గ్రూప్ ఎ నుండి భారత్-పాకిస్తాన్ జట్లుతలపడతాయి. ఈమ్యాచ్‌తోనే ఇరుజట్లు తమ ప్రయాణాన్ని ప్రారంభిస్తాయి. మరోవైపు జపాన్-అరబిక్ ఎమిరేట్స్ మధ్య తొలి ఘర్షణ జరగనుంది. డిసెంబరు 1న మళ్లీ గ్రూప్-బిలో ఒక వైపు బంగ్లాదేశ్-నేపాల్, మరోవైపు శ్రీలంక-ఆఫ్ఘనిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. డిసెంబరు 2న గ్రూప్ ఎలో పాకిస్థాన్-ఎమిరేట్స్, భారత్-జపాన్ మధ్య, మరుసటి రోజు 3న గ్రూప్ బిలో బంగ్లాదేశ్-శ్రీంక, ఆఫ్ఘనిస్థాన్-నేపాల్ జట్లు తలపడనున్నాయి. 4వ తేదీన గ్రూప్ ఎలోని పాకిస్థాన్-జపాన్, భారత్-ఎమిరేట్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లు ముగుస్తాయి.



## ఆస్ట్రేలియా చేతిలో ఓటమి

### 2-0తో సిరీస్ కోల్పోయిన టీమిండియా




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై భారత్-ఎ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా-ఎతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో 6 వికెట్ల తేడాతో టీమిండియా ఓటమిని చవి చూసింది. దీంత రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 2-0 తేడాతో భారత్ క్లీన్ స్వీప్ అయింది. 168 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. తొలుత ఒక్క పరుగుకే 2 విరుట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఆస్ట్రేలియాను శామ్ కాన్‌స్టాన్, నాథన్ మెక్స్వీనీ 25 పరుగులతో ఆదుకున్నారు.

ఆ తర్వాత మెక్స్వీనీ ఔటయినప్పటికీ శామ్ కాన్‌స్టాన్ 73 పరుగులతో అర్ధ సెంచ చేసి, వెబ్‌స్టార్ 46 పరుగులు చేసి అజేయంగా నిచిలి మ్యాచ్‌ను ముగించారు. భారత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు పడగొట్టగా, కొటియన్ ఒక్క వికెట్ సాధించారు. అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 229 పరుగులకు ఆలౌట్ అయింది. 5 వికెట్ల నష్టానికి 75 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన భారత్-ఎ జట్టు అదనంగా 154 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్‌ను ముగించింది. మరోసారి వికెట్ కీపర్, బ్యాటర్ ధృవ్ జురెల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 122 బంతులు ఎదుర్కొన్న జురెల్ 5 ఫోర్లతో 68 పరుగులు చేశాడు. అతడితో పాటు, తనీష్ కొటియన్ 44 పరుగులు, నితీష్ కుమార్‌రెడ్డి 38 పరుగులతో రాణించారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ల కూడా ధృవ్ 80 పరుగులతో అర్ధ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేశాడు. టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. ఓవరాల్‌గా బ్యాటింగ్ వైఫల్యం కారణంగానే ఈ సిరీస్‌ను టీమిండియా కోల్పోయింది. ధ్రువ్ జురెల్‌తో పాటు, భారత్-ఎ జట్టుతో చేరిన మరో సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సైతం తీవ్ర నిరాశపరిచాడు.

## బ్యాంకు లాకర్ నిబంధనల్లో మార్పులు

**ముంబై, నవంబరు 9:** బ్యాంక్ లాకర్‌కు సంబంధించిన సౌకర్యాల అద్దె, భద్రత, నామినేషన్‌కు సంబంధించిన కొన్ని నియమాలు మారాయి. దేశంలోని పెద్ద బ్యాంకులైన ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీల్లో ఈ నిబంధనను అమలు చేయను న్నారు. ఈ అన్ని బ్యాంకుల మధ్య ఛార్జీల వివరాలను, ఇప్పుడు ఎంత ఎక్కువ డబ్బు చెల్లించాల్సి ఉంటుందో తెలుసుకుందాం. వ్యక్తిగత కస్టమర్‌లు, భాగస్వామ్య సంస్థలు, పరిమిత కంపెనీలు, క్లబ్‌లు మొదలైన వివిధ వర్గాల కస్టమర్‌లకు బ్యాంక్ లాకర్ సౌకర్యాలను బ్యాంకులు అందిస్తాయి. అయితే మైనర్‌ల పేరుతో బ్యాంకులు లాకర్లను కేటాయించడంలేదు. వార్షిక అద్దె ప్రాతిపదికన లాకర్‌సేవలను అందిస్తూ, బ్యాంకులు తమ వినియోగదారులకు ఒక రకమైన అద్దెదారుగా వ్యవహరిస్తాయి. భద్రతపరంగా, బ్యాంకులు ఖాతాదారుల విలువైన వస్తువులనువారిరుసుము కంటే చాలా సురక్షితమైనవని హామీ ఇస్తున్నాయి.



బ్యాంకులో నగదును ఉంచినప్పుడు, దాని భద్రతకు బ్యాంకులు బాధ్యత వహిస్తాయి. అదే విధంగా లాకర్లకు కూడా భద్రత ఉంటుంది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పిఎన్‌బి లాకర్‌అద్దె బ్యాంకుశాఖ, స్థానం, లాకర్ పరిమాణంపై ఆధారపడి మారవచ్చు. బ్యాంకులు కొత్త రేట్లను విడుదలచేశాయి. ఎస్‌బీఐ లాకర్ అద్దె: చిన్నలాకర్: రూ. 2,000 (మెట్రో/అర్బన్), 1,500 (సెమీఅర్బన్/రూరల్) మీడియం లాకర్: రూ. 4,000 (మెట్రో/అర్బన్), రూ.3,000 (సెమీఅర్బన్/రూరల్) పెద్ద లాకర్: రూ.8,000 (మెట్రో/అర్బన్), రూ.6,000 (సెమీఅర్బన్/రూరల్) అదనపు పెద్ద లాకర్: రూ.12,000 (మెట్రో/ అర్బన్), రూ.9,000 (సెమీ అర్బన్/రూరల్). ఐసిఐసిఐ బ్యాంక్ లాకర్ అద్దె: గ్రామీణ ప్రాంతాలు: రూ.1,200 నుండి రూ.10,000 సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ.2,000 నుండి రూ. 15,000, పట్టణ ప్రాంతాలు: రూ. 3,000 నుండి రూ. 16,000 మెట్రో: రూ.3,500 నుంచి రూ.20,000 మెట్రో+ స్థానం: రూ. 4,000 నుండి రూ. 22,000 హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లాకర్ ఛార్జీలు, మెట్రో శాఖలు: రూ.1,350 నుంచి రూ.20,000, పట్టణ ప్రాంతాలు: రూ.1,100 నుండి రూ. 15,000 సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ.1,100 నుండి రూ.11,000, గ్రామీణ ప్రాంతాలు: రూ.550 నుండి రూ.9,000 పిఎన్‌బి లాకర్ ఛార్జీలు, గ్రామీణ ప్రాంతాలు: రూ. 1,250 నుండి రూ. 10,000, పట్టణ ప్రాంతాలు: రూ.2,000- రూ.10 వేలు.

## మూతపడుతున్న ఏటీఎంలు!

**ముంబై, నవంబరు 9:** డబ్బు విత్‌డ్రా చేసేందుకు ఉపయోగించే ఏటీఎం మిషన్ల సంఖ్య తగ్గుతోంది. దీనికి ప్రధాన కారణం ఆన్‌లైన్ లావాదేవీలే. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో లావాదేవీలు జరుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏటీఎం ఉండడం బ్యాంకులకు నష్ట దాయకంగా మారుతోంది. సెప్టెంబర్ 2024ని సెప్టెంబర్ 2023తో పోల్చినట్లయితే సంఖ్య భారీగా తగ్గింది. బ్యాంకులకు ఏటీఎంల నిర్వహణ ఖర్చు పెరగడంతో ఏటీఎంలను తగ్గిస్తున్నాయి బ్యాంకులు. గత నాలుగేళ్లుగా ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య తగ్గుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 2021 నాటికి ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య 97,383. అదే ఆఫ్‌సైట్ ఏటీఎంలు సెప్టెంబర్ 2022లో 97,072కి పెరిగాయి. సెప్టెంబర్ 2020 నాటికి ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య 93,751. సెప్టెంబర్ 2024 నాటికి కేవలం 87,838 ఆఫ్‌సైట్ ఏటీఎంలు మాత్రమే ఉన్నాయి. అంటే 2021లో కంటే 2024లో ఆఫ్‌సైట్ తిగిలీల సంఖ్య 10 వరకు తగ్గాయి. ఏటీఎంని ఇన్‌స్టాల్ చేయడానికి స్థలాన్ని తీసుకోవడానికి, భద్రతను నిర్వహించడానికి, దానిని నిరంతరం నోట్లను చేయడానికి బ్యాంక్ చాలా డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఇక్కడి నుంచి ఏటీఎం కథ ముందుకు సాగుతుందా లేక తగ్గుముఖం పడుతుందా అనేది చూడాలి. మరోవైపు ఆన్‌లైన్ చెల్లింపుల ట్రెండ్ వేగంగా పెరుగుతోంది. 2019-20లో 3,40,026 లక్షల కోట్ల ఆన్‌లైన్ లావాదేవీలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇది 2020-21లో 4,37,445 లక్షల కోట్ల లావాదేవీలకు పెరిగింది. 2021-22లో 7,19,531 లక్షల కోట్ల లావాదేవీలు పెరిగాయి. అలాగే ఈ లావాదేవీ 2022-23లో రూ.11,39,476 లక్షల కోట్లు అవుతుంది. 2023-24లో లావాదేవీలు రూ.16,44,302 లక్షల కోట్లకు పెరిగాయని, ఇందులో 13,11,295 లక్షల కోట్ల లావాదేవీలు, యూపీఐ ద్వారానే జరిగాయని తెలుస్తోంది.



డబ్బులు విత్‌డ్రా చేసే వారి సంఖ్య తగ్గింది. ఆర్బీఐ నివేదిక ప్రకారం, గత యేడాదిలో ఏటీఎంల సంఖ్య 2,19,281 కాగా ఈ యేడాది 2,15,767కితగ్గాయి. అంటే 1.6% ఏటీఎంలు తగ్గాయి. డిజిటల్ టెక్నాలజీతో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ లావాదేవీలకు అలవాటు పడిపోయారు. ఏటీఎంలకు వెళ్లి

## శాటిలైట్ స్పెక్ట్రమ్‌పై కొత్త నిర్ణయం

**ముంబై, నవంబరు 9:** మన దేశంలో తన స్టార్ లింక్ సేవలను తీసుకువచ్చేందుకు ఎలోన్ మస్క్ సంస్థ చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తోంది. దానిలో భాగంగా శాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ సేవలను వేలం వేయకుండా స్పెక్ట్రమ్ ను కేటాయించాలని కోరుతోంది. ప్రస్తుతం కేంద్రం నుంచి వారికి అనుగుణంగా నిర్ణయం వచ్చింది. అయితే దీన్ని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, ఎయిల్‌టెల్ చైర్మన్ సునీల్ మిట్టల్ వ్యతిరేకిస్తున్నారు. వేలంద్వారానే కేటాయింపులు జరపాలని కోరుకుంటున్నారు. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ స్పెక్ట్రమ్‌ను పాలనా పరంగానే కేటాయిస్తామని స్పష్టం చేశారు. అయితే కేటాయింపులు ఉచితం కాదని, ట్రాయ్ ధరను నిర్ణయిస్తుందన్నారు. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ (ఐటీయూ) నిబంధనలను ప్రతి దేశం పాటించాలన్నారు. ఏ దేశం కూడా శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయడం లేదన్నారు. శాటిలైట్ స్పెక్ట్రమ్ అంటే ఉపగ్రహాలు, గ్రౌండ్ స్టేషన్ల మధ్య కమ్యూనికేషన్ కోసం ఉపయోగించే రేడియో ఫ్రీక్వెన్సీ. టెలివిజన్ ప్రసారాలు, ఇంటర్నెట్ యాక్సెస్, మొబైల్ కమ్యూనికేషన్ వంటి సేవలను సులభతరం చేయడానికి ఇవి చాలా అవసరం. ముఖేష్ అంబానీ స్పెక్ట్రమ్ వేలం విధానాన్ని కోరుతుంటే, ఎలోన్ మస్క్ మాత్రం పాలనా విధమైన కేటాయింపులు జరపాలని కోరుతున్నారు. శాటిలైట్ సిటీ బ్రాడ్ బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తే ఇంటర్నెట్ సేవలను మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం సులభంగా అందించే వీలుంటుంది. మస్క్ కు చెందిన లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్లతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. శాటిలైట్ల ద్వారా వచ్చే సంకేతాలను భూమిపై ఉంటే రిసీవర్లు గ్రహించి ఇంటర్ నెట్ డేటాగా అందజేస్తాయి. ఇప్పటికే అనేక దేశాలలో స్టార్ లింక్ సంస్థకు మిలియన్ల మంది ఖాతాదారులున్నారు. మన దేశంలోనూ ఆ సేవలను తీసుకురావాలని మస్క్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దానికి మార్గం సుగమమైంది. అయితే స్టార్ లింక్ మన దేశంలోకి వచ్చినా లోకల్ బ్రాండ్‌లతో విపరీతమైన పోటీ ఉంటుంది. ఎందుకంటే స్టార్ లింక్ ఛార్జీలు మనకన్నా దాదాపు పది రెట్లు ఎక్కువగా ఉంటాయి.




## యుపిఐ లైట్‌తో పేమెంట్లు టాప్..

**ముంబై, నవంబరు 9:** ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన యూపీఐ లైట్ సేవలు పట్టణ ప్రాంతాల్లో ఆదరణ పొందాయి. ఈ నేపథ్యంలో యూపీఐ లైట్ చెల్లింపుల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యూపీఐ లైట్ చిన్న లావాదేవీల కోసం ప్రత్యేకంగా ప్రారంభించారు. యూపీఐకు సంబంధించిన సరళీకృత వెర్షన్‌గా యూపీఐ లైట్ అని నిపుణులు చెబుతున్నారు. ఇది వాలెట్ లైసెన్స్ లేదా పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్స్, థర్డ్‌పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్స్ కోసం సంబంధిత రెగ్యులేటరీ కాంప్లెక్సీలు అవసరం లేకుండా వాలెట్ లాంటి ఫంక్షనాలిటీ సౌలభ్యాన్ని అందిస్తుంది. యూపీఐ లైట్ తక్కువ విలువ లావాదేవీల కోసం పిన్ నమోదు అవసరం లేకుండా సింగిల్ క్లిక్ చెల్లింపులను అనుమతిస్తుంది. ఆటో టాప్అప్ ఫీచర్ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ సమయంలో పరిచయం చేసిన ఈ ఫీచర్‌యూపీఐ లైట్‌ని మరింతగా వినియోగదారులను ఆకర్షిస్తుంది. ఇప్పుడు బ్యాలెన్స్ నిర్దిష్ట థ్రెషోల్డ్ కంటే తక్కువగా ఉన్నప్పుడు యూపీఐ లైట్ ఆటోమేటిక్‌గా టాప్ అప్ చేస్తుంది. మొబైల్ వాలెట్‌లలో ప్రసిద్ధి చెందిన ఆటోరీఛార్జ్ ఫంక్షన్ లాగానే అంతరాయం లేని చెల్లింపు అనుభవాన్ని అందిస్తుంది. పెరిగిన లావాదేవీ పరిమితులు ప్రారంభంలో రూ.200కి పరిమితమైన యూపీఐ ప్రతి లావాదేవీ పరిమితిని రూ.500కి, రూ.1000కి పెంచారు. యూపీఐ లైట్ ద్వారా నిర్వహించే లావాదేవీల పరిధిని గణనీయంగా విస్తరించింది. ఇది రూ.2,000 నుంచి రూ.5,000 వరకు ఉంటుంది. యూపీఐ లైట్‌ని రోజువారీ లావాదేవీల కోసం మరింత బహుముఖంగా మార్చింది. ఇది చిన్న విలువ కొనుగోళ్లకు వాలెట్‌లకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా మారింది.




## తగ్గిన ఓలా ఎలక్ట్రిక్ నికర నష్టం

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ఎలక్ట్రిక్ వాహన (ఇవి) రంగ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు వెలువరించింది. అయితే కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో నికర నష్టం స్వల్పంగా తగ్గి రూ.495 కోట్లకు పరిమితమైంది. అధిక విక్రయాలు ఇందుకు సహకరించాయి. గతేడాది ఇదే కాలంలో రూ.524 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయంరూ.873 కోట్ల నుంచి రూ.1,214 కోట్లకు పెరిగింది. వాహన విక్రయాలు 74శాతం జంప్‌చేసి 98,619 యూనిట్లకు చేరాయి. 2025 మార్చికల్లా కంపెనీ 2వేల సొంత ఔట్‌లెట్లకు నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌కల్లా 782 స్టోర్లను కలిగి ఉంది. ఫలితాల నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ షేరు బిఎస్‌ఇలో 2.5శాతం నష్టంతో రూ.73 వద్ద ముగిసింది.




# వాణిజ్యం

## ఎయిర్‌టెల్‌లో భారతీ టెలికం వాటా పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రమోటర్ భారతీ టెలికం మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌లో తాజాగా 1.2 శాతం వాటాను కొనుగోలు చేసింది. అయితే డీల్ విలువను వెల్లడించనప్పటికీ, ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ ప్రకారం వాటా విలువ రూ.11,680 కోట్లుగా అంచనా. కాగా ఈ లావాదేవీ తదుపరి భారతీ ఎయిర్‌టెల్‌లోభారతీ టెలికం వాటా 40.33 శాతానికి చేరింది. మరోవైపు ఇండియన్ కాంటినెంట్ వాటా 3.31 శాతానికి పరిమితమైంది. భారతీ టెలికంలో సునీల్ భారతీ మిట్టల్ వాటా 50.56 శాతం కాగా, సింగ్‌టెల్ 49.44 శాతం వాటాను కలిగి ఉంది.




## మారుతి డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైన్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబంధించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మారుతి సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ, డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం విశేషం. స్వచ్ఛందంగా మారుతి ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకుగాను 31.24 పాయింట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకుగాను 39పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి. ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగా అనేక మార్పు లతో కొత్తతరం డిజైర్‌ను మారుతి సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబరు 11న ధర, ఇతర వివరాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతి సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.